Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

ఆదివారం, ఏప్రిల్ 06, 2025 | సంపుటి - 20 | సంచిక 184 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## శ్రీరామనవమి వేడుకలకు
# అయోధ్య ముస్తాబు


**నేడు బాలరాముడికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు**

**నాలుగు నిమిషాలపాటు బాల రాముడికి సూర్య తిలకం**



న్యూఢిల్లీ : శ్రీరామ నవమి వేడుకలకు ఉత్తరప్రదేశ్ లోని అయోధ్య ముస్తాబవుతోంది. అక్కడ నూతనంగా నిర్మించిన రామ మందిరాన్ని ఆలయ అధికారులు సర్వాంగ సుందరంగా అలంక రించారు. ఆదివారం నవమి సందర్భంగా ఆలయం లో బాల రాముడికి ప్రత్యేకంగా అభిషే కాలు, పూజలు నిర్వహించనున్నారు. అంతేకాదు మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో సూర్య తిలకం దిద్దనున్నారు. సూర్య కిరణాలు దాదాపు నాలుగు నిమిషాల పాటు బాల రామయ్య నుదుటిపై పడనున్నాయి. ప్రత్యక్ష దైవంగా భావించే సూర్యనారాయణుడు తన కిరణాలతో

# ప్రధాని మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం



**మిత్ర విభూషణ్ ఇచ్చి సత్కరించిన అనురకుమార డిసనాయక**

న్యూఢిల్లీ : శ్రీలంక అత్యున్నత పురస్కారం మిత్ర విభూషణ్‌ను ప్రధాని మోదీ అందుకున్నారు. ఆ దేశ అధ్యక్షుడు అనుర కుమార డిసనాయక.. అవార్డుతో శని వారం మోదీని సన్మానించారు. ద్వైపాక్షిక బలోపేతం చేయడంలో మోదీ కీలక పాత్ర పోషించినట్లు శ్రీలంక అధ్యక్షుడు తెలిపారు. శ్రీలంకలో అత్యున్నత పౌర పుర స్కారం అయిన మిత్ర విభూషణ్ అవార్డును 2008లో ప్రారంభిం చారు. ఆ నాటి అధ్యక్షుడు మహింద రాజపక్స ఈ అవార్డును నెలకొల్పారు. గతంలో మాల్దీవుల అధ్యక్షుడు మౌమూన్ అబ్దుల్ గయూమ్, పాలస్తీనా నేత యాసర్ అరాఫత్ అందుకున్నారు. 2లో

## అభివృద్ధిని కాంక్షించే వారు
# బీజేపీకి ఓటేయ్యండి

**ఈసారి ఎంఐఎం కోటలు బద్దలు కొడతాం**

**ఎంఐఎంను పెంచిపోషించిన కాంగ్రెస్, బీఆర్ఎస్**

**కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**



హైదరాబాద్ : తమకు సంఖ్యా బలం లేదని అందరూ అంటున్నారని.. కానీ అభివృద్ధిని కాంక్షిచే వారు బీజేపీకే ఓటు వేయబోతు న్నారని బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పారు. శనివారం కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఇక అధికారంలో ఎవరు ఉన్నా మజ్లిస్‌కు హైదరాబాద్ రాసి ఇవ్వడం అలవాటుగా మారిందన్నారు. అందులో భాగంగానే ఈసారి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్నాయని ఆరోపించారు. రాష్ట్రం లో అధికారంలో ఎవరు ఉంటే వాళ్లతో అంటకాగి హైదరాబాద్‌ను దోచుకోవడం ఎంఐఎంకు పరిపాటి అయిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసారి ఎంఐఎం కోటలు బద్దలు కొడతామని స్పష్టం చేశారు. సంఖ్యా బలం ఉంటే బీజేపీనే గెలిచేదని.. సంఖ్యా బలం లేదు కాబట్టే ఓటింగ్ జరుగుతోం దన్నారు. ఈ ఎన్నికల్లో 120 మంది ఓటర్లు ఆచితూచి ఓటు హక్కును 2లో

## టీటీడీ చైర్మన్
**బీఆర్‌నాయుడుకు బండిసంజయ్ లేఖ**



కరీంనగర్ : కరీంనగర్‌లో టీటీడీ ఆలయ నిర్మాణం కోసం ప్రజలు ఎంతగానో ఎదురుచూస్తున్నారని, యుద్ధప్రాతిపదికను పనులు చేయించాలంటూ టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుకు కేంద్రమంత్రి బండిసంజయ్ లేఖ రాశారు. దేశవ్యాప్తంగా ధర్మ ప్రచారంతో పాటు హిందూ దేవాలయాల నిర్మాణ అభివృద్ధి టీటీడీ చేస్తున్న కృషి భేష్ అని మెచ్చుకున్నారు. ధూప-దీప నైవేద్యాలకు నోచుకోని అనేక దేవాలయాలను ఆదుకోవడం చాలా గొప్ప విషయమని కొనియాడారు.

# హెచ్ఆర్‌సీ, లోకాయుక్త, సమాచార కమిషన్‌ల ఎంపిక

**సిఎం రేవంత్ అధ్యక్షతన కీలక భేటీ**


**విపక్ష నేత కెసిఆర్ గైర్హాజరు**



హైదరాబాద్ : హెచ్ఆర్‌సీ, లోకాయుక్త, సమాచార కమిషన్ సెలెక్షన్ కమిటీ శనివారం సమావేశమైంది. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశంలో కమిషన్ల నియామకంపై చర్చించారు. ప్రతిపక్షనేతగా ఉన్న మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాత్రం సమావేశానికి డుమ్మాకొట్టారు. చర్చించి ప్రతిపాదించిన పేర్లను రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు తెలంగాణ ప్రభుత్వం పంపనుంది. ఇక ప్రధాన సమాచార కమిషనర్ రేసులో సీఎస్ శాంతి కుమారి ఉన్నట్లు తెలుస్తోంది. అందుకోసం సీఎస్‌గా శాంతి కుమారి రాజీనామా చేస్తారని సచివాలయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో హెచ్ఆర్‌సీ, లోకాయుక్త, సమాచార కమిషన్‌లు అత్యంత కీలకమైన కమిషన్‌లు. హెచ్ఆర్‌సీలో చైర్మన్, ముగ్గురు కమిషన్ సభ్యుల స్థానాలు ప్రస్తుతం ఖాళీగా ఉన్నాయి. అలాగే సమాచార కమిషన్‌కు సంబంధించి కమిషన్ చైర్మన్, ఐదుగురు కమిషనర్‌ల స్థానాలు కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్నాయి. దాంతో పాటు లోకాయుక్త, ఉపలోకాయుక్త కూడా ఖాళీగా ఉన్నాయి. వీటన్నింటి భర్తీపై తెలంగాణ రాష్ట్ర సర్కార్ దృష్టి సారించింది. ఆ మూడు కమిషన్‌ల భర్తీ కోసం కసరత్తు మొదలుపెట్టింది.

మిగతా 2లో

## బాబూ జగ్జీవన్‌రామ్‌కు
# ఘనంగా నివాళి



హైదరాబాద్ : మాజీ ఉప ప్రధాన మంత్రి డా.బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకొని సిఎం రేవంత్ తదితరులు ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. బషీర్ బాగ్ లోని ఆయన విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. మిగతా 2లో

# మంచి చేసే నాయకుడితో రాష్ట్రం అభివృద్ధి



**రాష్ట్రాభివృద్ధికి కొత్తకొత్త ఆలోచనలు చేస్తున్నాం**

**విధ్వంసం వైపు ఆలోచిస్తే చెడు ఫలితాలు**

**ముప్పాళ్లలో బంగారు కుటుంబాలతో బాబు ముఖాముఖి**

అమరావతి : మంచి చేసే నాయకుడు ఉంటే ఆ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. రాష్ట్రాభి వృద్ధికి ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నామని, మొట్టమొదట దీపం పథకం తీసుకొచ్చిన పార్టీ తెలుగుదేశం అని అన్నారు. మహిళల కోసం డ్వాక్రా సంఘాలు తీసుకొచ్చా మని, ఆలోచన విధానంలో మార్పు రావాలని సిఎం కోరారు. దూరదృష్టితో ఆలోచిస్తే మంచి జరుగుతుందని అన్నారు. ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం ముప్పాళ్లలో చంద్రబాబు పర్యటించారు. ముప్పాళ్లలో నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొని నివాళి అర్పించారు. పీ-4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలతో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నాయుకుడు విధ్వంసం వైపు 2లో

## వక్ఫ్ తరవాత
# క్రిష్టియన్లు టార్గెట్

**కాథలిక్ చర్చిల ఆస్తిపై ఆర్ఎస్ఎస్ కన్ను**

**సమిష్టి ఎదుర్కోవాల్సిందే : రాహుల్ ట్వీట్**



న్యూఢిల్లీ :

వక్ఫ్ బిల్లు తరవాత ఇప్పుడు ప్రభుత్వం దృష్టి క్రిష్టియన్ మైనార్టీలపై పడిందని కాంగ్రెస్ సీనియర్ నేత, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. క్రైస్త్రవ మతమే ఆర్ఎస్ఎస్ తదుపరి టార్గెట్ అని అన్నారు. కాథలిక్ చర్చిలు దేశంలోనే అత్యధిక భూములు కలిగి ఉన్నాయని ఆర్ఎస్ఎస్ మౌత్‌పీస్ వెల్లడించిందని అన్నారు. వక్ఫ్ బిల్లుతో ముస్లింలపై దాడి జరుగుతుందని చెప్పాను. ఇప్పుడది భవిష్యత్తులో ఇతర మతాలను టార్గెట్ చేయడానికి మార్గం సుగమం చేస్తోంది. క్రిష్టి యన్లను ఆర్ఎస్ఎస్ టార్గెట్ చేయడానికి ఎంతో సమయం పట్టకపోవచ్చు. అలాంటి దాడుల నుంచి మన ప్రజలను కాపాడుకో వాలంటే రాజ్యాంగం ఒక్కటే మార్గం. రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మనందరి సమష్టి బాధ్యతని అన్నారు. వక్ఫ్ సవరణ బిల్లు-2025ని పార్లమెంట్ ఆమోదించింది. అయితే, ఆమోదం పొందినప్పటికీ దీనిపై రచ్చ ఆగడం లేదు. కాంగ్రెస్, ఇతర ఇండీ కూటమి పార్టీల నేతలు వక్ఫ్ బిల్లును ఛాలెంజ్ చేస్తూ సుప్రీంకోర్టుని ఆశ్రయించారు. ఈ వివాదాల నేపథ్యంలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ సంచలన ఆరోప ణలు చేశారు. వక్ఫ్ తర్వాత ఆర్ఎస్ఎస్ కాథలిక్ చర్చిలను, క్రైస్త్రవ సమాజాన్ని టార్గెట్ చేయబోతోందని హెచ్చరించారు.

మిగతా 2లో



## ఈఏపీసెట్‌కు భారీగా
# తగ్గిన దరఖాస్తులు

హైదరాబాద్ : రాష్ట్ర వ్యాప్తంగా 2025-26 విద్యా సంవత్స రానికి ఇంజినీరింగ్, అగ్రికల్చర్-ఫార్మా కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించనున్న ఈఏపీసెట్ 2025కు ఆన్‌లైన్ దరఖాస్తులు కొనసాగుతున్నాయి. ఇంజినీరింగ్‌తోపాటు అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగాలకు ఆలస్య రుసుం లేకుండా దరఖాస్తు చేసుకునేందుకు తుది గడువు ఏప్రిల్ 4తో ముగిసింది. దీంతో ఏప్రిల్ 4వ తేదీ నాటికి ఇంజినీరింగ్ స్ట్రీమ్‌కు 2,10,567 దరఖాస్తులు, అగ్రికల్చర్- ఫార్మసీ స్ట్రీమ్‌కు 2లో

## రాష్ట్రంలో పరిశ్రమల
# స్థాపనకు ప్రోత్సాహం



**పారిశ్రామికవేత్తల చూపు తెలంగాణ వైపు**

**పారిశ్రామికవేత్తల సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు**

హైదరాబాద్ : రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు ఎన్నో అనుకూలతలు ఉన్నాయని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఇండియా, లాటిన్ అమెరికా, కరేబియన్ ప్రతినిధుల సదస్సులో పార్క్ హయత్ లో పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. వీరితో పాటు శ్రీధర్ బాబు కూడా హాజం య్యారు. ప్రభుత్వం తరపున పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి అన్నారు. వివిధ దేశాల ఉత్పత్తులపై అమెరికా సుంకాలు విధిస్తోందని చెప్పారు. పలు దేశాల పారిశ్రామికవేత్తలు భారత్ వైపు చూస్తున్నారని, పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని వెల్లడించారు. తెలంగాణ ఎంఎస్ఎంఈలు ప్రపంచస్థాయిలో సత్తా చాటేలా ప్రత్యేక పాలసీ ఉందని పేర్కొన్నారు. 2లో

# శ్రీరామనవమి వేడుకలకు అయోధ్య ముస్తాబు

బాలరామయ్యకు తిలకం దిద్దనున్నాడు. ఈ వేడుకను తిలకించేందుకు ట్రస్ట్ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఇక నవమి రోజు ఉదయం 9.30 గంటల నుంచి 10.30 గంటల వరకు అభిషేకం, ఉదయం 10.40 గంటల నుంచి 11.45గంటల మధ్య ఆరాధన కార్యక్రమాలు జరగనున్నట్లు ఆలయ ట్రస్ట్ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా, ఏటా శ్రీరామనవమి రోజున రాముడి విగ్రహం నుదుటన సూర్య కిరణాలు ప్రసరించేలా అధికారులు ఆలయ నిర్మాణంలో ప్రత్యేక వ్యవస్థను రూపొందించారు. ఆలయం మూడో అంస్తు నుంచి గర్భగుడిలోని బాలరాముడి విగ్రహం నుదుటిపై సూర్య కిరణాలు పడేలా ఏర్పాట్లు చేశారు. ఇందు కోసం పరిమిత సంఖ్యలో పైపులు, కుంభాకార, పుటాకార కటకాలతో ఒక వ్యవస్థను రూపొందించారు. ఆలయ శిఖర భాగంలో సూర్యకాంతి గ్రహించేందుకు ఓ పరికరాన్ని ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి పైపులోపలికి కాంతి ప్రసరించి తిలకంగా కనిపిస్తుంది. మూడున్నర నిమిషాల పాటు కనిపించే ఈ సూర్యకిరణాల తిలకం 58 మిల్లీ మీటర్ల పరిమాణంతో ఉంటుంది. ఇందులో రెండు నిమిషాలు పూర్తి స్థాయిలో తిలకంగా కనిపిస్తుంది.

# అభివృద్ధిని కాంక్షించే వారు బీజేపీకి ఓటేయ్యండి

వినియోగించుకోవాలని కోరారు. మజ్లిస్ పార్టీని పెంచి పోషిస్తున్నాయని ఆరోపించారు. మజ్లిస్ పార్టీ కనుసైగలో ఈ రెండు పార్టీలు నడుస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు రెండూ కూడా ఎంఐఎం పార్టీ అడుగులకు మడుగులు ఒత్తుతూ పెంచి పోషిస్తున్నాయన్నారు. మజ్లిస్‌కు ఓటేస్తే ప్రజలెవరూ కూడా క్షమించరని అన్నారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలపై ప్రజల్లో వ్యతిరేకత ఉందన్నారు. ఈసారి కచ్చితంగా హైదరాబాద్ నగరంలో బీజేపీ జెండా ఎగురవేస్తామని.. మేయర్ పీఠం మీద కూర్చోబోయేది భారతీయ జనతా పార్టీనే అని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్ లోకల్ బాడీ ఎన్నికలకు, జీహెచ్ఎంసీ ఎన్ని కలకు సంబంధం లేదని అన్నారు. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా దేశంలో ప్రజల మధ్య చిచ్చుపెట్టే విధంగా, హిందువులకు, హిందూ దేవుళ్లకు వ్యతిరేకంగా ఉపన్యాసాలు ఇచ్చే పార్టీ మజ్లిస్ పార్టీ అంటూ మండిపడ్డారు. గతంలో హైదరాబాద్‌లో అనేక సార్లు మతకలహాలు ప్రేరింపించిందన్నారు. అలాంటి మజ్లిస్ పార్టీ అభ్యర్థిని ఏకగ్రీవం చేసేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటీ చేయకుండా ఉండటం రాజకీయ కుట్రే అని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ కూడా ఎంఐఎంకు బానిసత్వంతో ఉండే పార్టీలని వ్యాఖ్యలు చేశారు. ప్రజల ఆకాంక్షలను గౌరవించి మజ్లిస్ పార్టీని ఓడించాలని... బీజేపీ అభ్యర్థిని గెలిపించాల్సిందిగా ఓటర్లను కోరారు. పార్టీలో అంతర్గత విబేధాలు ఉండటం సహజమని చెప్పుకొచ్చారు. అలాంటివి ఏవైనా ఉంటే పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# టీటీడీ ఛైర్మన్ బీఆర్‌నాయుడుకు బండిసంజయ్ లేఖ

ప్రధాని మోదీ మద్దతుతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాబోయే రోజుల్లో ఏపీ అభివృద్ధిని చూడబోతున్నామన్నారు. టీటీడీ చైర్మన్ నాయకత్వంలో భక్తులంతా భక్తిభావంతో కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వరస్వామి ఆశీస్సులను పొందుతున్నారని తెలిపారు. తిరుమలలో చేపట్టిన చర్యలు భక్తుల నుంచి విశేషమైన ప్రశంసలు పొందుతున్నాయని చెప్పారు. కరీంనగర్‌లో చేపట్టిన టీటీడీ ఆలయ నిర్మాణానికి సహకరించాలన్నారు. 2023లోనే కరీంనగర్‌లో టీటీడీ ఆలయ నిర్మాణానికి అనుమతి లభించిందని తెలిపారు. ఇందులో కరీంనగర్ పద్మానగర్‌లో 10 ఎకరాల భూమిని కేటాయించారన్నారు. అదే ఏడాది మే 31న కరీంనగర్‌లోని 10 ఎకరాల స్థలంలో రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధుల సమక్షంలో భూమి పూజ కూడా జరిగిందని చెప్పారు. నాటి నుంచి నేటి వరకు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. టీటీడీ ఆలయ నిర్మాణం కోసం కరీంనగర్ సహా పొరుగు జిల్లాల ప్రజలు ఎదురు చూస్తున్నారని తెలిపారు.

# మైనార్టీలపై గాంధీలది కపట ప్రేమ

**వక్ఫ్ చట్టం సందర్భంగా నోరుమెదపని రాహుల్**

**సభకు ఎందుకు రాలేదో ప్రియాంక చెప్పాలి**

**బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శలు**

హైదరాబాద్ : దేశంలోని 30 కోట్ల మంది మైనార్టీలపై తమది కపట ప్రేమేనని ఎన్నికల గాంధీలు నిరూపించుకున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. శనివారం తన నివాసంలో ఆమె మీడియాతో మాట్లాడారు. అత్యంత కీలకమైన వక్ఫ్ చట్టసవరణ బిల్లుపై లోక్ సభలో చర్చ సందర్భంగా మాట్లాడకుండా ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఖామోష్ అయ్యారని.. ప్రియాంకా గాంధీ అసలే సభకే హాజరు కాకుండా డుమ్మా కొట్టారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ వక్ఫ్ బిల్లు సందర్భంగా లోక్ సభలో వెన్ను చూపారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలిద్దరికీ మైనార్టీలు, ముస్లింల సంక్షేమం, సమస్యలంటే పట్టవని రూఢీ అయ్యిందన్నారు. దేశవ్యాప్తంగా మైనారిటీల హక్కులను కాలరాసే కీలకమైన వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై చర్చలో రాహుల్ గాంధీ మాట్లాడకపోవడం దారుణమన్నారు. అత్యధిక మంది మైనార్టీ ఓటర్లకు ఎంపీగా ఉన్న ప్రియాంకా గాంధీ సభకే హాజరు కాకపోవడం మరింత దారుణ మన్నారు. చేతిలో రాజ్యాంగాన్ని పట్టుకొని తిరుగుతూ తననుతానే రాజ్యాంగ రక్షకుడిగా ప్రచారం చేసుకుంటున్న రాహుల్ గాంధీ లోక్ సభ సాక్షిగా రాజ్యాంగానికి తూట్లు పొడుస్తుంటే మౌనంగా ఉండటం వెనుక కారణాలమేటో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి, ఎన్నికల గాంధీలకు ఓట్ల సమయంలోనే మైనార్టీలు గుర్తుకొస్తారా అని నిలదీశారు. టోపీలు పెట్టుకొని ఓట్లడిగి గద్దెనెక్కిన తర్వాత మైనార్టీలను నిండా ముంచడమే కాంగ్రెస్ నైజమని తేలిపోయిందన్నారు. దేశంలో మైనార్టీల హక్కులను కాపాడాది కాంగ్రెస్ పార్టీయేనని రాహుల్ గాంధీ ప్రగ్భలాలు పలుకుతూ ఉంటారని.. వక్ఫ్ బిల్లుపై చర్చ సందర్భంగా ఆయన ఎటు-వెళ్లారు.. ఎందుకు సభలో మైనార్టీల పక్షాన గొంతు విప్పలేదో చెప్పాలన్నారు. ఇద్దరు గాంధీలు లోక్ సభ సభ్యులుగా ఉండి మైనార్టీల తరపున వక్ఫ్ బిల్లుపై మాట్లాడలేదంటే ఇది ముస్లింలను నట్టేట ముంచడం కాదా అని ప్రశ్నించారు. మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి విషయంలో బీఆర్ఎస్ మొదటి నుంచి ఒకే స్టాండ్ తో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ, ఎన్నికల గాంధీల మాదిరి తాము ముస్లింలు, మైనార్టీలకు ద్రోహం చేయలేదన్నారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ చట్టసవరణ బిల్లును రాజ్యసభలో బీఆర్ఎస్ వ్యతిరేకించిందన్నారు. మైనార్టీలకు అండగా నిలవాల్సిన సమయంలో రాహుల్ గాంధీ వెన్ను చూపించారని.. కీలకమైన సమయంలో కాడి పడేసిన ప్రధాన ప్రతిపక్షనేత రేపు మైనార్టీలు, ముస్లింలకు ఎలా అండగా నిలుస్తారని నిలదీశారు.

# హెచ్ఆర్‌సీ, లోకాయుక్త, సమాచార కమిషన్‌ల ఎంపిక

అందులో భాగంగా శనివారం సెలెక్షన్ కమిటీ సమావేశాన్ని సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించారు. ఈ మూడింటికి సెలక్షన్ కమిటీలో ముఖ్యమంత్రి చైర్మన్‌గా ఉండటంతో పాటు- పలువురు సభ్యులు ఉంటారు. ఈ మూడు కమిటీ-లో ముఖ్యమంత్రితో పాటు ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ సభ్యులుగా ఉంటారు. ఈ సెలక్షన్ కమిటీ- సమావేశానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రావాల్సిందిగా ఆహ్వానం పంపారు. కానీ సెలక్షన్ కమిటీ-లో సభ్యులుగా ఉన్న ప్రధాన ప్రతిపక్ష నేత ఈ సమావేశానికి గైర్హాజరయ్యారు. అయినప్పటికీ ఈ సమావేశం కొనసాగుతోంది. ఇప్పటికే రెండు సెలక్షన్ కమిటీ- సమావేశాలు ముగిశాయి. హెచ్ఆర్‌సీ, లోకాయుక్తకు సంబంధించిన సెలక్షన్ కమిటీ- సమావేశం ముగిసింది. ప్రస్తుతం సమాచార కమిషన్‌కు సంబంధించిన సెలక్షన్ కమిటీ- సమావేశం కొనసాగుతోంది. ఈ సమావేశంలో ఎవరెవరిని కమిషన్ చైర్మన్‌లుగా నియమించాలి, అలాగే సభ్యులుగా ఎవరిని నియమించాలనే దానిపై చర్చ జరుగుతోంది. ఈ సమావేశంలో నిర్ణయాల మేరకు ప్రతిపాదనలను గవర్నర్‌కు పంపనున్నారు. ఆ ప్రతిపాదనల మేరకు గవర్నర్ వారిని నియమిస్తారు. కాగా.. ప్రధాన సమాచార కమిషనర్ రేసులో సీఎస్ శాంతి కుమారి ఉన్నట్లు- విస్తృతంగా ప్రచారం జరుగుతోంది.



అందుకోసం సీఎస్ పదవికి రాజీనామా చేస్తారనే ఓ చర్చ కూడా నడుస్తోంది. ఈ సమాశంలో దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# మంచి చేసే నాయకుడితో రాష్ట్రం అభివృద్ధి

ఆలోచిస్తే చెడు జరుగుతుందని చెప్పారు. డ్రైనేజీ సమస్య తీర్చేందుకు ఎన్ని నిధులు కావాలన్నా ఇస్తానని, భూగర్భ డ్రెయినేజీకి ఏర్పాట్లు చేస్తానని సిఎం వెల్లడించారు. జీవన ప్రమాణాలు పెంచుకోవాలనే మార్గదర్శులను తెచ్చామని, బంగారు కుటు-ంబాలను గుర్తించి ఆదుకుంటున్నామని తెలియజేశారు. తెలివి తేటలతో పనిచేస్తే కష్టపడాల్సిన అవసరం లేదని వివరించారు. జీవన ప్రమాణాలు మెరుగుపరచాలని, జన్మభూమి పిలుపు ఇచ్చినప్పుడు అందరూ స్పందించారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. జన్మభూమి పిలుస్తుంది రావాలంటే ఎన్నో కార్యక్రమాలు చేశారని, ఆర్థికంగా పైకి వచ్చినవాళ్లు సమాజానికి ఎంతో కొంత ఇవ్వాలని అన్నారు. అట్టడుగున ఉన్నవారికి చేయూత అందించాలని సూచించారు. సమాజాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తానని, తానెప్పుడు 20-30 సంవత్సరాలకు ముందే ఆలోచిస్తానని చంద్రబాబు పేర్కొన్నారు. తాము ఆలోచన దేశంలో పుట్టిన ఏ వ్యక్తీ పేదరికంలో ఉండటానికి వీల్లేదని, పేదరిక నిర్మూలన జరగాలని అన్నారు. తలసరి ఆదాయం పెరగాలని ఆకాంక్షిస్తున్నామని.. పేదల సేవలో భాగంగా ఒకటో తేదీనే పింఛన్లు ఇస్తున్నామని, పేదలకు వైద్య సేవ కింద డబ్బులిచ్చి ఆదుకుంటు-న్నామని తెలిపారు. స్వయం ఉపాధి కింద అనేక పథకాలు తీసుకొచ్చామని చెప్పారు. ఆర్థిక వ్యవస్థ చాలా ఇబ్బందికరంగా ఉందని, గత ప్రభుత్వం మన నెత్తిన అప్పులు పెట్టి వెళ్లిపోయిందని మండిపడ్డారు. సంపద సృష్టించాలని.. ఆదాయం పెంచాలని అన్నారు. సంక్షేమ కార్యక్రమాలు చేస్తూనే అభివృద్ధి చేయాలని, అమరావతి నిర్మాణం పోలవరం కట్టాలని చంద్రబాబు స్పష్టం చేశారు. జగ్జీవన్‌రామ్ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని చంద్రబాబు అన్నారు. రాష్ట్రాభివృద్ధికి ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రాభివృద్ధి కోసం ఎప్పటి కప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నాం. మహిళల కోసం డ్వాక్రా సంఘాలను తీసుకొచ్చాం. జన్మభూమి పిలుపునిచ్చినప్పుడు అందరూ స్పందించారు. ఆర్థికంగా పైకి వచ్చినవాళ్లు సమాజానికి ఎంతో కొంత ఇవ్వాలి. అట్టడుగున ఉన్నవారికి చేయూత ఇవ్వాలి. సమాజాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తాను. నేనెప్పుడూ భవిష్యత్తు కోసం రాబోయే 20-30 సంవత్సరాలకు ముందే ఆలోచిస్తా. దేశంలో పుట్టిన ఏ వ్యక్తీ పేదరికంలో ఉండటానికి వీల్లేదు. పేదరిక నిర్మూలన జరగాలి.. తలసరి ఆదాయం పెరగాలి. 2047 నాటికి ప్రపంచంలో భారత్ అగ్రగామిగా ఉంటు-ంది. పేదల సేవలో భాగంగా ఒకటో తేదీనే పింఛన్లు ఇస్తున్నాం. స్వయం ఉపాధి కింద అనేక పథకాలు తీసుకొచ్చామని అన్నారు. గత ప్రభుత్వం మన నెత్తిన అప్పులు పెట్టి వెళ్లిపోయింది. సంపద సృష్టించాలి.. ఆదాయం పెంచాలి. సంక్షేమ కార్యక్రమాలు చేస్తూనే అభివృద్ధి చేయాలి. పీ-4 కార్యక్రమం ఓ అద్భుతం. ప్రపంచంలో ఎక్కడా ఈ తరహా కార్యక్రమం జరగలేదు. ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయి, వీటిని తగ్గించాలి. పేదరికం మీరు తెచ్చుకున్నది కాదు. కానీ, దానిని అధిగమించాలి. అవకాశాలను అందిపుచ్చుకోవడం ముఖ్యం. 8 సార్లు ఎమ్మెల్యేగా, 15 సంవత్సరాలు సీఎంగా ఉన్నాను. నా రికార్డులు బద్దలు కొట్టడం సాధ్యం కాదు. డబ్బు వల్ల సమాజంలో గుర్తింపు రాదు. మంచిపని చేస్తేనే అది సాధ్యమవుతుంది. ఎస్సీల్లో వర్గీకరణ జరగాలని 30 ఏళ్ల క్రితం నిర్ణయించాం. పేదలు ఎక్కడ ఉంటే నేను అక్కడ ఉంటా. బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలను సాధిస్తాం. 'బాబు జగ్జీవన్‌రామ్' పథకం కింద ఎస్సీలకు 2 కిలోవాట్స్ సోలార్ విద్యుత్ అందిస్తాం. నూటికి నూరుశాతం ఎస్సీ, బీసీల పిల్లలకు గురుకుల విద్య అందిస్తాం. ఎస్సీల్లో నైపుణ్య శిక్షణ పెంపొందిస్తాం. అన్ని గ్రామాల్లో రోడ్లు బాగు చేశాం. ఇది మంచి మార్పు. వేదాద్రి-కంచల ఎత్తిపోతల పథకం పునరుద్ధరణ కోసం రూ.15 కోట్లు- ఇస్తాం. రైతు సంఘాల ద్వారా పంటలు పండించే బాధ్యత తీసుకుంటాం. ఏటూరు-మొగులూరు కాజ్‌వే నిర్మాణానికి రూ.2కోట్లు- మంజూరు చేస్తాం. సుబాబుల్ రైతులకు న్యాయం చేస్తాం. తెదేపా ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కృషి చేసిన వారందర్నీ గౌరవించి ముందుకు తీసుకొస్తాం. విశాఖ స్టీల్ ఎ÷-లాంట్‌ను లాభాల బాట పట్టిస్తున్నాం. రైల్వే జోన్‌ను సాధించాం. ఎవరికీ ఇబ్బంది లేకుండా పాలన సాగిస్తున్నాం. పీ-4 ద్వారా మరిన్ని కార్యక్రమాలు సాధిస్తాం అని చంద్రబాబు తెలిపారు.

# రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం

జహీరాబాద్ నిమ్జ్ లో పెట్టుబడులకు 6 అంతర్జాతీయ కంపెనీలు ముందుకొచ్చాయని, ఫుడ్ ప్రాసెసింగ్ ప్రోత్సహించి రైతులను వ్యాపారవేత్తలుగా మార్చుతామని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. పరిశ్రమల ఏర్పాటు-కు తెలంగాణలో ఉన్న అనుకూలతలను వివరించి, ఇక్కడ పెట్టుబడులు పెట్టేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని లాటిన్ అమెరికా, కరీబియన్ దేశాల అధికార ప్రతినిధులను ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కోరారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు-కున్న అనుకూలతలు, ప్రభుత్వం తరఫున పారిశ్రామికవేత్తలకు అందించే ప్రోత్సాహకాలను వివరించారు. వివిధ దేశాల ఉత్పత్తులపై సుంకాలను విధిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయం ఒక రకంగా మనకు మేలే చేస్తుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పెట్టు-బడులు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలు భారత్ వైపే చూస్తున్నారన్నారు. ఈ పరిణామాన్ని అనుకూలంగా మార్చుకుని ఎక్కువ పెట్టు-బడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో దేశ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. తెలంగాణ ఎంఎస్ఎంఈలు ప్రపంచవ్యాప్తంగా సత్తా చాటేలా ప్రత్యేక పాలసీని తీసుకొచ్చామన్నారు. తెలంగాణలో పెట్టు-బడులు పెట్టేందుకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు అన్ని రకాలుగా అండగా ఉంటామన్నారు. జహీరాబాద్ నిమ్జ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు 6 అంతర్జాతీయ స్థాయి సంస్థలు ముందుకొచ్చాయని, వీటిలో మూడు కొరియా కంపెనీలున్నాయని చెప్పారు. రాష్ట్రంలోని ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలు, పట్టణాల్లోనూ పరిశ్రమలు ఏర్పాటు-చేసేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నట్లు- తెలిపారు. ఆగ్రో ప్రాసెసింగ్ రంగాన్ని ప్రోత్సహించి అన్నదాతలను వ్యాపారవేత్తలుగా తీర్చి దిద్దుతామని శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.

# ఈఏపీసెట్‌కు భారీగా తగ్గిన దరఖాస్తులు

81,172 దరఖాస్తులు అందాయి. రెండింటికీ కలిపి 226 దరఖాస్తులు వచ్చాయి. మొత్తంగా 2,91,965 దరఖాస్తులు ఈఏపీసెట్‌కు అందాయని ఎప్‌సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ బి డీన్ కుమార్, కో కన్వీనర్ ప్రొఫెసర్ కె విజయ కుమార్ రెడ్డి తెలిపారు. ఇక రూ.250 ఆలస్య రుసుంతో ఏప్రిల్ 9 వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. ఆ తరువాత రూ.5 వేలతో ఏప్రిల్ 24వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని కన్వీనర్ ఈ సందర్భంగా వెల్లడించారు. కాగా గత ఏడాది ఇంజినీరింగ్‌కు 2,54,750 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 2,40,617 మంది పరీక్ష రాశారు. అయితే గత ఏడాది తెలుగు రాష్ట్రాల రెండింటి విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. కానీ ఈసారి ఏపీ విద్యార్థులకు అవకాశం లేనందున దరఖాస్తులు తగ్గే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇక గత ఏడాది అగ్రికల్చర్-ఫార్మసీకి 1,00,432 వరకు దరఖాస్తులు వచ్చాయి. ఈ రెండు విభాగాలకు కలిపి ఆలస్య రుసుంతో వచ్చే దరఖాస్తులు మరో 10 వేలకు మించవని అధికారులు భావిస్తున్నారు. పరీక్షల విషయానికొస్తే.. మే 2 నుంచి 5 వరకు ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. అలాగే ఏప్రిల్ 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా పరీక్షలు నిర్వహించనున్నారు. ఇంజినీరింగ్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు విద్యార్థులకు తప్పనిసరిగా 2025 డిసెంబరు 31 నాటికి 16 సంవత్సరాల వయసు నిండి ఉండాలి. గరిష్ఠ వయో పరిమితి అంటూ ఏమీ లేదు. ఇక బీటెక్ డెయిరీ టెక్నాలజీ, అగ్రికల్చర్ ఇంజినీరింగ్, ఫుడ్ టెక్నాలజీతోపాటు బీఎస్సీ అగ్రికల్చర్, వెటర్నరీ సైన్స్, హార్టికల్చర్ కోర్సులకు 2025 డిసెంబరు 31 నాటికి 17 ఏళ్లు నిండి ఉండాలి. ఈ కోర్సుల్లో చేరేందుకు ఎస్సీ, ఎస్టీలకు 25, ఇతరులకు 22 సంవత్సరాలు గరిష్ఠ వయోపరిమితిగా నిర్ణయించారు.

# పర్ణశాల రాముడి వనవాస క్షేత్రం

## ఆనాటి ఆనవాళ్లపై ప్రజల్లో నమ్మకం

భద్రాచలం : వనవాసకాలంలో రాములవారు సీతా, లక్ష్మణులతో కలిసి భద్రాద్రిలో నివాసమున్న పవిత్రనేల అని భక్తుల నమ్మిక. పర్ణశాల నుంచే అమ్మవారిని రావణాసురుడు అపహరించినట్టు పురాణాలు పేర్కొంటున్నాయి. దీనికి సంబంధించిన ఆనవాళ్లూ ఉన్నాయి. రాముడు సీతసమేతుడై పర్ణశాలలో నివాసమున్న విషయం తెలుసుకొని రావణుడు ఇక్కడి నుంచే అమ్మవారు సీతను అపహరించారని రామాయణం చెబుతోంది. అనంతరం రాముల వారు సీత అన్వేషణకు బయలుదేరుతారు. రావణవధ అనంతరం అక్కడకు విచ్చేస్తానని భద్రునికి వరమిస్తాడు. కొంత కాలానికి రావణ వధ జరగడం, శ్రీరామ పట్టాభిషేకం వెంట వెంటనే జరిగిపోతాయి. భద్ర మహర్షి శ్రీరామ దర్శనం కోసం తపస్సు చేస్తాడు. భక్తుని తపస్సును గమనించిన వైకంఠరాముడు యావత్ వైకుంఠమే కదిలివచ్చిన రీతిలో భద్రుడికి ప్రత్యక్షయ్యాడు. తాను కొండగా వుంటానని తనపై స్వామివారు అధిష్టించాలని భద్రుడు కోరుకుంటాడు. భక్తుని కోరిక ప్రకారమే భద్రగిరిపై సీతాసమేతంగా స్వామి వెలిశారు. ఆ తరవాత భద్రాద్రిగా, భద్రాచలంగా ఈ క్షేత్రం ప్రసిద్ధి చెందింది. గోల్కొండ రాజ్యంలో పాల్వంచ పరగణాకు కంచెర్ల గోపన్న తహశీల్దారుగా పనిచేస్తున్న సమయంలో పరమ రామభక్తుడైన గోపన్న భద్రగిరిపై వున్న శ్రీరామచంద్రప్రభువుకు ఆలయ నిర్మాణం చేయాలని తలుస్తాడు. ఈ క్రమంలో ప్రభుత్వ ఖజానాకు సంబంధించిన ధనాన్ని ఆలయనిర్మాణానికి వినియోగిస్తాడు. సమాచారం అందుకున్న గోల్కొండ పాలకుడు తానీషా అతన్ని బందీఖానాలో బందిస్తాడు. తానీషాకు రామ, లక్ష్మణులే మారువేషాల్లో వచ్చి స్వయంగా గోపన్న చెల్లించాల్సిన ధనం చెల్లించి అతన్ని విడిపించినట్టు పురాణ కథనాలు వెల్లడిస్తున్నాయి. చెరసాలనుంచి విడుదలైన గోపన్న తన జీవితాన్ని శ్రీరాముని సన్నిధిలోనే గడిపి భక్త రామదాసుగా చరిత్రలో నిలిచిపోయారు. శ్రీరాముడిపై ఆయన అనేక కీర్తనలను రాశారు. తానీషా కూడా రాముడు గొప్పతనాన్ని గుర్తించి ఆనాటి నుంచి రామకళ్యాణానికి ముత్యాల తలంబ్రాలు పంపాడని చరిత్ర చెబుతోంది. అదే ఇప్పుడు ఆనవాయితీగా వస్తోంది. అంగరంగవైభవంగా నిర్వహించే బ్రహ్మోత్సవాలను వీక్షించేందుకు భారీగా ఏర్పాట్లు చేశారు.

# ప్రధాని మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం

లంక అధ్యక్షుడు దిసనాయకే తనకు మిత్ర విభూషణ్ అవార్డును అందజేయడం గౌరవంగా భావిస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. ఇది 140 కోట్ల మంది భారతీయులకు కూడా గర్వకారణమన్నారు. కొలంబోలోని ప్రెసిడెన్షియల్ సెక్రటేరియేట్‌లో జరిగిన కార్యక్రమంలో అవార్డు ప్రదానోత్సవం జరిగింది. ప్రశంసా పత్రంతో పాటు రజత పతకాన్ని అందజేస్తారు. ఆ సిల్వర్ మెడల్‌లో 9 రకాల లంక ముత్యాలు ఉంటాయి. కమలం, విశ్వం, సూర్యుడు, చంద్రుడు, వరి కంకి గుర్తులు ఉన్నాయి. మెడల్‌పై ధర్మచక్రం.. బౌద్ధ సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తుంది.

# బాబూ జగ్జీవన్ రామ్‌కు ఘనంగా నివాళి

అలాగే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, మాజీ ఎంపీలు వి .హనుమంతరావు, అంజన్ కుమార్ యాదవ్ తదితరులు కూడా నివాళి అర్పించారు.

## వక్ఫ్ తరవాత క్రిష్టియన్లు టార్గెట్

ఆర్ఎస్ఎస్ వెబ్‌సైట్ వ్యాసంలో భారతదేశంలో కాథలిక్ సంస్థలకు 7 కోట్ల హెక్టార్ల భూమి ఉందని, అవి అతిపెద్ద ప్రభుత్వేతర భూ యజమానులుగా ఉన్నాయని పేర్కొందని రాహుల్ గాంధీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. వక్ఫ్ బిల్లు ఇప్పుడు ముస్లింలపై దాడి చేస్తుందని నేను చెప్పాను. కానీ భవిష్యత్తులో ఇతర వర్గాలను లక్ష్యంగా చేసుకోవడానికి ఇది ఒక ఉదాహరణ. కాథలిక్ సంస్థల కింద ఉన్న భూమిలో ఎక్కువ భాగాన్ని బ్రిటిష్ పాలనలో 1927 ఇండియన్ చర్చి చట్టం ద్వారా స్వాధీనం చేసుకుందని ఆరోపించింది. వలసవాద కాలంలో లీజుకు తీసుకున్న భూమిని ఇకపై చర్చి ఆస్తిగా గుర్తించబోమని పేర్కొన్న 1965 ప్రభుత్వం ఉత్తర్వులను ఉదహరించింది. అంతకుముందు వక్ఫ్ బిల్లు ముస్లిం హక్కుల్ని కాలరాస్తుందని కాంగ్రెస్ ఆరోపించింది. ఇదిలా ఉంటే, కేరళ కాథలిక్ బిషప్స్ కౌన్సిల్ వక్ఫ్ బిల్లుకు మద్దతు తెలియజేయడం గమనార్హం.

# శ్రీరామనవమి సర్వ శ్రేయస్కరం

## ఉత్సాహం మధ్య కళ్యాణోత్సవాలు

భద్రాచలం : శ్రీరామనవమి పండుగ రోజే సీతారామ కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. భద్రాచలంలో ప్రత్యేకంగా కళ్యాణం జరగడం ఆనవాయితీగా వస్తోంది. కడప జిల్లా ఒంటిమిట్ట, రామతీర్థంలో కూడా కళ్యాణాలు జరుగబోతున్నాయి. శ్రీరామనవమి తొమ్మిది రోజుల పండుగగా కొందరు జరుపుకొంటారు. కొంతమంది పాడ్యమి నుంచి శ్రీరామనవమి వరకూ మరికొంత మంది శ్రీరామనవమి నుంచి వరుసగా తొమ్మిది రోజులు జరపటం కూడా కనిపిస్తుంది. నవమి ఉత్సవాల సందర్భంగా పెద్ద పెద్ద పందిళ్లు వేసి సీతారాముల కళ్యాణాన్ని శాస్త్రబద్ధంగా జరిపించి ఎంతో వైభవంగా అనేక ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను పట్టణాలు, నగరాలలో, పల్లెల్లో కూడా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. విధితో నిర్వహించుకోడానికి ముందుగా సీతారామ లక్ష్మణ, భరత, శత్రుఘ్నుల విగ్రహాలను కానీ పటాన్ని కానీ పెట్టి పూజ చేయాలి. కొంతమంది హనుమత్ సమేతుడుగా సీతామాతతో ఉన్న శ్రీరామచంద్రమూర్తిని పూజిస్తుంటారు. పూజా ప్రదేశంలో పసుపు రాసిన పీట వేసి దాని మీద ముగ్గుదిద్ది, కుంకుమతో అలంకరించి ఆ పీట మధ్య భాగంలో చందనంతో అష్టదళ పద్మాన్ని వేయాలి. దానిమీద ఒక నూతన వస్త్రాన్ని పరిచి ఆ వస్త్రం మీద బియ్యం నలుచదరంగా ఉండేలాగా అంగుళం మందంలో పోయాలి. ఆ బియ్యం మధ్యలో ఒక కలశాన్ని పెట్టి దాని మీద కొబ్బరికాయను, ఆ కొబ్బరికాయకు ఎర్రటి వస్త్రాన్ని కిరీటంలో అమర్చాలి. కలశానికి పసుపు, కుంకుమ, చందనంతో చుట్టూ పెట్టి అలంకరించాలి. ఆ కలశంలో మామిడి ఆకులు వేయాలి. కలశానికి గంధంతోనూ, పూలు, అక్షతలతోనూ పూజ చేసి కలశం చుట్టూ అష్టదిక్పాలకులను, నవగ్రహాలను, అధిదేవత, ప్రత్యధి దేవత సహితంగా ఆవాహన చేసి మండపారాధన చేయాలి. ఈ పూజా మండపం అందంగా అలంకారంగా ఉండేందుకు ఎవరికి వారు తమ శక్తిని అనుసరించి అరటి పిలకలు, మామిడాకులు, లేత చెరకుగడలు అలంకరిస్తుంటారు. పూజా సమయంలో రామ అష్టోత్తర శతనామావళి, సీతా అష్టోత్తర శతనామావళి, ఆంజనేయ అష్టోత్తర శతనామావళి చదువుతూ తులసీ, మారేడు, తమలపాకులతో పూజ చేయాలి. తులసీతో శ్రీరాముడిని, మారేడుతో సీతాదేవిని, తమలపాకులతో ఆంజనేయుడిని పూజించడం శ్రేయస్కరం. శ్రీసూక్తం, పురుషసూక్తం, విష్ణు సహస్రనామాలు పఠించాలి. నైవేద్యంగా చక్కెర పొంగలి, పానకం, వడపప్పు, మామిడిపళ్లు పెట్టి ఆనంద కర్పూర నీరాజనాన్ని సమర్పించాలి.

# బీఆర్ఎస్‌లో బాబుజగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

హైదరాబాద్ : బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాల కోసం పనిచేయాలని శాసన మండలి ప్రతిపక్షనేత మధుసూదనాచారి కోరారు. మాజీ ఉపప్రధాని, దివంగత బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు బీఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. బీజేఆర్ చిత్రపటానికి శాసన మండలిలో ప్రతిపక్షనేత ఎస్.మధుసుదానా చారి సహా పలువురు బీఆర్ఎస్ నేతలు ఘనంగా నివాళులర్పించారు. జగ్జీవన్ రామ్‌కు భారత రత్న ఇవ్వాలని మధుసూదనా చారి డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలకు విరుద్ధంగా పని చేస్తున్నదని విమర్శించారు.

# చేతగాని పాలనతో తెలంగాణ అగాధం

## బిఆర్ఎస్‌కు ఉన్న కమిట్‌మెంట్ మరే పార్టీకి లేదు

## ఉద్యమస్ఫూర్తితో తెలంగాణను అగ్రగామిగానిలిపాం

## రజతోత్సవ సభపై నేతలో చర్చలో కెసిఆర్



గజ్వెల్ : తెలంగాణలో పాలన చేతకాక కాంగ్రెస్ రాష్ట్రాన్ని అగాధంలోకి నెట్టిందని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అన్నారు. తెలంగాణ బాగోగులపై బీఆర్ఎస్‌కు ఉన్న ఆవేదన మరో పార్టీకి లేదని కేసీఆర్ తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన ఉద్యమ స్ఫూర్తి బీఆర్ఎస్ సొంతమని, దశాబ్దాలుగా పోరాటం చేసిన నిరాశ నిస్పృహల్లో కూరుకుపోయిన తెలంగాణ సమాజానికి స్వరాష్ట్ర చైతన్యాన్ని, స్ఫూర్తిని నింపామన్నారు. రాష్ట్ర సాధనకు శాంతియుత పఃతాలో పోరాటాలు నడిపిన ఘన చరిత్ర బీఆర్ఎస్‌ది అని చెప్పారు. తొమ్మిదిన్నరేండ్లు జనరంజకంగా పాలించి దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ, రజతోత్సవ మహాసభ నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం, మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాల ముఖ్య నేతలతో పార్టీ అధినేత కే చంద్రశేఖర్ రావు అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఎర్రవెల్లిలో నివాసంలో జరిగిన సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్గొండ, ఖమ్మం నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నెలకొన్న వివిధ సమస్యలను పార్టీ అధినేతకు బీఆర్ఎస్ నేతలు వివరించారు. గ్రామాల్లో పాలన కుంటుపడిందని, మెయింటెనెన్స్ లేక ట్రాక్టర్లు మూలనపడ్డాయని నేతలు చెప్పారు. సఫాయి కార్మికులకు జీతాలు ఇవ్వలేక పారిశుధ్యం పడకేసిందని తెలిపారు. అధికారంలోకి కోసం అలవిగాని హామీలు ఇచ్చి బూటకపు గ్యారంటీలతో వంచించిన కాంగ్రెస్ పార్టీపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని నేతలు చెప్పారు. బీఆర్ఎస్ తెచ్చిన పథకాలు అమలు చేయడం లేదని మండిపడుతున్నారని.. అలాగే రాష్ట్రంలోని పరిస్థితులపై కేసీఆర్‌కు నేతలు వివరించారు. అనంతరం కేసీఆర్ ఎంతో సహనంతో, ఓర్పుతో తీసుకున్న నిర్ణయాలు, కార్యాచరణను నేతలకు వివరించారు. వ్యవసాయంతో పాటు- సబ్బండ వర్గాలకు చేసిన సేవ మహోన్నతమైందని.. ప్రజలే కేంద్రకంగా, అభ్యున్నతే ధ్యేయంగా పని చేయడం బీఆర్ఎస్ పార్టీకే సాధ్యమన్నారు. తాము ఏం కోల్పోయామో ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో ప్రజలకు అర్థమైందని.. తెలంగాణ అంటే ఇతరులకు పొలిటికల్ గేమ్.. బీఆర్ఎస్‌కు మాత్రం ఒక టాస్క్ అన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, బీఆర్ఎస్ హయాంలో మండు వేసవిలోనూ చెరువులు, కుంటలు మత్తళ్లు దుంకాయని.. కాంగ్రెస్ పాలనలో జీవాలకు నీళ్లు దొరకని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. నీళ్లందక ఎండిన వరి పంటలను పశువుల మేతకు వదిలేస్తున్న దయనీయ స్థితిపై కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అసమర్థత మూలంగానే రైతులకు ఈ దుస్థితి దాపురించిందని కేసీఆర్ వాపోయారు. పల్లె, పట్టణ ప్రగతితో దేశ రాష్ట్ర, గ్రామీణ ఆర్థిక ప్రగతికి పట్టు- గొమ్మలుగా పరిఢవిల్లిన పల్లెలు.. నేడు కనీస ఆదరణ లేక కునారిల్లుతుండడంపై ఆవేదన చెందారు. ఇవాళ రాష్ట్రం ఎక్కడబోతే మాకేంది.. ప్రజలు ఏమైతే మాకేంది అన్న తీరున స్వార్థ రాజకీయ, అధికారమే పరమావధిగా కాంగ్రెస్ నాయకులు పని చేస్తున్నారన్నారు. ఇదే తెలంగాణ ప్రజల పాలిట శాపంగా మారిందని, కొత్త రాష్ట్రంలో ప్రభుత్వాన్ని నడిపినప్పుడు అన్నిరంగాల్లో అంధకార పరిస్థితులు.. ముఖ్యంగా విద్యుత్ రంగం పరిస్థితి అగమ్యగోచరంగా ఉండేదని.. కరెంటు- తక్కువైతే ఇతర రాష్ట్రాల గిడ్ తీసుకునే పరిస్థితి ఉందన్నారు. అలాంటి పరిస్థితుల్లో పట్టు-దలతో తొమ్మిదినెలల్లో నేషనల్ గ్రిడ్ నిర్మించుకొని.. రాష్ట్రాన్ని కరెంటు- కష్టాల నుంచి గ-÷-టటె-క్కించుకున్నామన్నారు. 24గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందుబాటు-లోకి తెచుకున్నామని గుర్తు చేశారు. ఇదంతా తెలంగాణ ప్రజలపట్ల ఉద్యమ పార్టీకి ఉన్న ప్రేమాభిమానంతోనే సాధ్యమన్నారు. 7మెగావాట్ల స్థాపిత విద్యుత్ సామర్థ్యాన్ని 20వేల మెగావాట్లకు పెంచుకున్నామని, దీనికి తోడు బీఆర్ఎస్ ప్రభుత్వ కృషితో అందుబాటు-లోకి 2400 మెగావాట్ల విద్యుత్ వచ్చిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు విద్యుత్‌ను ఎందుకు అందించలేకపోతుందో అర్థంకావడం లేదన్నారు. ఇది కేవలం అసమర్థతేనని తెలుస్తుందని.. తీసుకున్న ప్రతి నిర్ణయంతో ప్రజలతో చీత్కారాలకు గురవడమే కాకుండా ప్రజలకు మంచి చేయాలన్న సోయి ప్రభుత్వానికి లేకపోవడం శోచనీయమన్నారు. రైతులపట్ల ప్రేమ, వ్యవసాయంపై అవగాహన ఉంటే పాలనా ప్రాధాన్యతలు అర్థమవుతాయన్నారు. యంత్రాంగంపై పట్టు- సాధించి ప్రజా సంక్షేమంపై రాజీలేని పాలన అందించొచ్చన్నారు. సమావేశంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పార్టీ ముఖ్య నేతలు, మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి, నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే విజయ్ భాస్కర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, చి-÷-టటె-ం రామ్మోహన్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, బీరం హర్షవర్ధన్ రెడ్డి, మర్రి జనార్ధన్ రెడ్డి, గువ్వల బాలరాజు, జైపాల్ యాదవ్, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ ఆంజనేయ గౌడ్, హనుమంతు నాయుడు, గట్టు- యాదవ్ పాల్గొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి మాజీ మంత్రి పువ్వాడ అజయ్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు కందాల ఉపేందర్ రెడ్డి, సండ్ర వెంకట వీరయ్య, బానోత్ మదన్ లాల్, బానోత్ హరిప్రియ నాయక్, రేగ కాంతారావు, మెచ్చా నాగేశ్వర్ రావు, వనం వెంకటేశ్వర రావు, లింగాల కమల్ రాజ్ హాజరయ్యారు. ఉమ్మడి నల్గొండ నుంచి ఎమ్మెల్యే జీ జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రమావత్ రవీంద్ర కుమార్, నోముల భగత్, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్ రెడ్డి, నల్లమోతు భాస్కర్ రావు, బొల్లం మల్లయ్య యాదవ్, బడుగుల లింగయ్య యాదవ్, పార్టీ సీనియర్ నేత విజయసింహా రెడ్డితో పాటు- మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆశన్నగారి, పార్టీ ప్రధాన కార్యదర్శి గ్యాదరి బాలమల్లు, పార్టీ రాష్ట్ర నాయకుడు కల్వకుంట్ల వంశీధర్ రావు హాజరయ్యారు.

# రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యం

## జపాన్‌లో వారం రోజుల పర్యటన

## 15నుంచి సిఎం రేవంత్ బృందం పర్యటన ఖరారు

హైదరాబాద్ : రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు రప్పించడమే లక్ష్యంగా సిఎం రేవంత్‌రెడ్డి మరోమారు విదేశీ పర్యటనకు వెళుతున్నారు. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి జపాన్ టూర్ షెడ్యూల్ దాదాపు ఖరాయ్యింది. ఏప్రిల్ 15వ తేదీ నుంచి సిఎం రేవంత్‌రెడ్డి జపాన్‌లో పర్యటించనున్నారు. ఏప్రిల్ 15వ తేదీ నుంచి 23వ తేదీ వరకు 'ఒకాసా ఎక్స్‌ఫో2025'కు సిఎం రేవంత్ హాజరుకానున్నారు. సిఎం రేవంత్ రెడ్డితో పాటు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ఆ శాఖ ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ ఇతర అధికారులు ఈ పర్యటనకు వెళుతున్నారు. సిఎం బృందం ఏయే కంపెనీల ప్రతినిధులతో భేటీ- కావాలన్న దానిపై అధికారులు ప్రణాళికలను రూపొందిస్తున్నారు. దీంతోపాటు- జపాన్‌లో జరిగే పలు ఒప్పందాలపై చర్చించడానికి అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. దాదాపు ఎనిమిది రోజుల పాటు- సిఎం రేవంత్‌రెడ్డి జపాన్ పర్యటనలో పాల్గొననున్నారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానం, ఏఐ ఆధారిత అభివృద్ధితో పాటు పెట్టు-బడులను రాష్ట్రానికి రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అలాగే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటులో సాంకేతిక అభివృద్ధిని అధ్యయనం చేయడంతో పాటు- దాని అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని వారిని కోరే అవకాశం ఉందని అధికారికవర్గాలు తెలిపాయి. మరోవైపు ఒసాకాలో జరిగే 'ఇండస్ట్రియల్ ఎక్స్ పో-2025'లో సిఎం రేవంత్ టీ-మ్ పాల్గొంటుంది. ఈసారి జపాన్ టూర్ వల్ల రాష్ట్రం ఆర్థిక అభివృద్ధి పెరగడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. ఈ పెవిలియన్‌ను అన్ని రాష్ట్రాలు సంయుక్తంగా వినియోగించుకుంటూ, ప్రతి రాష్ట్రానికి రోజు వారీగా -టైమ్ స్లాట్ కేటాయించనున్నారు. తెలంగాణకు ప్రత్యేకంగా రెండు రోజుల పాటు అవకాశం లభించింది. ఈ సందర్భంగా తెలంగాణలోని పెట్టుబడి అవకాశాల గురించి అక్కడి పారిశ్రామికవేత్తలకు తెలియజేయనున్నారు. ఈ ఎక్స్ పోకి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా హాజరుకానున్నారు. కేంద్రం కేటాయించిన పెవిలియన్‌లో తెలంగాణ ప్రభుత్వ స్టాల్‌ను ఏర్పాటు- చేయనున్నారు. ఇది రాష్ట్రానికి పెట్టుబడుల రాబాటలో కీలకంగా మారే అవకాశం ఉంది. జపాన్ పర్యటన తర్వాత జూన్ లేదా జూలైలో సిఎం రేవంత్‌రెడ్డి అమెరికాకు వెళ్లనున్నారు. అక్కడి నుంచి పెట్టుబడులను ఆహ్వానించడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇక మరోవైపు, ఇటీవల వైరల్ అయిన హెచ్‌సీయూ భూముల అంశం గురించి మీడియా ప్రశ్నించగా, మంత్రి శ్రీధర్ బాబు స్పందిస్తూ ... ఆ విషయం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉంది, కాబట్టి నేను దానిపై మాట్లాడలేనని పేర్కొన్నారు.

# వక్ఫ్ బిల్లు వ్యతిరేకంగా ఆప్ ఎమ్మెల్యే పిటిషన్

న్యూఢిల్లీ : వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు అవుతున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ ఎంపీ మొహమ్మద్ జావెద్, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. తాజాగా, ఆప్ ఎమ్మెల్యే అమనతుల్లా ఖాన్ కూడా వక్ఫ్ బిల్లును ఛాలెంజ్ చేస్తూ సుప్రీంకోర్టుని ఆశ్రయించారు. అమనతుల్లా ఖాన్ తన పిటిషన్‌లో.. ఈ సవరణలు ముస్లింల మతపరమైన, సాంస్కృతిక స్వయంప్రతిపత్తిని తగ్గిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ జోక్యం మైనారిటీలు తమ మతపరమైన, స్వచ్ఛంద సంస్థలను నిర్వహించే హక్కులను దెబ్బతీస్తుందని పిటిషన్‌లో చెప్పారు. అయితే, ఈ చట్టం ముస్లిం మహిళలకు ప్రయోజనం చేకూరుస్తుందని, వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పారదర్శకతను పెంచుతుందని బీజేపీ చెబుతోంది. వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగ చెల్లుబాటను సవాల్ చేస్తూ, సమానత్వ హక్కు, మతపరమైన వ్యవహారాల నిర్వహణ, మైనారిటీ-ల హక్కులతో సహా ప్రాథమిక హక్కుల్ని ఉల్లంఘిస్తుందని ఆప్ ఎమ్మెల్యే తన వాదనల్ని పిటిషన్‌లో పేర్కొన్నారు.

# గచ్చీబౌలి భూములుపై దుష్ప్రచారం

## అటవీ జంతువులకు ప్రాణహాని జరిగినట్లు చిత్రీకరణ

## ఉన్నతస్థాయి సమిక్షలో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ : హైదరాబాద్ యూనివర్సిటీ భూములను లాక్కున్నట్లుగా సోషల్ మీడియా నెట్ వర్క్ కృత్రిమంగా వివాదం సృష్టించటం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. కంచె గచ్చిబౌలి భూములకు సంబంధించి కోర్టులో ఉన్న కేసులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొంగులేటి, సీఎస్ శాంతికుమారి, డీజీపీ జితేందర్, టీ-జీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, అటవీ శాఖ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. కంచె గచ్చిబౌలి లోని సర్వే నెంబర్ 25లో ఉన్న భూముల్లో గత 25 ఏండ్లుగా ఎన్నో ప్రాజెక్టులు నిర్మించారు. ఐఎస్‌బీ తో పాటు గచ్చిబౌలి స్టేడియం, ఐఐఐటీ-, ప్రైవేటు బిల్డింగ్‌లు, రెసిడెన్షియల్ అపార్టుమెంట్లు, హైదరాబాద్ యూనివర్సిటీ బిల్డింగ్ లను నిర్మించారు. వాటిని నిర్మించే టప్పుడు ఎలాంటి వివాదాలు, ఆందోళనలు జరగలేదని అధికారులు ముఖ్యమంత్రికి దృష్టికి తీసుకు వచ్చారు. అప్పుడు వన్యప్రాణుల సంరక్షణ, పర్యావరణ విధ్వంసం లాంటి వివాదాలు కూడా లేవన్నారు. అలాంటప్పుడు అదే సర్వే నెంబర్లోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని అభివృద్ధి చేసేటప్పుడు ఎందుకు వివాదాస్పదమైందని సమావేశంలో చర్చ జరిగింది. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఉన్నవి లేనట్లు-, లేనివి ఉన్నట్లు-గా వీడియోలు, ఫొటోలు సృష్టించి కొందరు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయటంతో ఈ వివాదం జాతీయ స్థాయిలో చర్చకు దారి తీసిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వాస్తవాలు వెల్లడించే లోగా అబద్ధాలు సోషల్ మీడియాలో జాతీయ స్థాయిలో వైరల్ కావటం ప్రభుత్వానికి సవాలుగా మారిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఏకంగా నెమళ్లు ఏడ్చినట్లుగా ఆడియోలు, బుల్డోజర్లకు జింకలు గాయపడి పరుగులు తీస్తున్నట్లుగా ఫేక్ ఫొటోలు, వీడియోలు తయారు చేశారని పోలీసు అధికారులు సీఎంకు వివరించారు. వివిధ రంగాల్లో పేరొందిన ప్రముఖులు కూడా వాటినే నిజమని నమ్మి సోషల్ మీడియాలో పోస్టులు, వీడియోలు పెట్టడంతో అబద్ధాలకు ఆజ్యం పోసినట్లయిందని అన్నారు. ఏకంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్ ఫ్ల్యూయెన్సర్ ధ్రువ్ రాఠీ, సినీ ప్రముఖులు జాన్ అబ్రహం, దియా మీర్జా, రవీనా ఠండన్ లాంటి వాళ్లందరూ ఏఐ ద్వారా సృష్టించిన ఫేక్ ఫొటోలు, వీడియోల పోస్టు చేసి సమాజానికి తప్పుడు సందేశం చేరవేశారని సమావేశంలో చర్చ జరిగింది. ఈ భూములపై మొట్ట మొదటగా ఫేక్ వీడియో పోస్ట్ చేసిన జర్నలిస్ట్ సుమిత్ జా కొద్ది సేపట్లోనే తన పోస్టును తొలిగించి క్షమాపణలు చెప్పారని, కానీ మిగతా ప్రముఖులెవరూ ఈ నిజాన్ని గుర్తించకుండా అదే ఫేక్ వీడియో ప్రచారం చేశారని అధికారులు అభిప్రాయపడ్డారు. కంచె గచ్చిబౌలిలో ఏఐ సృష్టించిన వివాదం ప్రజాస్వామ్య వ్యవస్థలకే పెను సవాలు విసిరిందని ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఇదే తీరుగా ఇండో పాక్, ఇండో చైనా సరిహద్దుల్లాంటి వివాదాలు, ఘర్షణలకు దారితీసే సున్నితమైన అంశాల్లో ఏఐతో ఫేక్ కంటెంట్ సృష్టిస్తే భవిష్యత్తుల్లో యుద్ధాలు జరిగే ప్రమాదముంటుందని చర్చ జరిగింది. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా తయారు చేసే ఫేక్ వీడియోలు, ఫొటోలు కరోనా వైరస్ ను మించిన మహమ్మారిలాంటివని ఈ సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. సమాజాన్ని తప్పుదోవ పట్టించే ఏఐ ఫేక్ కం-టె-ంట్ తయారీపై విచారణకు ఆదేశించేలా రాష్ట్ర ప్రభుత్వం తరఫున కోర్టుకు విజ్ఞప్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్రంలో సైబర్ క్రైమ్ విభాగాన్ని బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఏఐ ఫేక్ కంటెంట్ ను పసిగట్టేలా అవసరమైన అధునాతన ఫోరెన్సిక్ హార్డ్ వేర్, సాఫ్ట్ వేర్ టూల్స్ను సమకూర్చుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. వివాదాస్పదమైన హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి భూముల కేసులపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం తదుపరి కార్యాచరణపై అధికారులను ఆదేశించారు. చెట్లను నరికివేయడంతో అక్కడి వన్యప్రాణులు చెల్లాచెదురయ్యాయంటూ కొందరు ఏఐ వీడియోలు సృష్టించడాన్ని సీఎం తీవ్రంగా పరిగణించారు. దీనిపై విచారణకు ఆదేశించేలా కోర్టును కోరాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. ఏఐ ఫేక్ కంటెంట్‌ను పసిగట్టే ఫోరెన్సిక్, హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్‌టూల్స్‌ను సమకూర్చుకోవాలన్నారు.

# బిసిలంటే కాంగ్రెస్‌కు చిన్నచూపు

## అసెంబ్లీలో పూలే విగ్రహం ఏర్పాటులో నిర్లక్ష్యం

## విగ్రహసాధనకు 8న ఇందిరాపార్క్ వద్ద దీక్ష

## విగ్రహ సాధనాదీక్ష పోస్టర్ ఆవిష్కరనలో కవిత

హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలంటే చిన్నచూపని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహ ఏర్పాటులో జాప్యమెందు కని నిలదీశారు. శనివారం ఉదయం తన నివాసంలో బీసీ సంఘాల నాయకులతో కలిసి పూలే విగ్రహ సాధన దీక్ష పోస్టర్ ఆవిష్కరించారు. ఈనెల 8న ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న విగ్రహ సాధన దీక్షకు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అణచివేత, పీడన, అంటరానితనం లాంటి రుగ్మతలపై జీవితాంతం పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని.. ఆయన విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు- చేసి గౌరవించుకుందామని తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో పలు సందర్భాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని గుర్తు చేశారు. అయినా ప్రభుత్వం మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహ ఏర్పాటు-లో ఉద్దేశ్యపూర్వకంగా జాప్యం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజాస్వామ్య పద్ధతిలో ఒత్తిడి పెంచేందుకే విగ్రహ సాధన దీక్ష చేపడుతున్నా మని అన్నారు. బీసీలకు స్థానిక సంస్థలతో పాటు విద్య, ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో తీర్మానం చేశామని ప్రచారం చేసుకుంటు-న్న కాంగ్రెస్ ప్రభుత్వం.. పెంచిన రిజర్వేషన్ల అమలులో కోసం చిత్తశుద్ధితో ప్రయత్నించడం లేదన్నారు. అసెంబ్లీ, కౌన్సిల్ లో రిజర్వేషన్‌లు పెంచుతూ బిల్లు పాస్ చేసినా కేంద్ర ప్రభుత్వం వద్దకు ఎందుకు అఖిలపక్షాన్ని తీసుకెళ్లడం లేదో సమాధానం చెప్పి తీరాలన్నారు. కేంద్ర వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్తే బీసీ రిజర్వేషన్ల పెంపుపై అన్ని పార్టీలు కేంద్రంపై ఒత్తిడి పెంచుతాయన్న భయంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెనుకంజ వేస్తున్నారని అన్నారు. తన పదవిని కాపాడుకునేందుకు అన్నిరకాలుగా అండగా నిలుస్తున్న ప్రధాని మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి రాజకీయంగా ఎలాంటి ఇబ్బంది రావొద్దన్నదే రేవంత్ ప్రయత్నం అన్నారు. అందుకే అసెంబ్లీలో చేసిన బీసీ రిజర్వేషన్ల పెంపు తీర్మానాన్ని కోల్డ్ స్టోరేజీలోకి పంపేస్తున్నారని వివరించారు. అసెంబ్లీలో పాస్ చేసిన తీర్మానం అమలు చేసే వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వెంట పడుతామని హెచ్చరించారు. బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీల ఓట్లతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆయా వర్గాలను పూర్తిగా విస్మరించిందన్నారు. తన జీవితాంతం సమసమాజ స్థాపన కోసం పరితపించిన మహనీయుడు పూలే విగ్రహ ఏర్పాటు- విషయంలో ఎందుకు భేషజాలకు పోతున్నారని ప్రభుత్వ పెద్దలను నిలదీశారు. దేశంలో అనేక సాంఘిక దురాచారాలు అమలవుతోన్న సమయంలోనే అంతరానితనం నిర్మూలన కోసం మహాత్మా పూలే ఎంతగానో కృషి చేశారని గుర్తు చేశారు. సామాజిక వివక్షను ఎదుర్కొంటున్న మహిళలకు సమానత్వం కోసం కృషి చేశారని.. తన సతీమణి సావిత్రి భాయి పూలేకు చదువు నేర్పించి ఆమె ద్వారా ఎందరో మహిళలకు ఆయన చదువు చెప్పించారని అన్నారు. ఆయనకు నివాళులర్పించడంతోనే పాలకుల బాధ్యత తీరదనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. మహాత్మా పూలే ఆశయాలను అమలు చేసినప్పుడు మాత్రమే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్టు- అన్నారు. కేసీఆర్ గారి హయాంలో బీసీల అభ్యున్నతి కోసం మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకులాలు, ఓవర్సీస్ స్కాలర్‌షిప్ లు ప్రవేశపెట్టి ఆయన స్ఫూర్తిని కొనసాగించామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గురుకులాలు దెబ్బతిన్నాయని, ఓవర్సీస్ స్కాలర్‌షిప్ లు, ఫీ రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్ ల కోసం విద్యార్థులు తంటాలు పడే పరిస్థితి తలెత్తిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే పూలే విగ్రహ సాధన దీక్షకు అన్నివర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# పి-4కు అనూహ్యస్పందన

## పదికోట్లు ప్రకటించిన ప్రసాద్ సీడ్స్ అధినేత

అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపుతో పీ-4కు అనూహ్య స్పందన లభిస్తోంది. సొంత నిధులతో కొమ్మమూరు లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణానికి ప్రసాద్ సీడ్స్ అధినేత సంసిద్ధత వ్యక్తం చేశారు. లిఫ్ట్ స్కీమ్ నిర్మాణానికి రూ.10 కోట్ల వితరణ చేస్తామని ప్రసాద్ సీడ్స్ ఛైర్మన్ ప్రసాద్ స్పష్టం చేశారు. కొమ్మమూరు లిఫ్ట్‌తో గుంటూరు జిల్లా కాకుమాను మండలంలో 5,315 ఎకరాలకు తాగునీటి స్థిరీకరణ కానుంది. రైతుల కోసం లిఫ్ట్ నిర్మాణానికి ముందుకు వచ్చిన ప్రసాద్ ఔదార్యాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. సమన్వయం చేసుకోవాలని ఇరిగేషన్ శాఖ అధికారులను సీఎం ఆదేశించారు.

# రామానాయుడు స్టూడియోస్‌కు నోటీసులు

విశాఖపట్టణం : విశాఖపట్నంలోని రామానాయుడు స్టూడియోకు నోటీసులు జారీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. రెండు వారాల సమయం ఇస్తామని, వారి వివరణ తర్వాత చర్యలు ఉంటాయని అన్నారు. రామానాయుడు స్టూడియోకు చిత్ర నిర్మాణ పరిశ్రమ, స్టూడియో నిర్మాణం కోసం ప్రభుత్వం 34 ఎకరాలకు పైగా భూమిని కేటాయించింది. అందులో 15.17 ఎకరాలు హౌసింగ్ లేఅవుట్ కోసం మార్పు చేయాలని స్టూడియో యాజమాన్యం కోరింది. అది నిబంధనలకు విరుద్ధమని.. నోటీ-సులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టర్ వివరించారు. రామానాయుడు స్టూడియోకు కేటాయించిన భూముల వ్యవహారంపై ఇటీ-వల రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. నివాస స్థలాలుగా మార్పు చేయాలని తలపెట్టిన 15.17 ఎకరాల భూ కేటాయింపు రద్దు చేయాలని నిర్ణయించింది. నిర్దేశిరచిన ప్రయోజనం కోసం ఇచ్చిన భూమిని అప్రయోజనం కోసం వినియోగిస్తే రద్దు చేయాలన్న సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం.. రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి. సిసోదియా ఉత్తర్వులు జారీ చేశారు. సిసోదియా ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ తాజాగా నోటీ-సులు జారీ చేసేందుకు సిద్ధమయ్యారు.

# తుదిదశకు మావోయిస్టుల ఏరివేత

## 2026 మార్చినాటికి పూర్తి చేస్తాం: అమిత్ షా

రాయ్‌పూర్ : 2026 మార్చి నాటికి దేశాన్ని మావోయిస్టుల నుంచి విడిపిస్తామని మరోసారి కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు. బస్తర్ పాండు కార్యక్రమంలో జరిగిన సభలో షా ప్రసంగిస్తూ.. బస్తర్‌లో మావోయిజం అంతమయ్యే దశలో ఉందని, వచ్చే ఏడాది నాటికి భారతదేశంలో 'లాల్ ఆతంక్' పట్టు- నుంచి విముక్తి చేయడానికి బీజేపీ ప్రభుత్వం కట్టు-బడి ఉందని ఆయన చెప్పారు. గత మూడు నెలల్లో 521 మంది నక్సల్స్ లొంగిపోయారని, 2024లో మొత్తం 881 మంది నక్సల్స్ లొంగిపోయానని చెప్పారు. లొంగిపోయే వారికి జనజీవన స్రవంతిలోకి తీసుకుంటామని అమిత్ షా హామీ ఇచ్చారు. అదే విధంగా ఆయుధాలు చేతపట్టిన వారు భద్రత దళాలను ఎదుర్కొంటారని హెచ్చరించారు. బస్తర్ ఇకపై భయానికి చిహ్నం కాదని, భవిష్యత్తుకు చిహ్నమని అన్నారు. గతంలో రాజకీయ నాయకులు ఈ ప్రాంతాన్ని సందర్శించకుండా, అభివృద్ధిని అడ్డుకున్నారని ఆయన విమర్శించారు. ఇక్కడ నాయకులు ప్రసంగాలు చేయకుండా ఆపేవారు, ముఖ్యమంత్రి వెళ్లవద్దని చెబుతారు, కానీ ఇప్పుడు మేము 50,000 మంది ఆదివాసీ సోదరులు, సోదరీమణులతో రామనవమి, అష్టమిని జరుపుకుంటు-న్నామని ఆయన చెప్పారు. అమిత్ షా పాల్గొన్న ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి, ఉపముఖ్యమంత్రి విజయ్ వర్మ షా కూడా హాజరయ్యారు. క్యాబినెట్ మంత్రులు కేదార్ కశ్యప్, రాం విచార్ నేతమ్, బీజేపీ స్టేట్ ప్రెసిడెందట్ కిరణ్ సింగ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముందు అమిత్ షా దంతేవాడలోని మా దంతేశ్వరి ఆలయంలో ప్రార్థనలు చేశారు.

# 6వేల అప్పుకోసం మహిళ హత్య

## హత్య కేసును ఛేదించిన పోలీసులు

వికారాబాద్ : 6 వేల అప్పు తిరిగివ్వలేదని.. ప్రియుడితో కలిసి మహిళను హత్య చేసింది మరో మహిళ. వికారాబాద్ జిల్లాలో మహిళ దారుణ హత్యకు గురైంది. వికారాబాద్ జిల్లా పెద్దేముల్ లో జరిగిన హత్య మిస్టరీని పోలీసులు ఛేదించారు. నిందితులను పట్టుకున్న పోలీసులు.. బొంరాస్పేట్ మండలం చౌదర్పల్లికి చెందిన ఈర్లపల్లి యశోద హత్య కేసును పోలీసులు చేధించారు. పరిగి మండలం రామ్ రెడ్డి పల్లి తండాకు చెందిన అనిత, దోమ మండలం ఉట్పల్లికి చెందిన గోపాల్ హత్య చేసినట్లు- పోలీసులు గుర్తించారు. అనిత, గోపాల్ అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు. అనిత గోపాల్ మధ్య కొంతకాలంగా అక్రమ సంబంధం కొనసాగుతున్నట్లు- పోలీసులు తెలిపారు. యశోద కొంతకాలం క్రితం అనిత దగ్గర రూ. 6 వేలు అప్పు తీసుకున్నది. యశోదను అప్పు తిరిగి చెల్లించాలని పలుమార్లు అనిత అడిగింది. డబ్బులు ఇవ్వకపోవడంతో యశోద హత్యకు ప్రియుడు గోపాల్ తో కలిసి ఎ÷-లాన్ చేసింది. హత్య చేసి యశోద ఒంటిపై ఉన్న బంగారం కాజేయాలని కుట్ర పన్నారు. ఈనెల 1న అప్పు విషయం మాట్లాడదామని యశోదకు ఫోన్ చేసి గోపాల్ రప్పించాడు. ముగ్గురు కలిసి మద్యం సేవించి.. యశోద అకస్మారక స్థితికి వెళ్ళిన తర్వాత ఆమె చీరతో మెడకు చుట్టి హత్య చేశారు. అనంతరం గోపాల్, అనిత మృతురాలి ఒంటిపై ఉన్న నగలు దోచుకున్నారు. ఆ తర్వాత గోపాల్, అనిత పెద్దేముల్ సమీపంలోని కోటిపల్లి కాలువలో యశోద మృతదేహాన్ని పారేసి.. ముఖంపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. రూ. 6 వేలు అప్పు తీర్చనందుకు హత్య చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# సంపాదకీయం

## రామో విగ్రహవాన్ ధర్మః

రామో విగ్రహవాన్ ధర్మః అన్నారు. అంటే మూర్తీభవించిన ధర్మస్వరూపుడు శ్రీరామచంద్రుడు. మానవుడు ఎలా నడుచుకోవాలో..ఎలా ఉండాలో చెప్పిన మార్గమే రామాయణం. వాల్మీకి మహర్షి రామాయణం కావ్యాన్ని అందించి ప్రపంచానికి మార్గం చూపిన మహానుభావుడు. రాముడు ఎంతగొప్పవాడో... రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి కూడా అంతే గొప్పవడాని చెప్పాలి. భూమ్మీద రాముడు మానవుడిగా నడయాడి ధర్మాన్ని ఆచరించి చూపిన మహానుభావుడు. అందుకే మహాత్ముడైన రాముడి నడక నేటికీ అనుసరణీయంగా మారిందని చెప్పుకుంటుంటాం. అవతార పురుషుడుగా, మానవాళికి మంచి మార్గాన్ని చూపేందుకు మనిషి రూపంలో భూమి మీద జన్మించిన మహావిష్ణువు ఎందరికో ఇలువేల్పుగా నిత్యం నీరాజనాలందుకుంటున్న వాడు శ్రీరామ చంద్రప్రభువు. సాక్షాత్తు శ్రీమహావిష్ణువు మానవుడిగా అవతరించిన అవతారం రామావతారం. రామాయణ కాలాన్ని త్రేతాయుగంగా చెప్పుకుంటున్నా అది ఎప్పుడు జరిగిందన్నది ఇప్పటికీ లెక్క కట్టలేకున్నా, ఆ సీతారాములు మాత్రం నిత్యం మన ఇళ్లలో కొలువై ఉంటున్నారు. వాల్మీకి మహర్షి విరచిత రామాయణ మహాకావ్యానికి అంతటి ఉత్కృష్టత ఉంది. శ్రీమహావిష్ణువు పరిపూర్ణ మానవుడిగా దాల్చిన అవతారం శ్రీరామావతారం. మానవ రూపంలో భూమిపై అడుగుపెట్టిన ఆ దివ్యమూర్తి పురుషోత్తముడిగా ఎలా ఉండాలో ఆచరణలో చూపించాడు. చైత్ర మాసం నవమినాడు జన్మించిన శ్రీరాముడు ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా రామరాజ్యాన్ని నెలకొల్పాడు. రామాయణం సకల ధర్మాలకు నిధి. రామాయణ కథానాయకుడు ధర్మాలన్నీ మూర్తీభవించినట్టున్న శ్రీరామచంద్రుడు. ఇంతటి సకల ధర్మసారం కనుకనే రామాయణం నేటికీ ధర్మాలన్నిటికీ ప్రామాణిక మైంది.వాల్మీకి శోకంతో చెప్పిన శ్లోకం ఛందోబద్ధ మైనదని, దాన్ని అనుసరించి రామాయణ మహాకావ్యాన్ని రచించమని బ్రహ్మ అన్నాడు. లోకంలో పర్వతాలు, నదులు,సముద్రాలు ఉన్నంత కాలం రామాయణం విరాజిల్లుతూ శాశ్వత కీర్తిని సంపాదించుకొని ఉంటుందని చెప్పాడు. మహర్షి వాల్మీకి ఆదికవే కాక వేదాంతి, దార్శనికుడు, తపస్వి, ప్రజలకు మార్గదర్శకుడు కూడా. అలాంటి వాల్మీకి రామాయణ రచన కోసం బ్రహ్మ నుంచి ప్రేరణ పొందాడు. ఓ రోజున ఆయన శిష్యులతో కలిసి తమసా నదీ తీరానికి స్నానం కోసం వెళ్లినప్పుడు క్రౌంచపక్షుల జంటలోని మగపక్షిని ఓ వేటగాడు బాణంతో కొట్టాడు. ఆ దెబ్బకు ఆ పక్షి కిందపడి ప్రాణాలను విడిచింది. ఆ దృశ్యాన్ని చూసిన మహర్షి హృదయం కరుణ రసంతో ద్రవించింది. కళ్లు చెమ్మగిల్లాయి. కంఠం గద్గదమైంది. వెంటనే 'మానిషాద' అనే శ్లోకం ఆయన నోటివెంట అప్రయత్నంగా వచ్చింది. మనసు ఎంతో కల్లోలమైంది. ఆ పరి÷–థసితులలో మరోసారి బ్రహ్మదేవుడు వాల్మీకికి ధైర్యం చెప్పి ఆశీర్వదించాడు. బ్రహ్మదేవుడి ఆ మాటలు వాల్మీకికి మరింత ప్రేరణనిచ్చాయి. ఆ వెంటనే ఆయన యోగాసీనుడై రామచరితంలోని ఘట్టాలను, దృశ్యాలను తన మనోనేత్రంతో చూడగలిగాడు. ఆ వెంటనే రామాయణ రచనకు అంకురార్పణ జరిగింది. ఆయనకు సంబంధించిన ప్రధానమైన పండుగ శ్రీరామనవమి. చైత్రశుద్ధ నవమినాడు పునర్వసు నక్షత్రంలో కర్కాటక లగ్నంలో మధ్యాహ్నం పన్నెండు గంటలకు అభిజిత్ ముహూర్తంలో శ్రీరామచంద్రుడు జన్మించాడు. అందుకే ఈ పుణ్యదినాన్ని తరతరాలుగా శ్రీరామనవమి పండుగగా అందరూ నిర్వహించు కుంటున్నారు. అలాగే శ్రీరాముడి కళ్యాణం, రాముడు రావణుడిని జయించి అయోధ్యకు తిరిగి వచ్చింది కూడా నవమి నాడేనని పెద్దలు చెబుతారు. అందుకే నవమికి ప్రాధాన్యం ఏర్పడింది. విశ్వామిత్రుడితో అరణ్యానికి వెళ్లిన రాముడు స్వయంవరంలో శివధనస్సును విరిచి సీతను పరిణయమాడాడు. శ్రీరాముడి వివాహం ఆహ్వానాన్ని తెలుసుకున్న దధరథుడు మిథిలకు ప్రయాణమయ్యాడు. చతురంగ బల సమేతుడై వశిష్ఠ వామ దేవ తదితర మహార్షులను వెంటపెట్టుకుని మిథిలానగరానికి చేరాడు. దశరథ మహారాజు ఆగమన వార్తను తెలుసుకుని జనక మహారాజు తన పురోహితుడైన శతానందుడిని వెంటపెట్టుకుని ఎదురు వెళ్లి సాదరంగా స్వాగతం పలికి ఆహ్వానించాడు. తన కుమార్తెను శ్రీరామచంద్రుడికి భార్యగా స్వీకరించమని అభ్యర్థించాడు. దశరథ మహారాజు ఎంతో సంతోషంతో తన సమ్మతిని చెప్పడంతో జనకుడి ఆనందానికి అవధులు లేవు. వెంటనే తన తమ్ముడైన కుశధ్వజుడిని పిలిపించి కల్యాణానికి కావాల్సిన ఏర్పాట్లన్నీ త్వరితగతిన చేశాడు. దశరథ మహారాజు పురోహితుడైన వశిష్ఠ మహర్షి విశ్వామిత్రుడు అంగీకారాన్ని తీసుకుని దశరథ మహారాజు వంశ వృక్షాన్ని వివరించి చెప్పాడు. దశరథుడి వంశంలో బ్రహ్మ, మరిచీ, కశ్యపుడు, సూర్యుడు, మనువు, ఇక్ష్వాకుడు, దిలీపుడు, రఘువు లాంటి ఉత్తములు జన్మించారని, కనుక దశరథుడి వంశవృక్షం మహోన్నత మైందని వశిష్టుడు వివరించాడు. ఈ సందర్భంలో జనక మహారాజు వధువు పక్షం వారు వివాహ సమయంలో ఎంత వినమ్రంగా ఉంటారనటానికి చక్కని ఉదాహరణగా ప్రవర్తించాడు. తన వంశవృక్షాన్ని తానే స్వయంగా వివరించి చెప్పటంలో ఈ వినమ్రత కనుపిస్తుంది. తన వంశంలో నిమిచక్రవర్తి, మిధిచక్రవర్తి, జనకుడు, ఉదావసుడు, నంది వర్ధనుడు, హ్రస్వరోముడు, జనకుడు ఇలా వివరించారు. ఇలా తనవంశ వృక్షాన్ని స్వయంగా దశరథ మహారాజుకు వివరించాడు జనకుడు. ఈ విధంగా పరస్పరం వంశ వృక్షాల వివరణ అయిన తరువాత కల్యాణానికి అంతా సిద్ధమయ్యారు. శ్రీరామ చంద్రప్రభువుకు సీతమ్మను, లక్ష్మణుడికి ఊర్మిళను భరతుడికి మాండవిని, శత్రుఘ్నుడికి శ్రుతకీర్తినిచ్చి వివాహం ఎంతో వైభవంగా జరిపించారు. ఆ తరవాత సీతాకళ్యాణం బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. అంతా సీతారాముల లాగా వైభవంగా వివాహ మహోత్సవం జరుపుకోవాలని, అంత నిరాడంబరంగా జీవించాలని కోరుకుంటారు. అందుకే రాముడు, సీత ఆదర్శ పురుషులయ్యారు. నిత్యం వారు మనకు ఆరాధ్యులు అయ్యారు.

# రాజు ధర్మ స్వరూపుడైన దేశమే కోసల



## సకల సందలకు నిలయం అయోధ్య

అయోధ్య : రాజు ధర్మ స్వరూపుడే కాకుండా ప్రజలు కూడా ధర్మ స్వరూపులైతే ఎలా ఉంటుందో రామాయణంలో తెలుస్తుంది. అందుకే అయోధ్యానగర ప్రజలు అందరు ఎంతోగొప్పగా చెప్పుకొంటుండేవారు. ఆ నగరం లోపల వివిధ ఆకారాలు గల రాజభవనాలు, మందిరాలు ముచ్చటగా ఉండి నగర శోభను ఇనుమడింప చేస్తుండేవి. అక్కడ నిరంతరం అసంఖ్యాక విద్వాంసులు కనిపిస్తుండే వారు. సమస్త సంపదలకు, అంతులేని సుఖసంతోషాలకు నిలయంగా అయోధ్యా నగరం భాసిల్లుతూ ఉండేది. అంతటి గొప్ప రాజధాని నగరం ఉన్న దేశమే కోసల దేశం. ప్రజలకు ఆయువు, ఆరోగ్యం, భాగ్యాలకు కొదవలేదు, ఒక్కమాటలో చెప్పాలంటే అదొక దివ్యభూమి. ఆ దేశంలో ప్రజలలో భక్తిప్రపత్తులను పెంపొందించేందుకు అధిక సంఖ్యలో చక్కటి దేవాలయాలుండేవి. బాటసారులకు దాహం తీరుస్తూ, వారికి హాయినిచ్చే చలివేంద్రాలు ఎన్నెన్నో ఉండేవి. ఆ దేశంలోని చెరువులు ప్రజల స్నానాది అవసరాలను తీర్చుతూ ప్రకృతిసిద్ధమైన సహజసౌందర్యంతో అలరారుతుండేవి. ధర్మనిర్ణయ సభలతోనూ, సమాజానికి సంబంధించిన ఉత్సవాలతోనూ కోసల దేశం ప్రతిరోజు కళకళలాడుతుండేది. రాముడు కోసల దేశపు ప్రభువు. ఆ దేశానికి రాజధాని అయోధ్య. ఆ దేశం, ఆ ముఖ్యపట్టణం ఆనాడు ఎంత గొప్పగా ఉండేవో రాముడు భరతుడితో మాట్లాడిన సందర్భంలో ప్రకటితమవుతుంది. రామాయణం అయోధ్యకాండలో అయోధ్య, కోసల దేశాల విశేషాలు వివరంగా ఉన్నాయి. రఘువంశంలో ఉన్న పూర్వులు అసహాయశూరులు. అలాంటి ఎందరెందరో రాజులకు శత్రుదుర్భేద్యమైన అయోధ్యా నగరం రాజధానిగా ఉండేది. అంత పటిష్ఠంగా ఉండి శత్రువులెవరు ఆ నగరాన్ని సమీపించే పరిస్థితి లేనందువల్లే ఆ నగరానికి అయోధ్య అనే పేరు సార్థకమైంది. నగరం నాలుగు దిక్కులా దృఢమైన ద్వారాలుండేవి. లోపల ఎప్పుడూ రథ, అశ్వ, గజ బలాలు సంసిద్ధంగా ఉండేవి. వేల సంఖ్యలో బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులు నిరంతరం తమ తమ ధర్మాలను నిర్వర్తిస్తూ ఉండేవారు. పచ్చని పంటచేలు, పశు సంపద వర్ధిల్లుతుండేది. హింస కానీ, మద్యమాంసాల వినియోగం కానీ కోసల దేశంలో లేనేలేదు. రఘువంశ రాజులేలిన కోసల దేశంలోని ప్రజలు వర్షాల మీద మాత్రమే ఆధారపడి వ్యవసాయం చేసేవారు కాదు. నదీజల సౌకర్యాలను వినియోగించుకుంటూ వ్యవసాయాన్ని చక్కగా వృద్ధి చేసుకుంటూ దేశాన్ని రమణీయంగా సస్యశ్యామలంగా ఉంచుతుండేవారు. పెద్దపులులులాంటి క్రూరజంతువుల బాధలు, అగ్నిభయం, చోరభయం ఉండేవేకావు. పాడిపంటలతోనే కాక సహజవనరులు, ఖనిజపంపదలతో విలసిల్లుతుండేది కోసల దేశం. వ్యవసాయం, పశుపాలన, వాణిజ్యం తదితర వృత్తుల్లో జీవించేవారు. ఆనాటి ప్రజల నాగరికతా విశేషాలు, నగర నిర్మాణ చాతుర్యాలు, కేవలం వర్షాధారిత పంటలేకాక, నదీజలాలను సద్వినియోగం చేసుకొనే నీటిపారుదల సౌకర్యాలు ఎన్నెన్నో గొప్పగొప్పగా ఉండేవని అవగతమవుతుంది. ధర్మబద్ధమైన పాలనతో ప్రభువులు, అంతే ధర్మబద్ధమైన జీవన విధానాలతో ప్రజలు ఆనాడు నడుచుకున్నారు.

## సత్యమే రామాయణ విశిష్ఠత

### లక్షల ఏళ్లయినా చెదరని సత్యనిష్ట



తిరుమల : లోకంలో సత్యమే భగవత్ స్వరూపం. ఆ భగవంతుడే రామచంద్రుడి రూపంలో భూమ్మీద అవతరించాడు. ఆయన ఆచరణంతా సత్యమే. ఆయన ఆయుధమూ సత్యమే. అందుకే లక్షల ఏళ్లయినా రామాయణం చెక్కు చెదరలేదు.రామాయణ కథకు ఇంతటి ప్రాచుర్యం ఎందు కొచ్చిందంటే అది సత్యానికి ఉన్న ప్రాధాన్యం వల్లనే అని గుర్తించాలి. అది ఎలా సత్యమైంది అనంటే దానికి సాక్షి పురుషోత్తముడైన శ్రీరామచంద్రుడే. రామాయణ అవతరణ విశేషాలను పరిశీలిస్తే ఈ విషయాలన్నీ అవగతమవుతాయి. సంపదలన్నీ సత్యం మీదనే ఆధారపడి ఉంటాయి. అన్నింటికీ సత్యమే ఆధారం. సత్యంకంటే శ్రేష్ఠమైనది సృష్టిలో ఇంకొకటి ఏదీ లేదు. వేదవేదాంగాలు, సకల శాస్త్రాలు సత్యం మీదనే ఆధారపడి ఉన్నాయి. లోకమంతా సత్యాన్ని ఆశ్రయించి ఉంటుంది. రుషులు, దేవతలు శ్రేష్ఠమైనది సత్యమేనని భావిస్తూ సత్యాన్ని అనుసరిస్తుంటారు. అందుకే లోకంలోని సత్యవాదులు మాత్రమే భగవంతుడి నిలయమైన పరంధామానికి చేరుతుంటారు. శ్రీరామచంద్రుడు రూపుదాల్చిన సత్యస్వ రూపుడు అని రామాయణం ప్రతిపాదిస్తుంది. ఆ స్వామి తన తండ్రిని సత్యసంధుడిగా చేయటమే తన ముఖ్యకర్తవ్యమని రామాయణంలో వివరించి చెప్పాడు. సత్యలోకప్రభువు, స్వయంభువు అయిన బ్రహ్మదేవుడు స్వయంగా వాల్మీకి మహర్షికి సాక్షాత్కరించి రామాయణాన్ని రచించమని ప్రేరేపించాడు. అంతేకాదు శ్రీరామ చరిత విశేషాలన్నీ వాల్మీకి మహర్షికి సహజంగానే స్ఫురిస్తూ ఉంటాయని ఆ మహర్షికి వరాన్ని కూడా ఇచ్చాడు. ఆ వర ప్రభావంతో రామచరితమంతా స్పష్టంగా వాల్మీకి కళ్లముందు కనిపించింది. ఆ విశేషాలన్నిటినీ రామచంద్రప్రభువు రాజ్యమేలే రోజుల్లోనే ఆ మహర్షి చక్కగా శ్లోకబద్ధం చేశాడు. అంతేకాదు ఆ శ్రీరామచంద్రుడి కుమారులైన కుశలవులిద్దరికీ ఆ శ్లోకాలన్నీ కంఠస్థం అయ్యేలా చెప్పాడు. దానితోపాటుగా ఆ సోదరుల చేతనే రాబోయే సంఘటనలతో సహా ఆ వృత్తాంతాన్నంతా పాడించాడు కూడా. కుశలవులు రామాయణాన్ని గానం చేసింది ఏ మారుమూల ప్రదేశంలోనో, రాముడి విషయాలు తెలియని ఏ ఒకరిద్దరి దగ్గరో కాదు సాక్షాత్తూ శ్రీరామచంద్రప్రభువు నిండు కొలువు తీరి ఉన్నప్పుడే. దానంతటినీ రాముడు చక్కగా విన్నాడు. ఎవరైనా ఓ వ్యక్తి తనకు సంబంధించిన విషయాలను తన ఎదుట ఇతరులు వివరించి చెబుతున్నప్పుడు ఆ విషయాలు తనకు సంబంధించినవి కాకపోతే వాటిని ఖండిస్తాడు. కుశలవులు గానం చేసిన తన చరితం ఆసాంతం రాముడు విన్నాడు. వాటిలో ఏవైనా అసత్యాలు, కల్పనలు ఉంటే సత్యవాక్యపాలకుడైన రాముడు కచ్చితంగా ఆనాడు వాటిని ఖండించి ఉండేవాడు. రాముడే కాదు రాముడితోపాటు ఆ నిండుసభలో ఇంకా ఎందరెందరో ప్రముఖులు, రాముడి విషయాలన్నీ తెలిసినవారు కూడా ఉన్నారు. వారు కూడా కుశలవులు గానం చేసిన విషయాలలో దోషాలున్నాయని, అసత్యాలు ఉన్నాయని, కల్పనలు ఉన్నాయని అనలేదు. ఇదే రామాయణం సత్యమైనదని, అసలు సత్యమే రామాయణమని నమ్మేందుకు గీటురాయి. అలా సత్యవాక్య పాలకుడైన రామచంద్రుడి ఆమోదముద్ర ఆ మహాకావ్యానికి లభించింది. రామాయణంలో కథానాయకుడు, సత్యస్వరూపుడు అయిన రామచంద్రుడి లీలావిశేషాలు తెలుసుకొన్నవారికి తమ జీవితాలలో సత్యాన్నే అనుసరించాలన్న సంకల్పం కనిపిస్తుంది. అందుకే రామాయణం నిత్యపారాయణ గ్రంథమైంది. రాముడు భగవంతుడి అవతారమే అయినా లోకానికంతటికీ ఆదర్శప్రాయుడైన ఒక మహాపురుషుడయ్యాడు.


## సకల ధర్మసారం రామాయణం

### వేల ఏండ్లుగా చెక్కుచెదరని విశ్వాసం

అయోధ్య : రామాయణ ప్రారంభంలో వాల్మీకి మహర్షి దగ్గరకు నారద మహర్షి వచ్చినప్పుడు వాల్మీకి నారదుడి ముందు తన మనస్సులోని సందేహాలను ఉంచాడు. సకల సద్గుణ సంపన్నుడు అయిన వారు ఎవరున్నారని ప్రశ్నించారట. అందుకు రాముడి గురించి చెప్పడంతో వాల్మీకి దానిని కావ్యంగా మలిచారు. ఎటువంటి విపత్కర పరిస్థితులలోనూ తొణకనివాడు, లౌకిక అలౌకిక ధర్మాలను బాగా తెలిసినవాడు, శరణాగతవత్సలుడు, ఎలాంటి క్లిష్టపరిస్థితులలోనూ ఆడితప్పనివాడు, నిశ్చలమైన సంకల్పం కలవాడు, సదాచారసంపన్నుడు, సకల ప్రాణులకు హితాన్ని కలిగించేవాడు, సకల శాస్త్ర కుశలుడు, సర్వ కార్యదురంధరుడు, తన దర్శనంతో అందరినీ సంతోషింపచేసేవాడు, ధైర్యశాలి, అరిషడ్వర్గాలను జయించినవాడు, చక్కని రూపలావణ్యాలతో శోభిల్లేవాడు, ఎవరిపైనా అసూయ లేనివాడు, రణరంగంలో కోపిస్తే దేవాసురులను సైతం భయకంపితులను చేసేవాడు అయిన మహాపురుషణడు ఎవరైనా ఉన్నారా? అని వాల్మీకి తన మనసులోని సందేహాన్ని నారదుడి ముందుంచాడు. అప్పుడు ఆ నారదుడు అలాంటి ఉత్తమ గుణాలన్నీ ఒక్కరిలోనే ఉండటం చాలా కష్టం. అయినా అలాంటి విశిష్ట గుణాలన్నీ ఉన్న ఉత్తమ పురుషుడొకడు ఉన్నాడు. ఆయనే శ్రీరామచంద్రుడు అని నారదుడు వివరించాడు. ఈ నారద వాల్మీకి సంభాషణలో శ్రీరామచంద్రుడు ఎంతటి ధర్మాత్ముడో, సద్గుణ సంపన్నుడో అవగతమవుతుంది. అలాంటి సద్గుణాలనిధిలాంటి రామచరితాన్ని చదివినవారికి, తెలుసుకొన్నవారికి ఆ గుణాలు అబ్బుతాయన్న ఆలోచనతోనే సకల ధర్మశాస్త్రనిధి అయిన రామాయణాన్ని, ధర్మాలన్నీ మూర్తీభవించిన శ్రీరామచంద్రుడిని గురించి తెలుసుకో మంటున్నారు మన పెద్దలు. రామాయణ మహాకావ్యంలో రామకథ, సీతాచరిత్రం, రావణ వధ వర్ణితమైనట్లు పైపైకి కనిపిస్తుంది కానీ లోతుగా పరిశీలిస్తే మానవాళికి పనికివచ్చే ఎన్నెన్నో జీవన మార్గదర్శక సూత్రాలు కనిపిస్తాయి. రామాయణంలోని రాముడు,సీతాదేవి లోకాలకు ఆదర్శలే కాదూ ఆరాధ్య దేవతలు కూడా. రామాయణంలో రాముడి ప్రతి కదలికలోనూ ధర్మం, మిత్రధర్మం, భాతృధర్మం, భర్తృధర్మం, శిష్యధర్మం, శత్రుధర్మం ఇలాంటి ధర్మాలన్నీ కనిపిస్తాయి. అందుకే రామాయణాన్ని ధర్మశాస్త్రనిధి అని అంటారు. మానవ జీవితంలో ధర్మార్థకామాలనే మూడు పురుషార్థాలను సాధించటం అవసరం.

## తిరుపతిలో వైభవంగా కొనసాగుతున్న కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

తిరుపతి : శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు భాగంగా ఐదో రోజు సోమవారం శ్రీరామచంద్రుడు మోహినీ అవతారంలో పల్లకీలో ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇచ్చాడు. ఈ సందర్భంగా ఆలయ నాలుగు మాడ వీధుల్లో జరిగిన ఉత్సవంలో భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ సురాసురులు అమృతం కోసం క్షీరసాగరాన్ని మథిస్తారని, చివరికి వారు కోరుకున్న అమృతం లభిస్తుందని, దానిని పంచుకోవడంలో కలహంలో అసురులను వంచించి, సురులకు అమృతాన్ని పంచడానికి శ్రీహరి మోహినీ రూపంతో సాక్షాత్కరించాడని అన్నారు. తనకు భక్తులు కానివారు ఆ మాయాధీసులు కాక తప్పదనీ, తనకు ప్రసన్నులైనవారు మాయను సులభంగా దాటగలరనీ మోహినీ రూపం తెలియజేస్తుందన్నారు. అనంతరం ఆలయంలో స్నపన తిరుమంజనం వేడుకగా జరిగింది. రాత్రి 7 నుంచి 10 గంటల వరకు గరుడసేవ నిర్వహించనున్నారు. తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారి దర్శనానికి 31 కంపార్టుమెంట్లలో వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 18 గంటల్లో సర్వదర్శనం అవుతుందని ఆలయ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 62,263 మంది భక్తులు దర్శించుకోగా 25,733 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.65 కోట్లు ఆదాయం వచ్చిందని వెల్లడించారు.



## ఆధ్యాత్మికం

## మల్లాపూర్‌లో సన్న బియ్యం పథకం ప్రారంభం



**ధర్మారం, ఎప్రిల్ 5 (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం పంపిణీ కార్యక్రమంలో భాగంగా ధర్మారం మండలంలోని మల్లాపూర్ గ్రామంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో సన్న బియ్యం పథకం ప్రారంభించడం జరిగిందనీ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ గంధం మహిపాల్, గ్రామ శాఖ అధ్యక్షుడు మెట్ పెల్లి నరేష్, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి అసంపల్లి నాంపల్లి, ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షుడు బొంకూరి అశోక్, బీసీ సెల్ అధ్యక్షులు గుంటి రమేష్, అశోద లక్ష్మీ నర్సయ్య , మిల్కూరి లక్ష్మి , ముత్తునూరి శంకర్, మూల నరసింహారెడ్డి, సాట్ల రాజయ్య, గుమ్మడి రవి, నిమ్మ నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధునికి నివాళులు





**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** భారత తొలి ఉప ప్రధాని, స్వాతంత్ర సమరయోధులు బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను సింగరేణి ఓసీపి.1 ప్రాజెక్ట్ ఉదోగులు శనివారం నిర్వహించారు. ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో ఉదయం ప్రాజెక్ట్ ఆవరణలో జరిగిన వేడుకల్లో ప్రాతినిధ్య సంఘం కేంద్ర కమిటీ కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్, జాగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలలు అలంకరించి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని, వేసవి తాపాన్ని తీర్చేందుకు తగిన చర్యలు తీసుకోవాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. మజ్జిగ పంపిణీ చేయడం ప్రారంభించిన యాజమాన్యం గత రెండు రోజులు నుండి మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ నిలిపి వేసిందని ఆరోపించారు. ఇప్పటికైనా నిలిపివేసిన మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడమే కాకుండా, క్యాంటీన్, రెస్ట్ హాల్లో, ఇతర గదుల్లో కూలర్లు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ఎక్కువ సమయం ఎండలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు గొడుగులు, క్వారీలో తుంగ గడ్డి కప్పిన తాత్కాలిక షెల్టర్లు, షెల్టర్లలో నీటి రంజన్లు ఏర్పాటు చేయాలని ఆయన యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఇక యూనియన్ విన్నపంపై సానుకూలంగా స్పందించిన ప్రాజెక్ట్ యాజమాన్యం లంచ్ సమయానికల్లా, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసింది, ఈ కార్యక్రమంలో నాయకులు గునుగంటి వెంకటస్వామి, రవికుమార్, సంజీవ్, మదర్, సతీష్ కుమార్, రాజు, ఆనంద్, శంకర్, రాజయ్య, సమ్మయ్య, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## చైన్ మెన్ ఖాళీల భర్తీకి పరీక్షలు



**యైటింక్లయిన్ కాలని. (ది క్రైమ్ న్యూస్):** స్తానిక సింగరేణి మైనింగ్ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్ లో, రెండవ డివిజన్ యాజమాన్యం శనివారం ఇంటర్నల్ అభ్యర్థులకు సర్వే, చైన్ మెన్ పరీక్షలు నిర్వహించింది. డివిజన్ లో ఏర్పడిన సర్వే విభాగం అసిస్టెంట్ చైన్ మెన్, హెడ్ చైన్ మెన్ ఖాళీలను భర్తీ చేసేందుకు గాను డివిజన్ ఎస్ఓ టూ జీఎం ఎం. రాముడు, డీజీఎం పర్సనల్ ఎస్. అనీల్ కుమార్, డివిజన్ సర్వే అధికారి బుక్య దేశాయ్, ఎం.వి.టి.సి మేనేజర్ మురళి కృష్ణ పరీక్షా కేంద్రానికి హాజరై అభ్యర్థులకు పరీక్షలు నిర్వహించారు.

## తడి అందక ఆ గోస...
## మడులు మునిగి ఈ గోస....!



**శంకరపట్నం (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం ముత్తారంలోని ఎల్లమ్మ ఆలయానికి సమీపంలో గల కల్వర్టు చెత్తాచెదారంతో నిండిపోవడంతో ఎస్సారెస్పీ ఉపకాల్వ నీరు కల్వర్టు గుండా వెళ్ళకుండా పైకెక్కి దారి గుండా వరదగా పోలాలకు వెళు ుంది. దీంతో చాలా చోట్ల చివరి ఆయకట్టు పొలాలకు నీరందక రైతులు ఇబ్బంది పడుతుంటే వృధా నీటితో పోలాల మడులు మనిగిపోయి కోతకొచ్చిన తమ పంటలకు నష్టం వాటిల్లుతుందంటూ స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎస్సారెస్పీ అధికారులు నీటిని వదులుతున్నారే తప్ప నీటి పర్యవేక్షణపై శ్రద్ధ చూపక ఇలా ఎన్నో చోట్ల నీరు వృధాగా పోతుందని అధికారుల నిర్లక్ష్యంతో మధ్యలోనే నీరు వృధా కావడంతో మరికొన్ని ప్రాంతాలలో చివరి ఆయకట్టు రైతులకు నీరందక పంటలు ఎండిపోతున్నాయని ఆరోపిస్తూ సమీప రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఎస్సారెస్పీ అధికారులు తక్షణమే స్పందించి నీరు వృదా కాకుండా ఎప్పటికప్పుడు కాలువలపై పర్యవేక్షణ చేపట్టి మళ్ళీ ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూడాలని భాదిత రైతులు కోరుకుంటున్నారు.

# మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకువెళ్ళాలి

- ప్రభుత్వ పథకాలను సంపూర్ణంగా వినియోగించుకోవాలి
- జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష









**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మహనీయుల ఆశయాలను మనమంతా ముందుకు తీసుకుని వెళ్లాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బస్టాండ్ సమీపంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు, తో కలిసి పాల్గొన్నారు. బస్టాండ్ సమీపంలో గల డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి, సభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జగ్జీవన్ రామ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, ఉన్నత జిల్లా అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఆయన జీవితంలో అంటరానితనం పరిస్థితుల నుంచి ఉప ప్రధాని పదవి వరకు అనేక అంశాలను చూశారని కలెక్టర్ తెలిపారు.చిన్నతనంలో పాఠశాలలో అంటరానితనం సమస్యతో అనేక బాధలు అనుభవించారని, 29 ఏళ్ళ వయస్సులో శాసన మండలి సభ్యునిగా, 1937 లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి బీహార్ అసెంబ్లీకి ఎన్నికయ్యారని తెలిపారు. 1946లో తాత్కాలిక ప్రభుత్వంలో మంత్రి గా పని చేశారని, స్వాతంత్ర్య వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వంలో 30 సంవత్సరాల పాటు వివిధ మంత్రిత్వ శాఖలలో పని చేశారని తెలిపారు.కార్మిక శాఖ మంత్రిగా పని చేసే సమయంలో కనీస వేతనం చట్టం తీసుకొని వచ్చారని, ఆహార సంక్షోభ సమయంలో వ్యవసాయ శాఖ మంత్రిగా బాధ్యత తీసుకొని హరిత విప్లవం తీసుకుని వచ్చారని, రైల్వే శాఖ మంత్రిగా అత్యధిక కిలో మీటర్లు రైల్వే లైన్ వేసారని, 1971 లో ఇందిరా గాంధీ నాయకత్వంలో రక్షణ శాఖ మంత్రిగా బంగ్లాదేశ్ ఏర్పాటు లో కీలకపాత్ర పోషించారని అన్నారు. దళితుల అభ్యున్నతి కోసం చిన్నతనం నుంచే ఆయన కృషి చేశారని, అనేక ఒడిదుడుకులలో కూడా తట్టుకొని నిలబడి ఉద్యమాన్ని కొనసాగించారని అన్నారు. మహనీయుల స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన పథకాలను జిల్లా యంత్రాంగం కట్టుదిట్టంగా అమలు చేస్తుంద ని, పరిపాలనలో ఎదురయ్యే సమస్యలు పరిష్కరిస్తూ అర్హులందరికీ పథకాల ద్వారా లబ్ధి చేయడానికి ఇలాంటి వేదికల ద్వారా అందించే ఫీడ్ బ్యాక్ దోహద పడుతుందని కలెక్టర్ తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ లాంటి మహనీయుల జీవితాలు నుండి మనమంతా స్ఫూర్తి పొంది మంచి సమాజం రూపోందించే దిశలో ప్రయాణం సాగించాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 1946లో తాత్కాలిక ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారని, అతి చిన్నవారైనందున బేబీ మినిస్టర్ గా పిలవబడే వారని, రాజకీయాల్లో అత్యుత్తమ పార్లమెంటేరియన్ గా, సుదీర్ఘ కాలం రాజకీయ జీవితాన్ని గడిపిన వ్యక్తి అని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో, రాజకీయ రంగంలో, సామాజిక వేత్త గా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ప్రత్యేక ముద్ర వేశారని అన్నారు. చిన్న వయస్సు నుంచి విద్య పై శ్రద్ధ వహించి ఆ కాలంలో బీఎస్సీ పట్టా సాధించారని, 30 సంవత్సరాల పాటు వివిధ శాఖల మంత్రిగా కృషి చేసి దేశానికి సేవ చేశారని కొనియాడారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ నిరుపేదల ఆకలి తీర్చేందుకు వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవాన్ని ప్రోత్సహించారని, అన్ని వర్గాల అభ్యున్నతికి ఆయన కృషి చేశారని తెలిపారు. రాజ్యాంగ సవరణ లో అణగారిన వర్గాలకు న్యాయం చేస్తూ అనేక మార్పులను జగ్జీవన్ రావ్ తీసుకొని వచ్చారని ఆయన తెలిపారు. జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో మనమంతా సమాజానికి సేవ చేస్తూ మంచి పేరు తీసుకుని రావాలని, కాలం, ప్రాణం పోతే మళ్ళీ తిరిగి రావని, వీటిని సద్వినియోగం చేసుకుంటే దారిద్రంలో ఉన్నవారు సైతం ధనవంతులుగా ఆవిర్భవించే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అంతకు ముందు వివిధ సంఘాల నాయకులు, ప్రతినిధులు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప,రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, టి.ఎన్.జి. ఓ. అధ్యక్షులు బోంకూరి శంకర్, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్, ఎస్సీ, బీసీ, ఎస్టీ సంఘ, వివిధ సంఘాల నాయకులు, ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల అమలుకై ఉద్యమిద్దాం

- కె వి పి ఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లిలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం స్థానిక బస్టాండ్ దగ్గర గల జగ్జీవన్ రామ్ విగ్రహానికి కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లెపల్లి అశోక్ పూల మాలను వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కల్లెపల్లి అశోక్ మాట్లాడుతూ దళితుల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని ఆయన కొనియాడారు. దేశంలో కులం,మతం పేరుతో జనాలను విడగొట్టి పరిపాలన కొనసాగిస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఇప్పటికైనా జగ్జీవన్ రామ్ గారి జయంతి స్ఫూర్తితో దేశంలో ప్రజలందరికీ సమానమైన హక్కులను అవకాశాలను కల్పించట కొరకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అట్లాగే రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి జగ్జీవన్ రామ్ జయంతి స్ఫూర్తితో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వెంటనే మొదలు పెట్టాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుందిని అలాగే ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు గ్రామాలలో కుల నిర్మూలన రూపాలు నిర్మించుటకు అవగాహన కార్యక్రమాలు ప్రతి గ్రామంలో చేపట్టే విధంగా జిల్లా కలెక్టర్ గారు ప్రత్యేకమైన చర్య తీసుకోవాలని కలెక్టర్ గారిని కోరడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కూడా మహనీయులు జయంతులను నిర్లక్ష్యంతో కాకుండా బాధ్యతతో చెయ్యాలని జిల్లాలోని అని సంఘంల నాయకులను కలుపుకుని బాబు జగ్జీవన్ రామ్ గారి ఆశలను ముందుకు తీసుకోవాలని పోవాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో సిపెల్లి రవీందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు మొదుంపల్లి శ్రావణ్, కుమ్మరి నవీన్, సూరజ్ ,తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి ఉప ప్రధానిగా బాబూ జగ్జీవన్ రాం అందించిన సేవలు చిరస్మరణీయం

- రామగుండం కమీషనరేట్‌లో ఘనంగా బాబూ జగ్జీవన్ రాం 118వ జయంతి వేడుకలు
- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా





**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** దేశానికి ఉప ప్రధానిగా బాబూ జగ్జీవన్ రాం అందించిన సేవలు చిరస్మరణీయమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రాం 118వ జయంతి వేడుకలు రామగుండం పోలీస్ కమీషనరేట్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా బాబూ జగ్జీవన్ రాం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలోనూ... స్వరాజ్యం వచ్చాక ఆధునిక భారత దేశ నిర్మాణంలోనూ స్ఫూర్తివంతమైన సేవలు అందించారని, గొప్ప రాజకీయ వేత్తగా సామాజిక సమానత్వం కోసం జీవిత కాలం పోరాడారని, అనేక పదవులను చేపట్టి తనదైన ముద్రను వేశారని అన్నారు. జగ్జీవన్ రాం జీవిత పర్యంతం బడుగు వర్గాల అభ్యున్నతికై కృషి చేశారని తెలిపారు. దేశ రక్షణ మంత్రిగా బాబూ జగ్జీవన్ రాం వేసిన బాటలు దేశాన్ని సురక్షితంగా ఉంచాయని అన్నారు. మనం అందరం కలిసి పని చేసి సమాజం, రాష్ట్రం అభివృద్ధి ఉంటుందని, మహనీయుల ఆశయాలను మనమందరం ముందుకు తీసుకపోవాలని, ముఖ్యంగా యూనిఫాం సర్వీస్ల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ బాబు జగ్జీవన్ రాం ప్రత్యేకమైన గౌరవం ఇవ్వడం జరిగిందని, అందరిని యుద్ధంలో భారత రక్షణ కోసం భాగస్వాములను చేశారని, ముఖ్యంగా ఆయన దేశానికి అందించిన సేవలు ఎనలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, ఎఆర్ ఎసిపి ప్రతాప్, ఇన్‌స్పెక్టర్‌లు సతీష్, ప్రేం, శ్రీనివాస్, ఆర్ఐలు దామోదర్, శ్రీనివాస్, మల్లేశం, ఆర్ఎస్ఐ విశ్వజా, సిసి హరీష్, సిబ్బంది పాల్గొన్నారు.

# సన్నబియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే

◆ రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాగూర్



**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ లో శనివారం రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాగూర్ ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. అనంతరం ఆయన స్తానిక ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ గొప్ప సంక్షేమ పథకం ద్వారా పల్లె, పట్టణ ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన సన్న బియ్యాన్ని ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. ఈ సంక్షేమ పథకాల ఉద్దేశ్యం పేదలకు అండగా నిలబడటం, నిత్యవసర వస్తువుల్లో ప్రధానమైన బియ్యాన్ని ఉచితంగా అందించడం ద్వారా, ప్రజలపై కొంత మేరకు ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతగా ప్రజల సంక్షేమం కోరకు పని చేస్తోందనీ, రామగుండం నియోజకవర్గంలో ప్రతి అర్హుడికి ఈ పథకం ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. తదనంతరం ఆయన స్థానిక ప్రజలతో మాట్లాడి నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఎం. రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షులు జి. రాజేశ్, నాయకులు బి. శంకర్ నాయక్, ఎస్. సాగంటి శంకర్, వై. తిరుపతి, డి. చక్రపాణి, ఎం. రాజు, జె. దామోదర్, తిరుపతి రెడ్డి, ఎ. రాముులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు

- తెలంగాణ ప్రభుత్వం సమాచార పౌర సంబంధాల శాఖ
- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి







**శామీర్ పేట, ఏప్రిల్ 05 (ది క్రైమ్ న్యూస్):** దళితుల అభ్యుదయానికి నిరంతరం కృషి చేసిన సంఘసంస్కర్త భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి కొనియాడారు శనివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నర్సాపూర్ క్రాస్ రోడ్ బాలానగర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి సమ సమాజ స్థాపనకు జీవితకాలం శ్రమించిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు దేశానికి ఆయన చేసిన సేవలను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు 40 సంవత్సరా లు సుదీర్ఘంగా పార్లమెంటులో శాసనసభలో వివిధ హెూదాలలో పని చేసి బడుగుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు తన సేవలను అందించారు అని అన్నారు రాజ్యాంగం లోని చట్టాలను సవరణలను హక్కులను బడుగు బలహీన వర్గ ప్రజల అభివృద్ధికి ఉపయోగించిన మహనీయుడని అన్నారు ఈ కార్యక్రమంలో కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ప్రభుత్వం అందించే ప్రోత్సాహక చెక్కులను అదనపు కలెక్టర్ అందజేశారు దళితుల అభ్యున్నతికి కృషిచేసిన వారికి దళిత రత్న అవార్డులు అదనపు కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ఆలపించిన పాటలు అందరినీ ఎంతగానో ఆహ్లాద పరిచాయి శ్రీ వెంకటేశ్వర నృత్య నికేతన్ ఆధ్వర్యంలో ప్రతిభా రాజ్ గౌడ్ అధ్యక్షతన చిన్నారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఎంతగానో అలరించాయి మల్కాజ్గిరి జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి వినోద్ కుమార్ అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్యాంప్రకాష్ బాలానగర్ ఏసిపి షెడ్యూల్ కులాల వివిధ సంఘాల అధ్యక్షులు సభ్యులు సంబంధిత అధికారులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంతా మన మంచికే... రాబోవు కాలం మనదే

- అధైర్య పడవద్దు.. నేనున్నాను
- పార్టీ ఆవిర్భావ రజతోత్సవ సభకు వేలాదిగా తరలుదాం
- ముఖ్య కార్యకర్తల సమావేశంలో దాసరి





**మంథని, (ది క్రైమ్ న్యూస్):** ఈనెల 27న వరంగల్ లో జరగబోయే బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ సభకు భారీ ఎత్తున జన సమీకరణ చేయడం కోసం విస్తృతంగా పర్యటిస్తున్న పెద్దపల్లి బి.ఆర్.ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి ఈరోజు ఓదెల మండల ముఖ్య కార్యకర్తల, నాయకుల సమావేశాన్ని మండల కేంద్రంలోని మారుతి ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ముందుగా భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం దాసరి పార్టీ శ్రేణులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సమావేశంలో మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... ఈమధ్య అధికార పార్టీ నాయకులు బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని.. సోషల్ మీడియాలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న వారిపై అకారణంగా కేసులు బనాయించి ఇబ్బందులు పెడుతున్నారని, అలాంటి వారి కోసం మద్దతుగా నిలబడడానికి, ప్రశ్నించే గొంతుల పక్షాన తాను ఎప్పుడూ కూడా సిద్ధంగా ఉంటానని.. ఇలాంటి విషయాలను వెంటనే తన దృష్టికి తీసుకువస్తే పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడడానికి వెనుకాడేది లేదని అన్నారు. ఏడాదిన్నర కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం పై 80% మంది ప్రజలు నిరుత్సాహంతో తిరగబడుతున్నారని .. ఆచరణ సాధ్యం కాని హామీల పట్ల ఆశపడి ఓట్లు వేసి మోసపోయారని, మరో మూడేళ్లు ఓపిక పడితే ప్రజలు తిరిగి మనల్ని ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉన్నారంటూ కార్యకర్తలకు నాయకులకు ధైర్యాన్ని నూరిపోశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ఒక్కొక్క ఇంటికి ఈ ప్రభుత్వం ఎంత బాకీఉన్నదో వివరంగా తెలియజేస్తూ జనాల్లో చైతన్యం తీసుకురావడానికి బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నడుం బిగించాలని కోరారు. మహిళలకు నెలకు 2500, పెరగాల్సిన పెన్షన్లు, రైతు రుణమాఫీ, రైతుబంధు, తులం బంగారం, స్కూటీలు వగైరా లాంటి అడ్డగోలు హామీల వల్ల ఒక కుటుంబానికి ఈ ప్రభుత్వం సుమారు 50 వేల రూపాయలు బాకీ ఉన్న విషయాన్ని వివరంగా తెలియజేసి రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించి, తిరిగి బి ఆర్ ఎస్ పార్టీని బలోపేతం చేసి మన సత్తా ఏమిటో నిరూపించాలని పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకురావాలని కోరారు. అదేవిధంగా ఈనెల 27న హన్మకొండ సమీపంలోని ఎల్కతుర్తిలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలోజరగబోయే పార్టీ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభకు మండలం నుండి సుమారు రెండువేల మందిని తరలించడానికి తగిన ఏర్పాట్లను, కార్యాచరణను సిద్ధం చేయాలని పార్టీ శ్రేణులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్, పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఐరెడ్డి వెంకటరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు మేడగొని శ్రీకాంత్ గౌడ్, మాజీ సర్పంచులు గుండేటి మధు, దామోదర్ రెడ్డి, పత్తి సమ్మిరెడ్డి, గట్టు శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు రౌతు జలపతి, అరెల్లి మొండయ్య, పోతుగంటి రాజు, ఇంద్రారెడ్డి, కిషన్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు కర్రె మహేందర్ రెడ్డి, పోలోజు రమేష్ రమణారెడ్డి, ఉప్పుల శ్రీనివాస్, సురేష్ గౌడ్, మడ్డి శ్రీనివాస్ మరియు మద్దూరి కుమారస్వామి, చింత నిప్పుల స్వామి, తిప్పారపు సాగర్, రాజు, సతీష్, నల్ల మల్లారెడ్డి, వీర ముష్టి రాజ్ కుమార్, రేగుల సంపత్, నరేష్, పిట్టల అరున్, గడ్డం అజయ్,వినయ్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత జాతికి స్ఫూర్తి దాత బాబు జగ్జీవన్ రామ్

**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలకేంద్రంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో దివంగత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ 118వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి మాట్లాడుతూ..... దేశంలో అంటరానితనానికి వ్యతిరేకంగా చిన్నతనం నుండే పోరాటం చేస్తూ అణగారిన వర్గాల కోసం అనునిత్యం కృషిచేసిన మహనీయుడు జగ్జీవన్ రామ్ అని, సామాజిక న్యాయం, సమానత్వం, స్వాతంత్ర్యం కోసం పోరాడిన జగ్జీవన్ రామ్ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని సూచించారు. కార్యక్రమంలో మండల ప్రచార కార్యదర్శి ఆలువాల సంపత్, మండల ఉపాధ్యక్షులు తూర్పాటి అజయ్, అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు అల్వాల కుమార్,గ్రామ శాఖ అధ్యక్షులు కిన్నెర అంజి, ఆలువాల అనిల్ గన్నేరువరం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు రేపాక బాబు,చింతల వెంకన్న తోపాటు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన దివంగత భారత తొలి ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలను శనివారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, వివిధ సంఘాల నాయకులు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## బదిలీపై వెళుతున్న అధికారికి ఆత్మీయ సన్మానం



**యైటింక్లయిన్ కాలని. (ది క్రైమ్ న్యూస్):** సింగరేణి అర్జీ.2 నుండి అర్జీ.3 ఏరియాకు బదిలీపై వెళుతున్న సీనియర్ సర్వే అధికారి పి. ఫణీంద్ర కు, తోటి ఏరియా అధికారులు శనివారం ఆత్మీయ సన్మానం చేశారు. సాయంత్రం ఏరియా జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏరియా అఫిషియేటింగ్ జనరల్ మేనేజర్ ఎం. రాముడు ముఖ్య అతిథిగా పాల్గొని, అర్జీ.3 ఏరియా ఓసీపీ.1 ప్రాజెక్ట్ కు బదిలీపై వెళుతున్న ఫణీంద్ర కు శాలువాతో ఆత్మీయంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బదిలీ అనేది ఉద్యోగి జీవితంలో సర్వసాధారణ మైన విషయమని, ఆర్జీ-2 ఏరియాలో ఫణీంద్ర ఎంతో సమర్ధ వంతంగా పని చేశారని, బదిలీపై వెళ్ళిన చోట కూడా ఇదే విధమైన పని విధానాన్ని అవలబించి మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ నరసింహారావు, డిజిఎం పర్సనల్ అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, ఏరియా సర్వే అధికారి బుక్య దేశాయ్, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, ఎం.వి.టి.సి మేనేజర్ మురళీకృష్ణ, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, జెఇ సివిల్ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ కోచింగ్



**యైటింక్లయిన్ కాలని. (ది క్రైమ్ న్యూస్):** సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో అన్ని సింగరేణి పాఠశాలల్లో 10వ తరగతి పూర్తిచేసుకున్న విద్యార్థులకు, ఉచితంగా పాలిటెక్నిక్ కోచింగ్ ఇవ్వనున్నట్లు ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ జి. శ్రీనివాస్, డిజిఎం (పర్సనల్), పాఠశాల కరెస్పాండెంట్ ఎస్.అనిల్ కుమార్ శనివారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య సూచనల మేరకు స్థానికంగా సింగరేణి ఉన్నత పాఠశాల, సెక్టార్ -3 లో ఏప్రిల్ 10 నుండి ఉచిత పాలీసెట్ శిక్షణ తరగతులు ప్రారంభిస్తున్నామని వారు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని 8వ కాలనీ, పరిసర ప్రాంతాల విద్యార్థులు వినియోగించు కోవాలని వారు కోరారు. పాలిటెక్నిక్ ద్వారా అపారమైన ఉద్యోగ అవకాశాలు ఉంటాయని, బి.టెక్ లో లేటరల్ ఎంట్రీ ద్వారా అవకాశం సులభం అవుతుందని వారు తెలిపారు. పూర్తి వివరాల కొరకు పాఠశాల హెడమాస్టర్ ను సంప్రదించాలని వారు ఆ ప్రకటనలో వివరించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి..!

- ఈ నెల 27 న వరంగల్లో కేసీఆర్ సభకు బీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావాలి



**కమాన్ పూర్, (ది క్రైమ్ న్యూస్), ఏప్రిల్ 5:** కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుక వెళ్లాలని బీఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, యూత్ మండల అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్ అన్నారు. కమాన్ పూర్ మండలంలోని సిద్దిపల్లె గ్రామంలో శనివారం బీఆర్ ఎస్ మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 27న వరంగల్లో జరిగే బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరయ్యే బహిరంగ సభకు కమాన్ పూర్ మండలంలో నుండి పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రుణమాఫీ అసంపూర్తిగా మిగిలిపోయిందని, రేషన్ కార్డుల జారిలో జాప్యం జరుగుతోందని, రైతు పెట్టుబడి సాయంలో కూడా జాప్యం చేస్తుందని పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచిన నేటికీ పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. ఈ సమావేశంలో మాజీ జడ్పిటీసీ మేకల సంపత్ యాదవ్, మాజీ సర్పంచ్ కొండా వెంకటేష్, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మి మల్లు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చిందం తిరుపతి, మాజీ ఉప సర్పంచ్లు జాబు సతీష్ , పోలుదాసరి సాయి కుమార్, నాయకులు నీలం శ్రీనివాస్, రాచకొండ రవి, రెడ్డి రాయనర్సు, దండే కిషన్, జాబు శ్రీనివాస్, బైరి అంజయ్య గౌడ్, దీకొండ కొమురయ్య, కొయ్యడ రవి, రాంపల్లి రవి, చినరాయుడు, తోట రాజ్ కుమార్, సాన సురేష్ కురుమ, తాటికొండ హరీష్, పెండ్లి నారాయణ, పల్లె నారాయణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ముత్తారంలోని పలు గ్రామాలలో సన్న బియ్యం పంపిణీ



**ముత్తారం.ఏప్రిల్.05.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని పలు గ్రామాలలోని రేషన్ షాపులలో కాంగ్రెస్ నాయకులు సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు.రాష్ట్రంలో ఉన్న నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం దేశంలోనే ఆదర్శమని ముత్తారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. దేశంలోనే ఇప్పటివరకు ఏ ప్రభుత్వం అమలు చేయని పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు యూత్ నాయకులు పాల్గొన్నారు.

# 25 మంది అనాధ పిల్లలు హైదరాబాదుకు అన్నదాశ్రమం తరలించిన

**శిశు సంక్షేమ శాఖ డి డబ్ల్యు ఓ వేణుగోపాల్.ఎఫ్ ఆర్ ఓ స్వర్ణలత**



**మంథని, (ది క్రైమ్ న్యూస్):** ఈ రోజు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష ఆదేశాల మేరకు, జిల్లా సంక్షేమ శాఖాధికారి వేణుగోపాల్ మరియు డిస్ట్రిక్ట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్. అన్నప్రాసన్న గారి ఆధ్వర్యంలో, జిల్లా లోని వినికిడి లోపం గల 25 మంది పిల్లలను హైదరాబాద్‌లోని అలిమికో కార్యాలయానికి తీసుకెళ్ళి, వారికి హియరింగ్ ఎయిడ్స్ మిషన్లు ఇప్పించడం జరుగుతుంది. ఇందులో సూపరింటెండెంట్ రాజయ్య, ఫీల్డ్ రెస్పాండ్ అధికారి స్వర్ణ లత,పెద్దపల్లి మెడికల్ ఆఫీసర్ రాకేష్, ఫార్మటిస్ట్స్ రాజేష్, ప్రసాద్, కమ్యూనిటీ ఎడ్యుకేటర్స్ శ్యామల మరియు రాజు పాల్గొన్నారు.

# పాజెక్ట్ అధికారికి ఐఎన్టియూసి నాయకుల సన్మానం



**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** సింగరేణి ఓసీపీ.1 నుండి ఓసీపీ.3 ప్రాజెక్ట్ అధికారిగా పదోన్నతిపై బదిలీ అయిన ఉదయ్ హరిజన్ ను శనివారం ఏరియా ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియూసి సభ్యులు శాలువాలతో స్వాగతించారు. సాయంత్రం ప్రాజెక్ట్ కు వచ్చిన ఆయనకు యూనియన్ సభ్యులు కలిసిన శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సభ్యులు ప్రాజెక్ట్ అధికారి ఉదయ్ హరిజన్ కు పరిచయమయ్యారు. ఈ సందర్భంగా యూనియన్ ఏరియా ఉపాధ్యాక్షులు బి. శంకర్ నాయక్ మాట్లాడుతూ..ఓసీపీ.3 ప్రాజెక్ట్ ను రానున్న కాలంలో మొదటి స్థానంలో నిలబెట్టేందు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని, అలాగే కార్మికవర్గ సమస్యల దృక్పథంతో, పరిష్కారం దిశగా సాగాలని ప్రాజెక్ట్ అధికారిని కోరారు. ఈ పరిచయ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎండి. అక్రమ్, ప్రాజెక్టు ఫిట్ కార్యదర్శి కొంగర రవీందర్, కేంద్ర కమిటీ నాయకులు కొత్త సత్యనారాయణరెడ్డి, వాసంశెట్టి మార్కండేయ, ఐరెడ్డి సంపత్ రెడ్డి, లింగమూర్తి, దశరథం గౌడ్, అవినాశ్, నవీన్ కుమార్, మల్లేశ్, సోమయాజులు, మల్లికార్జున్, కనకయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు వెడల్పులో అంబేద్కర్ విగ్రహం తొలగింపు ఉండదు

## - స్థానిక సంస్థల అదనప కలెక్టర్ రామగుండం ఇంచార్జి మున్సిపల్ కమిషనర్ జే.అరుణశ్రీ

**మంథని, (ది క్రైమ్ న్యూస్):** రామగుండం (గోదావరిఖని) రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహం తొలగింపు ఉండదని స్థానిక సంస్థల అదనప కలెక్టర్ రామగుండం ఇంచార్జి మున్సిపల్ కమిషనర్ జే.అరుణశ్రీ శనివారంఒకప్రకటనలో తెలిపారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గోదావరిఖని బస్టాండ్ చౌరస్తాలో రోడ్డు వెడల్పులో అంబేద్కర్ విగ్రహం తొలగిస్తారని కొందరు అపోహలు సృష్టిస్తున్నారని, ప్రజలు ఎవరు ఇటువంటి అపోహలను నమ్మ వద్దని, రోడ్డు వెడల్పులో విగ్రహాల తొలగింపు ఎట్టి పరిస్థితుల్లో ఉండదని, ప్రజలుఅనవసర ఆందోళనకు గురి కావద్దని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయం, పెద్దపల్లిచే జారీ చేయనైనది.



# నిరుపేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**• పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి**



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన 48 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ.18,28,000 విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తుందన్నారు.ఆర్థికంగా, వెనుకబడిన వర్గాలకు వైద్య చికిత్సల నిమిత్తం అత్యవసర సమయంలో ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. సీఎం ఆర్ఎఫ్ ద్వారా అనేక కుటుంబాలకు జీవనోపాధి లభిస్తుందన్నారు. ప్రజారోగ్యానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని అన్నారు.పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని,పెద్ద మొత్తంలో సీఎం ఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు.సంక్షేమ పథకాలు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుందని తెలిపారు. నియోజకవర్గంలో ప్రజలు ప్రమాదాల బారిన పడితే తమ దృష్టికి తీసుకురావాలని, గ్రామాలలో సీఎం ఆర్ఎఫ్ సద్వినియోగించే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజల సంక్షేమం కోసం పనిచేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్,మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,పెదగాని సోమయ్య,కందాడి అచ్చిరెడ్డి, మంగళపల్లి రామచంద్రయ్య,జినుగా సురేందర్ రెడ్డి, నర్కూటి గజానంద్,జలీల్, నాగిరెడ్డి,చిదిరాల రవి,యూత్ పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్, తాటికాయల రాణి, యశోద తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్, బిజెపిల విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

**• కరపత్రం ఆవిష్కరణ • బిళ్ళకంటి సూర్యం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ బయ్యారం మండల కార్యదర్శి**




**మహబూబాబాద్, ప్రతినిధి ఏప్రిల్ 5(ది క్రైమ్ న్యూస్):** ఆర్ఎస్ఎస్, బిజెపి విధానాలకు వ్యతిరేకంగా ఏప్రిల్ 8న అఖిలభారత నిరసన దినంలో భాగంగా సిపిఐ ఎంఎల్- మాస్ లైన్ కేంద్ర కమిటీ ముద్రించిన కరపత్రాలను ఈరోజు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ బయ్యారం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది అనంతరం ఈ కార్యక్రమం ఉద్దేశించి సిపిఐఎంఎల్ మాస్ లైన్ బయ్యారం మండల కార్యదర్శి బిల్ల కంటి సూర్యం మాట్లాడుతూ మన దేశంలో కార్మిక వర్గ భద్రత కోసం, మంచి వేతనం కోసం, ట్రేడ్ యూనియన్లు వారి హక్కుల కోసం ఉద్యమిస్తున్నారు మరోవైపు రైతాంగం యం ఎస్ పి కోసం గిట్టుబాటు ధర, చట్టపరమైన హామీ కోసం, రుణ రద్దు డిమాండ్లతో పోరాడుతున్నారు సమగ్ర వ్యవసాయ కార్మిక చట్టాల కోసం వ్యవసాయ కార్మికులు భూమిలేని పేదలు, పేద రైతులు పోరాడుతుంటే ఆదివాసీలు అటవీ హక్కుల చట్టం 2006 అమలు కోసం జల్ జంగల్ జమీన్ రక్షణ కోసం పోరాడుతున్నారని అన్నారు. సామాజిక వివక్షత అనిచివేతకు లోనైన వర్గాలు సమాజంలో సరైన గౌరవప్రదమైన స్థానం లేక విద్య ఉపాధి సామాజిక న్యాయం కోసం ఉద్యమిస్తున్నారని అన్నారు. యువత సురక్షితమైన ఉపాధి కోసం, విద్యార్థులు సార్వత్రిక ఉచిత లౌకిక శాస్త్రీయ విద్య కోసం మహిళలు భద్రత సమానత్వం కోసం అనేక ఆందోళన నిర్వహిస్తున్నారని ఆ క్రమంలోనే మైనారిటీలు ముఖ్యంగా ముస్లింలు జీవన భద్రత ఉపాధి కోసం అనేక ఉద్యమాలు నిర్వహిస్తున్నారని అన్నారు . వారి హక్కుల కోసం పోరాటాలు ఉధృతం చేయాలని అన్నారు అలానే సెప్టెంబర్ 2020లో మోడీ ప్రభుత్వం అప్పటికే ఉన్న 44 కార్మిక చట్టాలు రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు కొత్త కార్మిక చట్టాలను ప్రవేశపెట్టిందన్నారు. కొత్త కార్మిక చట్టాలతో కార్మికునికి కనీస వేతనం కోసం పోరాడే హక్కు లేకుండా పోతుందని ఒక సంఘాన్ని ఏర్పాటు చేసుకునే హక్కు కోల్పోతాడని ,తన హక్కు కోసం ఉద్యమించే హక్కును కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా నాలుగు కార్మిక కోడ్స్ లు తీసుకువచ్చి కార్మికులను కట్టు బానిసలుగా చేసే పరిస్థితి తీసుకొచ్చారని అన్నారు ,పని గంటలు పెంచే ఆలోచనతోనే ఈ కొత్త చట్టాలు తీసుకువచ్చి మరలా కార్మికుల్ని 12 గంటల పని దినాలు అమలు చేసే విధంగా కొత్త చట్టాలను కార్పొరేట్ శక్తులకోసం తీసుకు వస్తున్నారని అన్నారు, ఆనాడు దేశంలో రైతాంగ సమస్యల కోసం రైతులు ఆ నాడు నల్ల చట్టాలను రద్దు చేయడం కోసం ఢిల్లీ నడిబొడ్డున గర్జిస్తే నరేంద్ర మోడీ మోకరిల్లి ఆ చట్టాలను వెనక్కి తీసుకున్న స్థితి మనకు తెలుసునన్నారు. రాబోయే కాలంలో కార్మిక చట్టాల సవరణలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం పెద్ద ఎత్తున ఉద్యమాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ బిజెపిల ఫాసిస్టు విధానాల్ని వ్యతిరేకిస్తూ కార్మిక, రైతాంగ చట్టాలను రక్షణ కోసం ఏప్రిల్ 8న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కార్మికులకు రైతులకు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్- మాస్ లైన్ బయ్యారం మండల నాయకులు జక్కుల యాకయ్య బయ్యారం టౌన్ కమిటీ నాయకులు బత్తుల ధనంజయ గుర్రం పూర్ణ ,జల్లి వెంకన్న ఎస్కే జానీ, గండు గుట్టయ్య- భక్తుల కృష్ణ ప్రభాకర్ రెడ్డి- మేకపోతుల శ్రీను -నారాయణ రెడ్డి రాముడు -రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రౌడీషీటర్స్‌కి కౌన్సిలింగ్

**• చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు..**
**• మార్పు రాకపోతే కఠినంగా వ్యవహరిస్తాం పిడి యాక్ట్ అమలు చేస్తాం**
**• రౌడీ షీట్ ఉన్న ప్రతి ఒక్కరిపై ప్రత్యేకంగా నిఘా: పెద్దపల్లి డిసీపీ కరుణాకర్**



**మంథని, (ది క్రైమ్ న్యూస్):** ఏలాంటి నేరాలకు పాల్పడకుండా సత్ప్రవర్తన తో ఉంటే రౌడీ షీట్ ఎత్తివేస్తాం రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో రౌడీషీటర్ల ప్రవర్తన లో మార్పు కోసం రామగుండం పోలీస్ కమీషనర్ గారి ఆదేశాలు మేరకు కౌన్సిలింగ్ నిర్వహించారు. డిసీపీ గారు రౌడీషీటర్ల నేర చరిత్ర, వారిపై ఉన్న కేసుల వివరాలు , ప్రస్తుత జీవన విధానం, ఉద్యోగ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిసీపీ మాట్లాడుతూ.... ఈరోజు నుండి రౌడీ షీటర్స్ ఉన్న వారి పేర్లు గాని, మొహాలు గాని ఎలాంటి కేసులోనైనా, గ్రూపు తగాదాలలో ఐనా ఎవరి ప్రోద్బలంతో, ప్రభలంతోనైనా, ఎవరైనా ఫోన్లు లలో చెప్పడం వలన గాని నేరాలలో పాలుపంచుకోకూడదు ఈరోజు కౌన్సిలింగ్ హాజరైన వారిలో ఎవరైనా భవిష్యత్తులో నేరాలలో పాలుపంచుకుంటే చట్టం లో ఉన్న ఆక్ట్ ల ప్రకారం శాశ్వతంగా జైలు జీవితం గడప వలసి వస్తుందని డిసిపి హెచ్చరించారు. కౌన్సెలింగ్ నిర్వహించడానికి ప్రధాన కారణం మీ నేర ప్రవృత్తిని విడిచి కుటుంబ సభ్యులతో కలిసి మంచి జీవన ఉపాధి ఏర్పరచుకొని సత్ప్రవర్తనడం మెలగాలని అన్నారు. చెడు బుద్ధితో కొంతమంది చెప్పిన మాటలు విని,నమ్మి చట్ట వ్యతిరేకమైన కార్యకాలపాలు పాల్పడితే.... జైలు పాలు అవడం తప్పదు. బిర్యాని ప్యాకెట్లు, మందు, కొంత డబ్బు లభిస్తుందేమో కానీ అది శాశ్వతమైనది కాదు. రౌడీ షీటర్ల పై ప్రత్యేకంగా ఉంటుందని ప్రతిరోజు పోలీస్ స్టేషన్ పిలిపించవచ్చు, రాత్రి, పగలు సమయంలో మీ ఇండ్లను సందర్శించి మిమ్మల్ని చెక్ చేయడం జరుగుతుందన్నారు. మీపై ఒక ప్రత్యేక టీం చేత నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుంది మిమ్మల్ని గమనిస్తూ ఉంటాం అన్నారు. మిమ్మల్ని ఎవరైనా ప్రలోభ పెట్టిన మీకేం కాకుండా మేము చూసుకుంటామని ధైర్యం చెప్పిన ఎలాంటి నేరాలు పాల్పడకూడదు. గతంలో నేరాలకు పాల్పడిన వారు.. నేర ప్రవృత్తిని వీడి సమాజంలో మంచి నడవడికతో కొనసాగాలని, నేరస్తుల తొందరపాటులో నేరాలు చేసినా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం మరియు శాస్త్రీయ దర్యాప్తు పద్ధతులలో ఇన్వెస్టిగేషన్ జరుగుతుంది కావున “నేరస్థులు ఎవరూ చట్టం నుంచి తప్పించుకోవడం అసాధ్యం” అని ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. ఏ నేరం చేసినా పోలీసులు గుర్తిస్తారు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని చెప్పారు. నేరం చేసే ముందు, మీరు రౌడీ షీటర్ అని మీ ప్రతీ ఒక్కరిపై ప్రత్యేక బృందాల ద్వారా ప్రత్యేక నిఘా ఉంటుందని, చట్ట వ్యతిరేక పనులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. లా అండ్ ఆర్డర్ సమస్య కలిగించిన, ప్రజలను భయపెట్టడం, ఆస్తుల ధ్వంసం వంటి చట్ట విరుద్ధ పనులకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. హత్య నేరాలకు పాల్పడిన కేసులలో నిందితులకు జీవిత ఖైదు పడే విధంగా కృషి చేయాలని అధికారులు ఆదేశించారు. కొంతమంది తమ ఫ్రెండ్స్ ను కొట్టారని, కొంతమంది మెప్పు కోసం, డబ్బుల కోసం జల్సాలకి, మత్తు పదార్థాలకు అలవాటు పడి గొడవలకు, నేరాలకు పాల్పడుతున్నారు, చట్టాన్ని చేతులకు తీసుకొంటున్నారు అది చట్టరీత్యా నేరం స్నేహితులు, ఇతరుల కోసం చట్ట వ్యతిరేకమైన కార్యాకలపాలకు పాల్పడి కేసులు నమోదు అయి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు. ఏదైనా సమస్య ఉన్న, అపాయం ఉన్న, ఎవరైనా దాడులకు పాల్పడిన, ఇబ్బంది కి గురి చేసిన పోలీస్ వారిని సంప్రదించాలని, డయాల్ 100 కి కాల్ చేయాలని సూచించారు. వెంటనే పోలీస్ స్పందిస్తారు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గంజాయి నిర్మూలన లక్ష్యంగా స్పష్టమైన ఆదేశాలు జారి చేయడం జరిగింది దానికి అనుగుణంగా గంజాయి నిర్ములనపై పై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని కొంతమంది రౌడీషీటర్లు నేర ప్రవృత్తి కలిగిన నేరస్తులు గంజాయి సరఫరా చేసే విషయంలో అమ్మే విషయంలో పాల్గొంటున్నారని సమాచారం ఉంది అలాగే గాంజాని కొంతమందికి అలవాటు చేయించి వారి ద్వారా నేరాలు చేపిస్తున్నారని సమాచారం ఉంది నేర ప్రవృత్తి కలిగిన రౌడీ షీటర్ లైన ఎవరైనా ఇలాంటి కార్యక్రమాలు పాల్పడినట్లు అయితే వారి పైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించినారు పిడి యాక్ట్ అమలు చేస్తమన్నారు. ఈరోజు నుండి రౌడీ షీటర్స్ ఉన్న వారు ఎలాంటి నేరాలకు పాల్పడిన చట్టపరమైన చర్యలతో పాటు పిడి యాక్ట్ అమలు చేస్తామని తెలిపారు. కొంతమంది ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించే సమయంలో రాళ్లు, చెప్పులు విసరడం, కర్రలతో కొట్టడం చేస్తున్నారు. ప్రతిదీ రికార్డు చేయడం జరుగుతుంది దాని ప్రకారం చేసిన చర్యకు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది చట్టం నుండి తప్పించుకోవడం ఉండదు. రౌడీ షీటర్ ఉన్న వ్యక్తులు చేసే పనుల వల్ల సమాజంలో వారి కుటుంబ సభ్యులు అయినా భార్య పిల్లలు తల్లిదండ్రులు అన్నతమ్ములు అక్క చెల్లెలు ఇతర బంధువులు ఇబ్బంది పడే సందర్భాలు చాలా ఉన్నాయి కాబట్టి రౌడీషీట్ ఉన్న ప్రతి వ్యక్తి తన ప్రవర్తన మార్చుకొని సమాజంలో సక్రమాణం మార్గంలో నడవాలని సూచించనైనది. రౌడీ షీటర్ యొక్క పిల్లలు చదువుకున్న సందర్భంలో కానీ చదువుకొని ఉన్నత స్థానంలో ఇతర దేశాల్లో ఉన్నప్పుడు వారి పైన రౌడీషీట్ ఉన్నట్టయితే కనీసం వారి పిల్లలను కూడా చూడ్డానికి వెళ్లే అవకాశం ఉండదు . ఇది రౌడీషీటర్ ఉన్న ప్రతి వ్యక్తి గమనించాలని సూచించనైనది. నేరప్రవృత్తిని మార్చుకోవడానికి ఒక అవకాశం ఇస్తున్నామని, ఒకవేళ మారకపోతే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని హెచ్చరించారు. గత పది సంవత్సరాల నుండి ఎలాంటి నేరాలకు పాల్పడకుండా మంచి సత్ప్రవర్తన కలిగి ఉండి పూర్తిగా మారితే రౌడీ షీట్ తొలగించేందుకు కూడా అవకాశం ఉందని డిసీపీ అన్నారు. ఈ సందర్భంగా చాలా కాలం నుండి రౌడీషీటు ఓపెన్ అయి ఉండి గత పది సంవత్సరాల నుండి ఎలాంటి నేరాల్లో పాల్గొన కుండా సత్ప్రవర్తన కలిగి ఉన్న వ్యక్తులను గుర్తించి వారి యొక్క రౌడీషీట్లను తీసేసే ప్రయత్నం చేస్తామని తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి మడత రమేష్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి రవీందర్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క హిందువుకు జై శ్రీరామ్ అనే హక్కు ఉంది

## - బీజేపీ పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్



**ధర్మపురి, ఏప్రిల్ 5, (ది క్రైమ్ న్యూస్):** ప్రతి ఒక్క హిందువుకు జై శ్రీరామ్ అనే హక్కు ఉందని అది హిందువులు గా పుట్టిన మాకు మీరు చెప్పాల్సిన పనిలేదని ధర్మపురి బీజేపీ పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్ అన్నారు. శుక్రవారం ధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఏదైతే ఉచిత సన్న బియ్యం పంపిణీ ప్రారంభోత్సవంలో దేశ ప్రధాని మోడీని ఏక వచనంతో మోడీ పెట్టవయ్యా, పంపవయ్య అనే ఏక వచనంతో అనుచితంగా మాట్లాడడం జరిగిందని, అలాగే భారతీయ జనతా పార్టీకి పేదవారి విషయంలో కానీ అభివృద్ధి చేయని పేద ప్రజల పక్షాణ బిజెపి లేదు అని, బిజెపి వారి నినాదం జై శ్రీరామ్ అని జై శ్రీరామ్ తప్ప వారికి ఏది లేదు అని హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడడం జరిగిందని అన్నారు. దీనికిగాను భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గాజు భాస్కర్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధర్మపురి శాసనసభ్యులు అయిన మీరు ఒక ప్రభుత్వ వీప్ హెూదాలో ఉండి భారత ప్రధాన మంత్రి ని ఆల ఏక వచనంతో మాట్లాడడం సరికాదని బాస్కర్ కోరారు. అలాగే జైశ్రీరామ్ అనే పదం ఎవరైనా అనవచ్చు భారతదేశంలో పుట్టిన ప్రతి ఒక్క హిందువు జైశ్రీరామ్ అనే హక్కు ఉంటుందని ఈ సందర్భంగా అధ్యక్షుడు గాజు బాస్కర్ గుర్తు చేశారు. భారతీయ జనతా పార్టీ అయోధ్య రామ మందిరం నిర్మాణానికి కంకణం కట్టుకొని రామ యాత్ర చేసి అయోధ్య రామ మందిరం నిర్మాణం అయ్యేదాకా పోరాటం చేసింది మా బిజెపి పార్టీ నాయకులేనని అది మీరు తెలుసుకోవాలని అన్నారు. అయోధ్యలో రామ మందిరం నిర్మాణానికి వ్యతిరేకంగా మీరు లాయర్లను పెట్టి వ్యతిరేకించి వాదించారు. రాముడే లేడు అని రామసేతుకు వ్యతిరేకంగా వాదించారు. మీరు ఒక్కసారి అనండి జైశ్రీరామ్ అని ఎందుకు అనలేకపోతున్నారు. అది ఏ ఒక్క పార్టీకి సంబంధం ఉన్న పదం కాదని ప్రతి ఒక్క పార్టీ అనవచ్చు జై శ్రీరామ్ అని పేర్కొన్నారు. ఈ దేశంలో పుట్టిన వారందరూ అనవచ్చు ముందు మీరు మీ ఆరు గ్యారంటీ లు ఎలా అమలు చేయాలో ఆలోచించండని కాంగ్రెస్ ప్రభుత్వంను బాస్కర్ ప్రశ్నించారు. తెలంగాణలో ఎక్కడికి వెళ్ళిన ప్రజల నుండి వ్యతిరేకత వస్తుందని ఇలా మా పార్టీపై బురద చల్లడం కరెక్ట్ కాదని బాస్కర్ పేర్కొన్నారు. మీ కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ హిందూ వ్యతిరేకి పార్టీ అని మొన్నటికి మొన్న మీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖార్గే కుంభమేళకు పోతే పేదరికం పోతద అని ఒక సందర్భంలో అన్నాడు కానీ అదే మీ జాతీయ అధ్యక్షుడు అన్య మతస్తుల పండుగకు వెళ్లాడు మరి మేము అడగవచ్చా అన్యమతస్తుల పండగకు వెళ్తే పేదరికం పోతదా అని దానికి మీ సమాధానం ఏంటి. మీరు మాట్లాడే పద్ధతిలో మేము కూడా మాట్లాడవచ్చు కానీ మా పార్టీ ఒక సిద్ధాంతం గల పార్టీ సంస్కృతి సాంప్రదాయాలను పాటించే పార్టీ అందుకే మేము మాట్లాడలేక పోతున్నాం అది మీరు గుర్తించాలి. పట్టణ ప్రాంతాలు కానీ గ్రామీణ ప్రాంతాలలో కానీ ప్రతి ఒక్క అభివృద్ధిలో కేంద్రం వాటా వస్తుంది, రోడ్లు కానివ్వండి మురికి కాలువలు కానివ్వండి, లైటింగ్స్ కానివ్వండి, మరుగుదొడ్లు కానివ్వండి, స్మశాన వాటిక కానివ్వండి, డంప్ యార్డు కానివ్వండి, ఇలా ప్రతి దాంట్లో పట్టణ అభివృద్ధిలో గ్రామీణ అభివృద్ధిలో కేంద్రం వాటా తప్పక ఉంటుందని దాన్ని కాంగ్రెస్ నాయకులు గుర్తు చేసుకోవాలని కోరారు. కేంద్రం సహాయ సహకారాలు ఉన్నాయి కాబట్టే కరోనా సమయం నుంచి ఇప్పటివరకు ఉచిత రేషన్ బియ్యం, కేంద్ర ప్రభుత్వం ఉచిత కరోనా వ్యాక్సిన్ ఇలా ఎన్నో కార్యక్రమాల్లో భాగస్వామ్యం ఉందని గుర్తుచేశారు. నిరంతర రేషన్ బియ్యం, కిసాన్ సమ్మన్, కనీస మద్దతు ధర దేశవ్యాప్తంగా అన్ని పంటలకి, గ్రామ గ్రామాలకు పంచాయతీ లకి నిరంతర నిధులు, రాష్ట్ర ప్రభుత్వాలకు దీటుగా ఇంటింటికి మరుగు దొడ్లు, పేద వారికోసం ఉపాధి పథకం, పేదల ఆరోగ్యం కోసం ఆయుష్మాన్ భారత్, పేదలకి ఇంటింట గృహ జ్యోతి, ఎల్పీజి పథకం, మహిళలకి సూక్ష్మ రుణాలు, అంగన్వాడీ సేవల విస్తరణ, పోషకాహార లోపం తీర్చడానికి ప్రత్యేక నిధులు, రక్షణ రంగం లో ఊహించని అభివృద్ధి, పారిశ్రామిక రంగ అభివృద్ధి ద్వారా ఉపాధి కల్పన, ఆహార పదార్థాల ధరల నియంత్రణ, ఎరువుల పై 50 శాతం పైగా సబ్సిడీ,100 ల సంఖ్యలో కొత్త వైద్య శాలలు, పేదల కోసం లక్షల ఇళ్లు ప్రధాన ఆవాస యోజన పథకం ద్వారా ప్రధాని జన ఔషధీ ద్వారా పేదలకి తకువ ధరలో మందులు ఇలా చెప్పాలంటే ఇంకా చాలా రకాలుగా పేదవారికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్నవని పట్టణాధ్యక్షుడు బాస్కర్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఇన్ని మాటలు అనే ముందు ఒక్కసారి ఆలోచించి విమర్శించాలని లక్ష్మణ్ కుమార్ కి ఈ సందర్భంగా బాస్కర్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గాజుభాస్కర్, జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, కో కన్వీనర్ బండారి లక్ష్మణ్, సీనియర్ నాయకులు నలమాసు వైకుంఠం, పిల్లర్ల సురేందర్, తిరుమందాస్ సత్యనారాయణ, దివిటీ శ్రీధర్, మండలాజి సూరజ్, వెలగందుల ప్రణీత్, అప్ప మల్లేష్, అయ్యోరి మల్లేష్, శివ సాయి, భూమకంటి రాకేష్, కాసెట్టి హరీష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలులో భాగంగా

# నేడు శ్రీరామ కళ్యాణ మహోత్సవం..

**శామీర్ పేట, ఏప్రిల్ 05 (ది క్రైమ్ న్యూస్) :** శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలులో భాగంగా నేడు శ్రీరామ కళ్యాణ మహోత్సవం కనులు విందుగా కొనసాగించాలని శనివారం తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవరయాంజాల్ శ్రీ సీతారామ స్వామి దేవస్థానం లో చైర్మన్ పేండం లక్ష్మి నారాయణ (నానీ) ధర్మకర్తలు ఎల్లెంకి భారతి, నాని గళ్ళ హరి గోపాల్, వలందాసు మురళి గౌడ్, గుడిసెని హరికృష్ణ, భీమిడి సంజీవరెడ్డి (కొండల్ రెడ్డి), తూంకుంట జగదీష్ గౌడ్, దేవస్థానం అర్చకులు ఎక్స్ అఫీషియో మెంబర్ కందాళ సీతారామచార్యులు ఆధ్వర్యంలో ఈ నెల 2 వ తేదీ నుంచి శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలు ప్రారంభమైన నేపథ్యంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం హెూమం, ధ్వజాభివాసము,ప్రాణ ప్రతిష్ట, ధ్వజారోహణము, బలిహరణము కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ పేండం లక్ష్మి నారాయణ (నానీ) ధర్మకర్తలు మాట్లాడుతూ శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలు 2 వ తేదీ నుంచి ప్రారంభమయ్యాయని రోజు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ శనివారం రాత్రి భేరి పూజా, దేవతాహ్వానము,అశ్వసేవ (ఎదురు కోళ్ళు) కార్యక్రమాలు నిర్వహించి,రేపు తేదీ: 06/04/2025 ఆదివారం రోజు స్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవం మధ్యాహ్నం 12:00 గంటలకు వైభవంగా నిర్వహించడం జరుగుతుందని, కళ్యాణ మహోత్సవానికి అన్ని ఏర్పాట్లను చేయడం జరిగిందని, ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి కల్యాణాన్ని వీక్షించి, స్వామి వారిని దర్శించుకొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించి,స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరినారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ (ఆర్ టీ ఏ) మెంబర్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి, శ్రీ సీతారామ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ దాసరి గోపాల్ రెడ్డి,మాజీ ధర్మకర్త పట్నం నర్సింహారెడ్డి, రెడ్డి సంఘం అధ్యక్షులు కట్ట శశిధర్ రెడ్డి, స్థానికులు పేండం యాదగిరి, రంగప్పగారి గోపి,





పనగట్ల శ్రీనివాస్ రెడ్డి, భీమిడి బాల్ రెడ్డి, గుడిసేని సాయి కృష్ణ,వజ్జల శేశాంత్, కట్ట శ్రీకాంత్ రెడ్డి, మిర్యాలకర్ కిషోర్, పేండం సాయి మనీష్, భక్తులు పాల్గొన్నారు.

# రాజకీయ సామాజిక రంగాల్లో

## అజాతశత్రువుగా జగ్జీవన్ రామ్ వెలుగొందారు

### - బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెంలో బిజెపి మండలాధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వర చారి ఆధ్వర్యంలో దివంగత మాజీ ఉప రాష్ట్రపతి బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణా రెడ్డి హజరై జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం కృష్ణా రెడ్డి మాట్లాడుతూ.....అణగారిన ప్రజల శ్రేయస్సుకై తన జీవితాన్ని అంకితం చేసి రాజకీయ సామాజిక రంగాలలో అజాతశత్రువుగా వెలుగొందిన జాతీయ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు,సామాజిక న్యాయ పోరాట యోధుడు, నిజమైన ప్రజాస్వామ్యవాది బాబుజీగా ప్రఖ్యాతిగాంచిన జగ్జీవన్ రామ్ అంటరానివారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప మహనీయుడని దళితులకు ఓటు హక్కు కోసం ముందుండి పోరాడిన మహానేతని కొనియాడారు.దళిత హక్కుల కోసమే కాకుండా మానవతా కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొంటూ తాను పాల్గొనడమే కాక అందరినీ చైతన్యపరిచే వారన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ అభిప్రాయాలతో జగ్జీవన్ రామ్ ఏకీభవించి అంటరానితనాన్ని నిర్మూలించడానికి గాంధీ చేసిన ప్రయత్నాల్లో జగ్జీవన్ రామ్ చురుగ్గా పాల్గొన్నారనీ పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో సత్యాగ్రహం, శాసనోల్లంఘన ఉద్యమం, క్విట్ ఇండియా వంటి ఉద్యమాల్లో పాల్గొని బాబూజీ అని పిలిపించుకున్న జగ్జీవన్ రామ్ నడిచిన బాట అనుసరించిన ఆదర్శాలు చూపిన సంస్కరణ మార్గాలనూ గుర్తుచేసుకుంటూ ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు.

# ప్రతి పేదవాడి కడుపు నింపడమే ప్రభుత్వ ధ్యేయం

- ఒక వ్యక్తికి 6 కిలోల సన్న బియ్యం సరఫరా
- రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం
- రామయ్య పల్లె కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సన్న బియ్యం పంపిణీ
- తాజా మాజీ ఎంపిపి ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఏప్రిల్ 05:** పేదలకు సంక్షేమ పథకాలు సంపూర్ణంగా అందేలా ప్రతి పేదవాడి కడుపు నింపడమే ప్రభుత్వ ధ్యేయం మని తాజా మాజీ ఎంపిపి ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం అందివ్వడాన్ని హర్షిస్తూ రామగిరి మండలం బుధవారం పేట గ్రామంలో కాంగ్రెస్ శ్రేణులు రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ముందుగా రేషన్ షాప్ లో రేషన్ బియ్యం పథకాన్ని ప్రారంభించి రేషన్ కార్డుదారులకు బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పేద ప్రజల గురించి ఆలోచన చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. గతంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి పనిచేసిన శ్రీధర్ బాబు పేదలకు రేషన్ ద్వారా 9 రకాల నిత్యవసర సరుకులను అందజేయడం జరిగిందని గుర్తు చేశారు. గ్రామంలోని ప్రతి ఒక్క రేషన్ కార్డుదారునికి సన్నబియ్యం అందుతుందని అది తమ బాధ్యత అని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరుకులను అందివ్వడానికి కార్యచరణ రూపొందిస్తుందని త్వరలోనే అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుద్ధార్తి బుచ్చయ్య, దేవునూరి రజిత శ్రీనివాస్, మొగిలి నరేష్,గ్రామ శాఖ అధ్యక్షులు బావు రాయమల్లు, డీలర్ కన్నూరి మల్లేష్, దేవునూరి రాజేష్, బావు కత్తెరసాల, కన్నూరి రాజేశం, పెండ్రు కమలాకర్ రెడ్డి, బావు పెద్ద కత్తెరసాల, పెండ్రు మనమ్మ, ఆరెల్లి శ్రీనివాస్, కన్నూరి శ్రావణ్, లింగన్నపేట శ్రీనివాస్, కన్నూరి వివేక్,బెజ్జల సంజీవ్,జిల్లాల గట్టయ్య,కన్నూరి గట్టయ్య, జలంపల్లి రాయమల్లు,కన్నూరి కొమురయ్య, కన్నూరి పోచారం, తార, లక్ష్మి, గట్టుమల్లు, తదితరులు పాల్గొన్నారు.



## మానకొండూర్ కిసాన్ సెల్ అధ్యక్షుడిగా బుర్ర శ్రీకాంత్ గౌడ్



**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీలోని నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మానకొండూర్ మండల కిసాన్ సెల్ అధ్యక్షుడిగా మద్దికుంటకు చెందిన బుర్ర శ్రీకాంత్ గౌడ్ ను నియమిస్తూ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పురం రాజేశం, ఉపాధ్యక్షులు ధ్వావ శ్రీనివాస్ రెడ్డి శ్రీకాంత్ గౌడ్ కు శనివారం నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి శ్రీకాంత్ ను అభినందిస్తూ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బుర్ర శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ....మండలంలో పార్టీ బలోపేతానికి తన శాయశక్తులా కృషి చేస్తానని తెలుపుతూ తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు, జిల్లా అధ్యక్షులు పురం రాజేశం, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారికి, ఎఎంసి చైర్మన్ మద్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి లకు మండల నాయకులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తపస్ జిల్లా అధ్యక్షులు జంజిరాల నాగరాజు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, సంఘసంస్కర్త, రక్షణ మంత్రిగా, వ్యవసాయ మంత్రిగా, కార్మిక శాఖ మంత్రిగా వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మేరుగు రమేష్, ఆకోజు అరుణ్ కుమార్, దంతాలపల్లి మండల ప్రధాన కార్యదర్శి అమరగొండ మహేందర్, పెద్దవంగర మండల ప్రధాన కార్యదర్శి కోడూరు మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యాయులు చెన్నోజు కళ్యాణ్, రంజిత్ కుమార్ మొదలగు వారు పాల్గొన్నారు.

## గుడుంబా తయారు చేస్తే కఠిన చర్యలు తప్పవు



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** గుడుంబా తయారుచేసినా, రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవని ఏఈఎస్, తొర్రూరు ఎక్సైజ్ ఇన్చార్జి రాజేశుని ప్రవీణ్ అన్నారు. శనివారం తొర్రూరు డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఎక్సైజ్ సిబ్బంది దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 7 కేసులు నమోదు చేసి 9 మందిని అరెస్టు చేశారు. 42 లీటర్ల నాటు సారా, 5 ద్విచక్ర వాహనాలు, 3 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏఈఎస్ ప్రవీణ్ మాట్లాడుతూ సారా తయారీకి వినియోగించే బెల్లం, ఇతర ముడి పదార్థాల క్రయవిక్రయాలు, రవాణా జరగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గుడుంబా కేసుల్లో పట్టుబడితే పీడీ యాక్టు నమోదు చేస్తామని, సంక్షేమ పథకాలు రాకుండా చేస్తామని, జరిమానాతో పాటు జైలు శిక్ష విధిస్తామని తెలిపారు. గుడుంబా ఆనవాళ్లు లేకుండా చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని, గుడుంబా నిర్మూలనకు ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సైలు ఎం.రవళి రెడ్డి, ఎన్. శంకర్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన పీఓ కు ఏఐటీయూసీ నాయకుల సన్మానం



**యైటింక్లయిన్ కాలని. (ది క్రైమ్ న్యూస్):** ఓసీపీ.1 ప్రాజెక్ట్ నుండి ఓసీపీ.3 ప్రాజెక్ట్ కు పదోన్నతితో బదిలీపై వచ్చిన ప్రాజెక్ట్ అధికారి ఉదయ్ హరిజన్ ను ఏరియా ఎఐటీయూసి నాయకులు శనివారం శాలువాతో సన్మానించి స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం ప్రాజెక్ట్కు వచ్చిన ఆయనను కలిసిన యూనియన్ సభ్యులు శాలువా కప్పి, స్వాగతం పలికారు. అనంతరం ఏరియా, పిట్ కమిటీ నాయకులు ప్రాజెక్ట్ అధికారికి పరిచయం అయ్యారు. ఈ పరిచయ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎల్. ప్రకాష్, కె. రాజారత్నం, బి. అన్నా రావు, జి. సాంబశివరావు, ఎ. రవి కుమార్, వెంకటేశ్వర్లు, మహేందర్, సదయ్య,శ్రీనివాస్,రవీందర్,రమేష్,ఇమ్రాన్,వెంకటేష్,కుమారస్వామి,సాంబాశివ రావు,శాంసన్, పాషా, వేణు, పోచన్న, గట్టయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పరామర్శ



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఏప్రిల్ 05:** రామగిరి మండలం బేగంపేట టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కల్వల శంకర్ ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడటంతో శనివారం స్థానిక బేగంపేట్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయనను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్తే చంద్రమౌళి, దాసరి శివ, అనవేన రాయమల్లు, అంకతి రాజేందర్, నేదురు సురేష్, ఊదరి రవీందర్, ఇల్లందుల సంజీవ్, అంకతి కుమార్, బర్పటి కొమరయ్య, బొంతల రవి, తాళ్లపల్లి రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర



**ధర్మపురి, ఏప్రిల్ 5, (ది క్రైమ్ న్యూస్):** సమాజంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని ధర్మపురి మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ధర్మపురి ఉపాధ్యాయులు గుండి శంకర్ పదవి విరమణ సన్మాన మహోత్సవానికి హాజరైన వక్తలు అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థుల మేధాశక్తినిపెంచే ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలన్నారు. గుండి శంకర్ సేవలను తోటి ఉపాధ్యాయులు కొనియాడారు. శంకర్ ను శాలువా, పూలమా లతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొలిచాల శ్రీనివాస్, డి సి ఎం ఎస్ చైర్మన్ ఎల్లలా శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సంఘనబట్ల దినేష్, సంఘ నర్సింహులు, సీనియర్ పాత్రికేయులు జే. సురేందర్, ఉపాధ్యాయ సంఘ నాయకులు ఆనందరావు, యాళ్ళ అమరనాథ్ రెడ్డి, రఘు శంకర్ రెడ్డి, సుధా రాజేందర్, నారాయణ రెడ్డి, రామ్ రెడ్డి,గాదె శ్రీనివాస్, దహేగం గణేష్ విద్యాధికారులు సీత లక్ష్మీ , భీమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ అందరికీ ఆదర్శవంతుడు

- బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించినా బిజెపి పార్టీ
- సింగరేణి యాజమాన్యం బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి
- జిల్లా మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు మొలుమూరి శ్రీనివాస్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఏప్రిల్ 05:** నేటి రాజకీయాల్లో బాబు జగ్జీవన్ రామ్ అందరికీ ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాడని జగ్జీవన్ రామ్ లేని లోటు భారత రాజకీయాల్లో కొట్టొచ్చినట్టు కనపడుతోందని జిల్లా మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు మొలుమూరి శ్రీనివాస్ అన్నారు. శనివారం సెంటనరీ కాలనీ పట్టణంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.రామగిరి మండలం సెంటనరీ కాలనీ బాబు జగజీవన్ రామ్,117 వ జయంతి సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు మాజీ ఉప ప్రధాని 50 సంవత్సరాలు పార్లమెంట్ సభ్యునిగా 30 సంవత్సరాలు కేంద్రమంత్రిగా 5,6, శాఖలు పనిచేసిన పేద ప్రజల అభ్యుదయ కోసం దళితుల అభివృద్ధి కోసం పనిచేసిన నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ ఉప ప్రధానిగా బలహీన వర్గాల అభివృద్ధి కోసం కష్టపడ్డ వ్యక్తి అని అన్నారు. సింగరేణి యాజమాన్యం సెంటనరీ కాలనీ లో విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు మొలుమూరి శ్రీనివాస్ విజ్ఞప్తి చేస్తున్నాం మని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు మొలుమూరి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్, బిజెపి నాయకులు ఇరుగారాల సంపత్, ఆసం సతీష్ , ప్రభాకర్, ప్రశాంత్, రాజశేఖర్, రోహిత్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పథకం ప్రారంభించిన విప్ ఆడ్లూరి

- ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం
- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**ధర్మారం, ఏప్రిల్ 5 (ది క్రైమ్ న్యూస్ ):** సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా ధర్మారం మండలంలో పర్యటించిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని ధర్మారం, పత్తిపాక, నర్సింగాపూర్ గ్రామాలలో రేషన్ కార్డుల లబ్ధిదారులకు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అధికారులతో కలిసి సన్న బియ్యం పథకం ద్వారా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సన్నబియ్యం తినాలన్న ఉద్దేశంతోనే సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం చేపట్టడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు ఇచ్చిన హామీలలో ప్రతి ఒక్క పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని అన్నారు.కొంత ఆలస్యం జరుగుతుందన్న మాట వాస్తవమే కానీ తప్పకుండా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు.పత్తిపాకలో ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహం వద్ద హైమాస్ లైట్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.మండలంలోని భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వ భూమి త్వరలో పంపిణీ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రూప్ల నాయక్, తహసిల్దార్ ఎండి వకీల్, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ వరలక్ష్మి, మాజీ ఏఎంసీ చైర్మన్ కొత్త నరసింహులు,మాజీ ఎంపీపీ కొడారి అంజయ్య, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# పేదలకు సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకం

- ఆధునిక సాంకేతికతతో లాభసాటి సాగు పై రైతులకు శిక్షణ
- 200 కోట్లతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం
- రాజీవ్ యువ వికాసం ద్వారా స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు
- శివ కిరణ్ గార్డెన్స్‌లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు







**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఏప్రిల్ 05:** రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం సన్న బియ్యం పంపిణీ చేయడం చారిత్రాత్మకం అని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు డి.శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు డి.శ్రీధర్ బాబు, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి మంథని పట్టణంలోని శివ కిరణ్ గార్డెన్స్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూలి నిరు పేదలకు సన్నబియ్యం పంపిణీ చేయాలని చొరవ తీసుకున్న దేశంలోనే మొదటి రాష్ట్రం మన తెలంగాణ మాత్రమేనని తెలిపారు. ఉగాది నాడు సీఎం చేతుల మీదుగా పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. తెల్ల రేషన్ కార్డు దారులకు అందరికీ ఇచ్చిన హామీ నిలబెట్టుకునే దిశగా పేదలకు సన్న బియ్యం సరఫరా ప్రారంభించామని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను బాగు చేస్తూ ఒక్కొక్కొటిగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణం కల్పించామని, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.దేశంలో మరే రాష్ట్రంలోనూ పేదలకు సన్న బియ్యం సరఫరా వంటి పథకాలు ప్రారంభించ లేదని అన్నారు. ఆదనపు కలెక్టర్, ఎమ్మెల్యేలు, మంత్రులు తినే సన్న రకం బియ్యం నేడు పేదలందరికీ అందుతుందని మంత్రి సంతోషం వ్యక్తం చేశారు.సన్న బియ్యం పంపిణీ లో ఎటువంటి పొరపాటు జరగడానికి వీలు లేదని, ప్రతి ఒక్క లబ్దిదారుడికి 6 కిలోల సన్న బియ్యం సరఫరాకు రేషన్ డీలర్లు కృషి చేయాలని అన్నారు. రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని, 15 రోజులలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపడతామని మంత్రి తెలిపారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 200 కోట్లతో ఇండియా గురుకులాల నిర్మాణం చేపట్టామని అన్నారు.సోమనపల్లి వద్ద 200 కోట్లతో చేపట్టిన యంగ్ ఇండియా గురుకుల పాఠశాల పనులు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో రైతులు తాళ్ళ కట్టింగ్ తో ఇబ్బందులు పడితే మన ప్రజా ప్రభుత్వం కట్టింగ్ కు స్వస్తి పలికి చెన్నారకం వడ్లకు క్వింటాళ్ల 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు.25 లక్షల 65 వేల మంది రైతులకు 20 వేల 681 కోట్ల రూపాయల 2 లక్షల వరకు రుణమాఫీ పూర్తి చేసామని అన్నారు. వానాకాలం పంటలో సన్న రకం పండించిన ధాన్యానికి 1800 కోట్ల బోనస్ అందించామని అన్నారు. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ లాభసాటి వ్యవసాయం ఎలా చేయాలి అనే అంశం పై రైతులకు శిక్షణ అందించే కార్యక్రమాన్ని చేపడతామని అన్నారు.నిరుద్యోగ యువతీ యువకులకు కోసం జాబ్ మేళా నిర్వహించామని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున సబ్సిడీ విడుదల చేస్తుందని, 50 వేల నుంచి 4 లక్షల వరకు సబ్సిడీ పై యూనిట్ల పంపిణీ చేస్తున్నామని అన్నారు. మహిళలకు ప్రత్యేకంగా ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ పథకాలు సదుపాయాలను ఉపయోగించుకొని ప్రజల జీవన ప్రమాణాలు పెంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల అధికారి, పౌర సరఫరాల డిఎం, మండల ప్రత్యేక అధికారి, డిఆర్డీఓ, పరిశ్రమల శాఖ జిఎం, మంథని డివిజన్ మండలాల తహసీల్దార్లు, ఎంపిడివోలు. కె డి సి చైర్మన్ కొత్త శ్రీనివాస్.ఆర్టీ ఏ మెంబర్ మంథని సురేష్, నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

- భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు



**భూపాలపల్లి, ఏప్రిల్ - 5:(ది క్రైమ్ న్యూస్):** శనివారం ఐడిఓసి కార్యాలయంలో ఎస్సి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన డా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి పాల్గొని డా బాబు జగజ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ చిట్ట చివరి పేద కుటుంబం వరకు సంక్షేమ పథకాలు చేరేవిధంగా అధికారులు పని చేసినప్పుడే మహనీయుల ఆశయాలను సాధించిన వారమవుతామని తెలిపారు. విద్యనభ్యసించడం వల్ల ప్రజల జీవితాలలో స్పష్టమైన మార్పు వస్తుందనడానికి డా బాబు జగ్జీవన్ రామ్ జీవితం నిదర్శనమని అన్నారు. బెనారస్ హిందూ విశ్వ విద్యాలయం, కలకత్తా విశ్వ విద్యాలయంలో జగ్జీవన్ రామ్ విద్యనభ్యసించారని, 1936 సంవత్సరం నుండి 1986 వరకు దాదాపు 50 సంవత్సరాలు సీనియర్ పార్లమెంటేరియన్ గా పనిచేసిన ఏకైక వ్యక్తి జగ్జీవన్ రామ్ అన్నారు. 1946లో జగ్జీవన్ రామ్ నాటి జవహర్ లాల్ నెహ్రూ ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టి ప్రజాసేవలో ప్రజల మన్ననలు పొందారని అన్నారు. భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ లో కార్మికమంత్రి, భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడుగా సామాజిక న్యాయాన్ని రాజ్యాంగంలో పొందుపరచబడిందని అన్నారు. 45 సంవత్సరాలకు పైగా వివిధ శాఖల కేంద్ర మంత్రిగా పనిచేశారని, ముఖ్యంగా జగ్జీవన్ రామ్ 1971 ఇండో-పాక్ యుద్ధం జరిగిన సమయంలో భారత రక్షణ మంత్రిగా ఉన్నారని తెలిపారు. భారతదేశంలో హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో అతను అందించిన సహకారం, కేంద్ర వ్యవసాయ మంత్రిగా తన రెండు పదవీ కాలాల్లో 1974 కరువు సమయంలో, ఆహార సంక్షోభాన్ని నివారించడానికి ప్రత్యేకంగా అదనపు మంత్రిత్వ శాఖను నిర్వహించమని కోరినప్పుడు అంగీకారం తెలపడం ఎప్పటికీ గుర్తుంచుకోవాల్సిన విషయమని అన్నారు. నేటితరం యువతకు డా బాబు జగ్జీవన్ రామ్ ఆదర్శమని యువత ఆయన బాటలో పయనించి మన జిల్లాకు, రాష్ట్రానికి తద్వారా దేశానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం చేసిన కృషి ఎనలేనిదని తెలిపారు. ఆయన ఆశయాలను నేటి తరానికి అందించాల్సిన బాధ్యత మనందరిదని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ ఆచరణలో సామాజిక స్ఫూర్తిని నాటిన మహానాయకుడిగా గుర్తు చేశారు. ఆయన సేవలు ప్రతి ఒక్క భారతీయుడికి మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి, ఎస్సి అభివృద్ధి అధికారి సునీత, డిఆర్డీఓ నరేష్, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, డీఈఓ రాజేందర్, డిఎస్పీ సంపత్ రావు, వివిధ కులసంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జగ్జీవన్ రామ్ సేవలు మహోన్నతమైనవి

- జగ్జీవన్ రామ్ సేవలను స్మరించుకున్న మంథని పట్టణ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు
- కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారని కితాబు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఏప్రిల్ 05:** బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన సేవలను ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంథని రాకేష్, మంథని ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం స్మరించుకున్నారు. స్వాతంత్ర్య సమరమోధుడిగా, ఉప ప్రధానిగా, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సమ సమాజ దార్శనికుడిగా జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు మహోన్నతమైనవని కొనియాడారు. మంథని పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు "బాబు జగ్జీవన్ రామ్ జయంతి" కార్యక్రమాన్ని ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంథని రాకేష్, మంథని ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ ఐదు దశాబ్దాల రాజకీయ జీవితం దళితుల హక్కుల కోసం పోరాడిన యోధుడు కుల వివక్ష వ్యతిరేక పోరాటంలో అంబేద్కర్ సరిసమానడు ఆయనే బాబూ జగ్జీవన్ రామ్ 1908 ఏప్రిల్ 5వ డీహార్ లోని చాంద్వాలో జన్మించారాని, స్కూలు స్థాయిలోనే దళికంగా వివక్షను ఎదుర్కొన్నారు అని అన్నారు.జీవితాన్ని దళితుల హక్కుల కోసమే అంకితం చేశారు. విద్యార్థి దశ నుంచి రాజకీయాల్లో సామాజిక ఉద్యమాల్లో పనిచేశారనీ కొనియాడారు. స్వాతంత్య సమరయోధుడిగా పార్లమెంటరీ సెక్రటరీ స్థాయి, దేశ ఉప ప్రధాని వరకు అనేక పదవులు నిర్వహించారు. మూడు దశాబ్దాలకు పైగా కేంద్ర మంత్రివర్గంలో కొనసాగాడు. అణగారిన కులాలకు ఓటు హక్కు కోసం, కనీస వేతన చట్టం అమలు కోసం ఆయన కృషి చేశారు. విద్యార్థి దశనుంచే గాంధీజీ అహింసా మార్గాన్ని ఫాలో అయ్యారూ జగ్జీవన్ రామ్ 1980లో సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొన్నారు. స్వాతంత్ర్యానికి ముందు ఏర్పడిని నెహ్రూ ప్రభుత్వంలో.. యంగెస్ట్ మినిస్టర్ గా ఉన్నారు. తర్వాత తొలి కేబినెట్ లో లేబర్ మినిస్టర్ గా పనిచేశారు. మొరార్జీ దేశాయ్ హయాంలో ఉపప్రధానిగా పనిచేశారు. తొలి దళిత ఉప ప్రధానిగా రికార్డు సృష్టించారు. 1936 నుంచి 1986 వరకు పార్లమెంట్ సభ్యుడిగా కొనసాగి వరల్డ్ రికార్డ్ క్రియేట్ చేశారు. 30 ఏళ్ల పాటు కేంద్ర మంత్రిగా పనిచేయడం కూడా ఒక రికార్డ్ ఎన్ని పదవులు అలంకరించినాకొక ప్రధాని పీఠాన్ని ఎక్కాలన్న ఆయన కల.. కలగానే మిగిలిపోయింది. 50ఏళ్లకు పైగా రాజకీయ జీవితంలో.. మర్చలేని నాయకుడుగా పేరున్న ఆయననే రాజకీయ నాయకులకు ఆదర్శం. నిర్ణయాల్లో పరిపక్వత, కష్టాల్లో మొక్కవోని ధైర్యం, చర్చల్లో మేధావితనం వంటి లక్షణాలే జగ్జీవన్ రాంను విలక్షణ నాయకుణ్ణి చేశాయి. ప్రత్యర్థులతో సైతం ఆకట్టుకోగల రాజక్షత, తర్వం, విషయ పరిజ్ఞానం ఆయన సొంతం, దళితులు జనజీవన స్రవంతికి దూరం కావడానికి ఇష్టపడని జగ్జీవన్ రామ్ సమానత్వం కోసం చివరి వరకు పోరాడిన యోధుడుగా చరిత్రలో నిలిచిపోయారనీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్,యూత్ కాంగ్రెస్ నాయకులు,గ్రామ శాఖ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# విశ్వేజి



## ముడతలు అన్నీ మాయం: ఇంట్లోనే ఈజీగా చేసుకునే బెస్ట్ ఫేస్ మాస్క్..

### అందమే అసూయపడేలా అవుతారు


సాధారణంగా మన వయస్సు పెరిగే కొద్దీ మొఖం మీద ముడతలు వస్తాయి. చర్మం కుంగిపోవడం ప్రారంభమవుతుంది. సన్నని గీతలు కనిపించడం ప్రారంభిస్తాయి. ఇవన్నీ వృద్ధాప్యాన్ని సూచిస్తుంటాయి. అయితే ఇంట్లోనే తయారుచేసుకునే కొన్ని రకాల ఫేస్ మాస్క్ ల ద్వారా, మన ఆహారంలో చిన్న చిన్న మార్పులు ద్వారా వీటిని తగ్గించవచ్చు. ఇందుకోసం కొల్లాజెన్‌ను పెంచే వాటిని మీ ఆహారంలో చేర్చండి. కొల్లాజెన్ మన చర్మాన్ని మృదువుగా చేస్తుంది. ఇది చర్మానికి స్థితిస్థాపకతను ఇస్తుంది. మీ రోజువారీ ఆహారంలో ఉసిరి, నిమ్మకాయ నీటిని చేర్చుకోండి. నువ్వులను కూడా వాడండి. అయితే వీటితో తయారుచేసే ఫేస్ మాస్క్ చర్మానికి సహజ బూస్టర్‌గా పనిచేస్తుంది, చర్మం దాని స్థితిస్థాపకతను తిరిగి పొందడానికి సహాయపడుతుంది. "దీపికా పదుకొనె అందానికి కారణం ఈ జ్యూస్ అంట.. అతిపెద్ద సీక్రెట్ బయట పెట్టేసిన ఆమె న్యూట్రీషియన్" ఫేస్ మాస్క్ ఇలా చేయండి ఈ ఫేస్ మాస్క్ సిద్ధం చేయడానికి 2 టీస్పూన్ల తెల్ల నువ్వులు, 2 టీస్పూన్ల వేరుశెనగలు, 1 టీస్పూన్ ఆలివ్ నూనె తీసుకోవాలి. మూడు చీజ్‌లను శుభ్రమైన మిక్సర్ చలో వేసి బాగా గ్రైండ్ చేసి పెట్టుకోవాలి మీ ముఖానికి మసాజ్ చేయండి ఇప్పుడు ఈ మిశ్రమాన్ని ఒక గాజు గిన్నెలో పోసి అందులో 1 టీస్పూన్ తేనె కలిపి పేస్ట్ లా చేయండి. ఈ పేస్ట్ ని మీ ముఖం మీద పేస్ట్ లాగా అప్లై చేయండి. ఇప్పుడు లైట్ మసాజ్ చేయండి. మసాజ్ చేయడానికి,మీ బొటనవేలును తీసివేసి దానిని పిడికిలిగా చేసి మీ గడ్డం చుట్టూ ఉన్న చర్మాన్ని పైకి ఎత్తండి. మసాజ్ చేయడానికి మీ వేళ్ల కీళ్లను ఉపయోగించండి. మీ మొఖం మొత్తాన్ని 10 నిమిషాల పాటు పూర్తిగా మసాజ్ చేసిన తర్వాత మీ ముఖంపై మందపాటి మాస్క్ పొరను వేయండి. మాస్క్ అప్లై చేసిన తర్వాత 1 గంట పాటు అలాగే ఉంచండి. ఆరిన తర్వాత మీ ముఖాన్ని నీటితో సున్నితంగా తడిపి స్క్రబ్ లాగా శుభ్రం చేయండి. ఇప్పుడు మీ ముఖాన్ని శుభ్రమైన నీటితో కడుక్కోండి,స్టీమర్ లో కొన్ని పుదీనా ఆకులను వేసి ఆవిరి పట్టండి. ఇలా కొద్దిసేపు ఆవిరి పట్టిన తర్వాత మీ ముఖాన్ని టవల్ తో కప్పుకోండి. ఇలా 10 నిమిషాలు అలాగే ఉంచి, ఆపై మీ ముఖం నుండి టవల్ తొలగించండి. కొన్ని రోజుల్లోనే మీరు తేడాను గమనించవచ్చు. మీ చర్మం మెరిసిపోతుంది.

## షుగర్ ఉన్నవారు కొబ్బరి నీరు తాగితే ప్రమాదమా?



కొబ్బరి నీరు... ప్రకృతి ప్రసాదించిన అద్భుతమైన పానీయం. వేసవి తాపాన్ని తట్టుకోవడానికి, శరీరాన్ని డీహైడ్రేషన్ నుండి కాపాడుకోవడానికి ఇది ఒక గొప్ప సహజసిద్ధమైన మార్గం. అంతేకాదు, కొబ్బరి నీరు అనేక పోషక విలువలను కలిగి ఉంటుంది. పొటాషియం, సోడియం, మెగ్నీషియం వంటి ఎలక్ట్రోలైట్లు సమృద్ధిగా ఉండటం వల్ల ఇది శరీరానికి తక్షణ శక్తిని అందిస్తుంది. అయితే, మధుమేహం (షుగర్ వ్యాధి) ఉన్నవారు కొబ్బరి నీరు తాగొచ్చా? ఇది తరచూ వినిపించే ప్రశ్న. కొబ్బరి నీరు సహజంగా తియ్యగా ఉంటుంది. ఈ తియ్యదనానికి కారణం అందులో ఉండే సహజ చక్కెరలు. మధుమేహం ఉన్నవారు చక్కెర పదార్థాలను తీసుకోవడంపై ఆంక్షలు ఉంటాయి. కాబట్టి, కొబ్బరి నీరు విషయంలో కూడా చాలా మంది సందేహాలు వ్యక్తం చేస్తుంటారు. కొబ్బరి నీటిలో చక్కెర శాతం ఎంత ఉంటుంది? ఇది రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుందా? మధుమేహం ఉన్నవారు కొబ్బరి నీరు తాగితే కలిగే ప్రయోజనాలు, నష్టాలేంటి? వంటి విషయాలను ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం. కొబ్బరి నీటి పోషక విలువలు: ముందుగా కొబ్బరి నీటిలో ఉండే పోషక విలువల గురించి తెలుసుకుంటే, ఇది మధుమేహ రోగులకు మంచిదా కాదా అనే దానిపై ఒక స్పష్టత వస్తుంది. ఒక కప్పు కొబ్బరి నీటిలో ఉండే పోషకాలు చూస్తే .. కేలరీలు 44, కార్బోహైడ్రేట్లు 10 గ్రాములు, చక్కెరలు 6 గ్రాములు, పొటాషియం 15% (రోజువారీ విలువ), సోడియం 2% మెగ్నీషియం 4% %ణ౨%, విటమిన్ సి 2% %ణ౨%, ఉంటాయి. ఈ పోషకాలను గమనిస్తే, కొబ్బరి నీటిలో చక్కెరలు ఉన్నప్పటికీ, కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అంతేకాకుండా, ఇది పొటాషియం, మెగ్నీషియం వంటి ముఖ్యమైన ఎలక్ట్రోలైట్లకు మంచి మూలం. ఈ ఎలక్ట్రోలైట్లు శరీరంలో ద్రవ సమతుల్యతను కాపాడటానికి, కండరాల పనితీరుకు, రక్తపోటును నియంత్రించడానికి సహాయపడతాయి. %ళాశీషవతీవస దీ౨% మధుమేహం ఉన్నవారు కొబ్బరి నీరు తాగొచ్చా? మధుమేహం ఉన్నవారు కొబ్బరి నీరు తాగవచ్చు, కానీ మితంగా తీసుకోవడం ముఖ్యం. ఎందుకంటే, కొబ్బరి నీటిలో సహజ చక్కెరలు ఉంటాయి. అయితే, ఈ చక్కెరలు ప్రాసెస్ చేసిన చక్కెరల వల్లె కాకుండా సహజ రూపంలో ఉంటాయి. అంతేకాకుండా, కొబ్బరి నీటిలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. గ్లైసెమిక్ ఇండెక్స్ అనేది ఒక ఆహారం రక్తంలో చక్కెర స్థాయిలను ఎంత త్వరగా పెంచుతుందో తెలిపే కొలమానం. కొబ్బరి నీటి %+×% సుమారు 54 గా ఉంటుంది, ఇది మధ్యస్థం లేదా తక్కువగా పరిగణించబడుతుంది. అయితే, గ్లైసెమిక్ లోడ్ కూడా ముఖ్యమైనది. గ్లైసెమిక్ లోడ్ అనేది ఒక నిర్దిష్ట ఆహార పరిమాణం రక్తంలో చక్కెర స్థాయిలపై చూపే ప్రభావాన్ని తెలియజేస్తుంది. కొబ్బరి నీటి %+ూ% తక్కువగా ఉంటుంది. కాబట్టి, మితంగా తీసుకుంటే ఇది రక్తంలో చక్కెర స్థాయిలను ఒక్కసారిగా పెంచే అవకాశం తక్కువ. మధుమేహ రోగులకు కొబ్బరి నీటి ప్రయోజనాలు: కొబ్బరి నీరు మధుమేహ రోగులకు కొన్ని ప్రయోజనాలను కూడా అందిస్తుంది. మధుమేహం ఉన్నవారికి డీహైడ్రేషన్ ప్రమాదం ఎక్కువ. కొబ్బరి నీరు శరీరానికి తగినంత నీటిని అందించి డీహైడ్రేషన్ నుండి కాపాడుతుంది. మధుమేహం కారణంగా శరీరంలో ఎలక్ట్రోలైట్ల అసమతుల్యత ఏర్పడవచ్చు. కొబ్బరి నీరు ఎలక్ట్రోలైట్లను సమతుల్యం చేయడానికి సహాయపడుతుంది. ముఖ్యంగా వ్యాయామం తర్వాత ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. యాంటీఆక్సిడెంట్లు: కొబ్బరి నీటిలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ నుండి కణాలను రక్షించడంలో సహాయపడతాయి. మధుమేహం ఉన్నవారిలో ఆక్సీకరణ ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది, యాంటీఆక్సిడెంట్లు ఈ ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. కొబ్బరి నీటిలో పొటాషియం అధికంగా ఉండటం వల్ల రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. మధుమేహం ఉన్నవారికి రక్తపోటు సమస్య కూడా సాధారణం. కొబ్బరి నీరు మూత్రవిసర్జనను పెంచుతుంది, తద్వారా మూత్రపిండాల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. మధుమేహం మూత్రపిండాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. జాగ్రత్తలు - పరిమితులు: మధుమేహం ఉన్నవారు కొబ్బరి నీరు తాగేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యం. రోజుకు ఒక గ్లాసు కంటే ఎక్కువ కొబ్బరి నీరు తాగకూడదు. పరిమితికి మించి తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగే అవకాశం ఉంది. కొబ్బరి నీరు తాగిన తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలి. వారు మీ ఆరోగ్య పరిస్థితిని బట్టి సరైన సలహా ఇవ్వగలరు. మధుమేహం ఉన్నవారు కొబ్బరి నీరు తాగొచ్చు, కానీ మితంగా తీసుకోవడం మరియు రక్తంలో చక్కెర స్థాయిలను పర్యవేక్షించడం ముఖ్యం. కొబ్బరి నీరు డీహైడ్రేషన్ నుండి కాపాడటం, ఎలక్ట్రోలైట్ సమతుల్యతను మెరుగుపరచడం వంటి కొన్ని ప్రయోజనాలను అందిస్తుంది. అయితే, ఇది మధుమేహానికి చికిత్స కాదు. సమతుల్య ఆహారం, వ్యాయామం , వైద్యుల సూచనలు పాటించడం ద్వారా మధుమేహాన్ని సమర్థవంతంగా నిర్వహించుకోవచ్చు. ఏదైనా సందేహం ఉంటే వైద్య నిపుణులను

## చర్మ సౌందర్యానికి రాగి..ఇంట్లోనే ఇలా చేస్తే సహజ మెరుపు గ్యారెంటీ!



మిల్లెట్స్ లో ఒకటైన రాగులు మన ఆరోగ్యానికి చేలు మేలు అంతా ఇంతా కాదు. ఇవి పోషక విలువలు కలిగిన తృణధాన్యాలు.. రాగిని ఆహారంలో చేర్చడం ద్వారా ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు లభిస్తాయి. రాగులు కాల్షియం, ఐరన్, ఫైబర్, ప్రోటీన్, విటమిన్ బి వంటి పోషకాలకు గొప్ప మూలం. ఇందులో ఇతర తృణధాన్యాల కంటే ఎక్కువ కాల్షియం ఉంటుంది, ఇది ఎముకల ఆరోగ్యానికి చాలా అవసరం. రాగుల్లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. రాగులు అధిక రక్తపోటుతో బాధపడేవారికి మంచి టానిక్ లా పనిచేస్తాయి. అనేక ఇతర ఆరోగ్య ప్రయోజనాలను కూడా రాగి అందిస్తుంది. సహజ మార్గాల్లో చర్మ సంరక్షణను కోరుకునే ప్రతి ఒక్కరికీ రాగి ఉత్తమమైన ఆప్షన్. రాగులను చర్మానికి కూడా ఉపయోగించవచ్చు. రాగి ఫేస్ ప్యాక్ చర్మానికి అనేక విధాలుగా సహాయపడుతుంది. రాగిలో యాంటీఆక్సిడెంట్లు, ఖనిజాలు, విటమిన్లు పుష్కలంగా ఉండటంతో చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచి సహజమ్కెన మెరుపుని అందిస్తాయి. ప్రత్యేకంగా రాగి పొడిని ఫేస్ ప్యాక్‌గా ఉపయోగించడం వల్ల మొటిమలు, మచ్చలు, చర్మం ఎండిపోవడం వంటి సమస్యలు తగ్గించుకోవచ్చంట. "పొద్దున్నే ఈ పూరీ తింటే రోగాలన్నీ పరార్..షుగర్ పేషెంట్లు కూడా హాయిగా తినొచ్చు..ఎలా చేయాలంటే" రాగుల్లో యాంటీమైక్రోబయల్ లక్షణాలు మొటిమలను తగ్గించడంలో సహాయపడతాయి. రాగుల్లోని విటమిన్లు,ఖనిజాలు చర్మం మచ్చలను తగ్గించడంలో సహాయపడతాయి. రాగుల్లోని యాంటీఆక్సిడెంట్లు చర్మంపై ముడతలను తగ్గించడంలో సహాయపడతాయి. రాగుల్లోని ఫైబర్ చర్మం తేమను నిలుపుకోవడానికి సహాయపడుతుంది. రాగి ఫేస్ ప్యాక్ ని ఇంట్లోనే ఎలా తయారుచేసుకోవాలి రాగి ఫేస్ ప్యాక్ తయారీ కోసం 2 టేబుల్ స్పూన్లు రాగి పొడి, 1 టేబుల్ స్పూన్ తేనె, 1 టేబుల్ స్పూన్ పెరుగు, కొద్దిగా నిమ్మకాయ రసం కలిపి మెత్తగా పేస్ట్ చేయాలి. దీన్ని ముఖానికి అప్లై చేసి 15-20 నిమిషాల పాటు అలా వదిలేయాలి. తర్వాత గోరువెచ్చని నీటితో మృదువుగా కడిగితే చర్మం కాంతివంతంగా మారుతుంది. "తరచుగా శృంగారంలో పాల్గొంటే ఈ అరుదైన వ్యాధి వస్తుందట.. లక్షణాలు ఎలా ఉంటాయంటే?" రాగి ఫేస్ ప్యాక్ వల్ల కలిగే ప్రయోజనాలు ఇవే రాగి ఫేస్ ప్యాక్ మృతకణాలను తొలగించడంతో పాటు చర్మాన్ని మృదువుగా మార్చే సహజ ఎక్స్‌ఫోలియంట్‌గా పనిచేస్తుంది. రాగిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు ముడతలను తగ్గించి, యవ్వనాన్ని కాపాడతాయి. అంతేకాకుండా ఇది చర్మానికి తగినంత తేమను అందించి పొడిబారకుండా ఉంచుతుంది. చర్మాన్ని సహజంగా మెరుగుపర్చుకోవాలను కునేవారు రాగిని ఫేస్ ప్యాక్‌గా మాత్రమే కాకుండా తమ రోజువారీ ఆహారంలో భాగంగా కూడా తీసుకుంటే మరింత మెరుగైన ఫలితాలు పొందవచ్చు. రాగిని ఆహారంలో చేర్చడం ద్వారా కూడా చర్మ కాంతి పెరుగుతుంది. రాగి గంజి, రాగి దోస, రాగి చపాతీల వంటి ఆహార పదార్థాలు శరీరానికి అవసరమైన పోషకాలను అందించి చర్మాన్ని ఫ్రెష్ గా ఉంచుతాయి. రాగి ఫేస్ ప్యాక్ ను వారానికి 2-3 సార్లు ఉపయోగించవచ్చు. అయితే మీకు రాగులు అలర్జీ ఉంటే ఈ ఫేస్ ప్యాక్ ను ఉపయోగించవద్దు. ఫేస్ ప్యాక్ ఉపయోగించే ముందు మీ చర్మానికి సరిపోతుందో లేదో తెలుసుకోవడానికి ఒక చిన్న ప్యాచ్ టెస్ట్ చేయడం బెటర్.


# మార్కెట్

## రూ.93 వేల దిగువకు పుత్తడి

న్యూఢిల్లీ : గత కొన్ని రోజులుగా రికార్డు స్థాయిలో దూసుకుపోయిన బంగారం ధరలు దిగొచ్చాయి. ఐదు రోజులుగా పెరుగుతూ వచ్చిన పుత్తడి ధర శుక్రవారం రూ.93 వేల స్థాయికి దిగొచ్చింది. అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్ పడిపోవడంతో ఢిల్లీ బులియన్ మార్కెట్లో పదిగ్రాముల బంగారం ధర రూ.1,350 తగ్గి రూ.93 వేలకు దిగొచ్చిందని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ తాజాగా వెల్లడించింది. గురువారం రికార్డు స్థాయికి చేరుకున్న ధరల ఆ మరుసటి రోజే భారీగా తగ్గడం విశేషం. డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య యుద్ధానికి తెరలేపడంతో పెట్టుబడిదారులు తమ ఇన్వెస్ట్‌మెంట్లను సురక్షితమైన పుత్తడి నుంచి ఈక్విటీలవైపు మళ్లించడంతో తగ్గుముఖం పట్టాయని బులియన్ వర్తకులు వెల్లడించారు. బంగారంతోపాటు వెండి భారీగా తగ్గింది. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు నిలిచిపోవడంతో కిలో వెండి ఏకంగా రూ.5,000 తగ్గి రూ.95,500కి దిగొచ్చింది. గడిచిన నాలుగు నెలల్లో ఒక్కరోజు ఇంతటి స్థాయిలో పతనం చెందడం ఇదే తొలిసారి కావడం విశేషం. బంగారం ధరలు వారం కనిష్ఠ స్థాయి, వెండి ఐదు వారాల కనిష్ఠ స్థాయికి జారుకున్నట్లు మెహతా ఈక్విటీస్ వైస్ ప్రెసిడెంట్ రాహుల్ కలాంత్రి తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 21.74 డాలర్లు తగ్గి 3,093.60 డాలర్లకు పడిపోగా, వెండి 31.32 డాలర్లకు పరిమితమైంది.



## రూ.10 లక్షల కోట్ల సంపద ఆవిరి



ముంబై : దేశీయ ఈక్విటీ మార్కెట్ల నష్టాల పరంపర కొనసాగుతున్నది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య యుద్ధానికి తెరలేపడంతో అంతర్జాతీయంగా స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒత్తిడికి గురయ్యాయి. మరోసారి ఆర్థిక మాంద్యం గుప్పిట్లోకి అగ్రరాజ్యం అమెరికా వెళ్తున్నదంటూ వచ్చిన వార్తలు మదుపరుల్లో ఆందోళనను పెంచింది. దీంతో అమ్మకాలకు మొగ్గుచూపడంతో సెన్సెక్స్ 76 వేల దిగువకు పడిపోయింది. బ్లూచిప్ సంస్థల కరెక్షన్‌కు గురికావడంతో 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ వెయ్యి పాయింట్ల వరకు నష్టపోయింది. ఇంట్రాడేలో 1,055 పాయింట్లు నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 930.67 పాయింట్లు లేదా 1.22 శాతం నష్టపోయి 75,364.69 పాయింట్ల వద్ద ముగిసింది. మరోసూచీ నిఫ్టీ 345.65 పాయింట్లు(1.49 శాతం) కోల్పోయి 22,904.45 వద్ద స్థిరపడింది. సూచీలు ఒక్క శాతం వరకు నష్టపోవడంతో మదుపరులు రూ.10 లక్షల కోట్ల సంపదను కోల్పోయారు. దీంతో బీఎస్ఈలో లిట్కస్టైన కంపెనీల విలువ రూ.9,98,379.46 కోట్లు కరిగిపోయి రూ.4,03,34,886. 46 కోట్లకు జారుకున్నది. ఫార్మా షేర్లకు టారిఫ్‌ల సెగ త్వరలో దేశీయ ఫార్మా ఉత్పత్తులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌లను విధించబోతున్నట్లు ప్రకటించడంతో ఈ రంగ షేర్లు కుప్పకూలాయి. అత్యధికంగా 11 శాతం మేర నష్టపోయాయి. మర్యాసన్స్ ఫార్మా షేరు అత్యధికంగా 11.18 శాతం నష్టపోగా..లారస్ ల్యాబ్స్ 7.40 శాతం, శిల్పా మెడికేర్ 6.56 శాతం, ఇప్కా ల్యాబ్స్ 6.53 శాతం, అరబిందో ఫార్మా 5.96 శాతం, లుపిన్ 5.85 శాతం, గ్లాండ్ ఫార్మా 5.51 శాతం, అజంతా ఫార్మా 5.40 శాతం, సిప్లా 5.32 శాతం, బయోకాన్ 5.09 శాతం, దివీస్ ల్యాబ్ 4.70 శాతం, డాక్టర్ రెడ్డీస్ 3.60 శాతం, సన్‌ఫార్మా 3.43 శాతం పతనం చెందాయి.

## ఢీ అంటే ఢీ.. అమెరికాకు చైనా ఝులక్

### దీటుగా ప్రతీకార సుంకాలు

అగ్రరాజ్యం అధ్యక్షుడు ప్రతీకార సుంకాలు ప్రకటించిన గంటల వ్యవధిలోనే చైనా గట్టిగా బదులిచ్చింది. ట్రంప్‌కు రిటర్న్ గిఫ్ట్‌ను సిద్ధం చేసి ట్రేడ్ వార్‌కు సై అన్నది. తమపై విధించిన 34 శాతం అదనపు సుంకాలకు తగ్గట్టుగానే అమెరికా దిగుమతులపై సుంకాలు వేస్తామని స్పష్టం చేసింది. ఈ నెల 10 నుంచే మొదలు.

బీజింగ్ : ముల్లును ముల్లుతోనే తీయాలన్నట్టుగా అమెరికా ప్రతీకార సుంకాలపై ఆయా దేశాలు దీటుగా స్పందిస్తున్నాయి. ఈ ధిక్కార పోరు ఊహించినట్టుగానే చైనాతోనే మొదలైంది. డ్రాగన్‌తో మొదట్నుంచీ పొసగని ట్రంప్.. బుధవారం పెద్ద ఎత్తునే టారిఫ్‌లను విధించారు. అమెరికాలోకి వచ్చే చైనా వస్తూత్పత్తులపై 34 శాతం సుంకాలు ఉంటాయని తేల్చిచెప్పారు. ఇప్పుడు వర్తిస్తున్న సుంకాలపై ఇవి అదనం. దీనికి చైనా కూడా శుక్రవారం అదే స్థాయిలో జవాబిచ్చింది. ఈ నెల 10 నుంచి మా దేశంలోకి దిగుమతి అయ్యే అన్ని అమెరికా వస్తూత్పత్తులపై మరో 34 శాతం సుంకాలు పెరుగుతాయని జిన్‌పిన్ సర్కారు స్పష్టం చేసింది. ఈ మేరకు అక్కడి ప్రభుత్వ రంగ జిన్హువా న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది.

ముదురుతున్న వాణిజ్య యుద్ధం

ప్రపంచంలోని రెండు ప్రధాన ఆర్థిక వ్యవస్థల మధ్య వాణిజ్య యుద్ధం మళ్లీ రాజుకుంటున్నది. అమెరికా అధ్యక్షుడిగా తొలిసారి ఎన్నికైనప్పుడే ట్రంప్.. చైనాతో ఢీ అంటే ఢీ అన్న సంగతి విదితమే. అయితే అగ్రరాజ్యాధినేతగా బైడెన్ వచ్చాక ఈ ఉద్రిక్తతలు క్రమేణా తగ్గుముఖం పట్టాయి. కానీ ఇప్పుడు ట్రంప్ రావడంతో మళ్లీ కథ మొదటికే వచ్చినైట్టెంది.

# ప్రజల మనస్సులు గెలుచుకున్న జగ్జీవన్‌రామ్ : పురందేశ్వరీ



అమరావతి : ముప్పై ఏళ్లుగా ఆయన మంత్రిగా పని చేస్తూ ప్రజలకు సేవలు అందించారని బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. ఇప్పుడు ఉన్న పీడీఎస్ వ్యవస్థను జగజ్జీవన్ రామ్ ప్రారంభించారని గుర్తుచేశారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మాజీ ఉప ప్రధాని జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నేతలు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి, మధుకర్, షేక్ బాజీ, ఇతర నేతలు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా దగ్గుబాటి పురంధేశ్వరి మాట్లాడారు. జగజ్జీవన్ రామ్ బాల్యం నుంచి ఎన్నో పోరాటాలు చేశారని అన్నారు. పాఠశాల స్థాయిలోనే వివక్షను ఎదుర్కొని అవమానాలకు గురయ్యారని చెప్పారు. కులాల వారీగా సమాజాన్ని విభజించడం సరికాదని బాల్యంలోనే చైతన్యాన్ని నిరూపించుకున్నారని అన్నారు. మతపరమైన అంశాల్లో ఎక్కడా మార్పులు చేయలేదు.. తల దూర్చలేదని తేల్చిచెప్పారు. భక్తుల కోసం ఇచ్చిన భూములను సరిగా వినియోగిస్తున్నారా లేదా అనేది సరి చేయడానికి మార్పులు చేశారన్నారు. 2013 సంవత్సరంలో ఎన్నికలకు కొన్ని నెలలు ముందు ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం వక్ఫ్ యాక్ట్‌ను సవరణ చేశారని అన్నారు. మైనార్టీ బోర్డును డైల్యూట్ చేసి.. కావాల్సిన వారు బోర్డులు పెట్టుకోవచ్చని మైనార్టీల్లో విభజన తెచ్చారన్నారు. 2013లో యూపీఏ ప్రభుత్వం ఆనాడు ఓటు బ్యాంకు రాజకీయాలు చేసిందని విమర్శించారు.కళాశాల స్థాయిలో కూడా ఏదోక పోరాటం చేస్తూనే ఉన్నారని తెలిపారు. 40 ఏళ్ల పాటు పార్లమెంటేరియన్‌గా ఉండటం చాలా గొప్ప విషయమని దగ్గుబాటి పురందేశ్వరి చెప్పారు. 1977లో కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చి జనతాలో చేరారని దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. దేశానికి ఆయన అందించిన సేవలను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. మన సైనికులను హతమారుస్తున్న సమయంలో పొరుగు దేశంలోకి వెళ్లి ఉగ్రవాద సంస్థలను హతమార్చారని అన్నారు. జమ్ము కాశ్మీర్ భారతదేశంలో అంతర్ భాగం అని చెప్పారని గుర్తుచేశారు. శరణార్థులుగా వచ్చిన వారికి సిటిజన్ షిప్ ఇచ్చి ఆశ్రయం కల్పించారని ఉద్ఘాటించారు. 500 సంవత్సరాల భారతీయుల కల రామమందిరం నిర్మాణాన్ని నిజం చేశారని తెలిపారు. ట్రిపుల్ తలాక్‌ను తొలగించి ముస్లిం మహిళలకు స్వేచ్ఛను ఇచ్చారని చెప్పారు. మోదీ సారథ్యంలో ఎన్డీఏ కూటమి అసాధ్యాలను సుసాధ్యం చేసిందని అన్నారు. వక్ఫ్ సవరణ చట్టం బిల్లును కూడా లోక్ సభ, రాజ్యసభల్లో ఆమోదించారని తెలిపారు. ముస్లింల గురించి అందరూ మాట్లాడటమే తప్పు.. వారి క్షేమం కోసం చేసిన ఘనత మోదీదేదని.. అయితే రాష్ట్రపతి ఈ బిల్లును త్వరలో ఆమోదిస్తారని భావిస్తున్నామని అన్నారు. చట్ట రూపంలో అమల్లోకి వచ్చాక.. ఫలితాలను అందరూ చూస్తారని తెలిపారు. సరైన చర్చ జరగకుండా ఈ చట్టం చేశారని సోనియా తమపై అపవాదు వేశారని దగ్గుబాటి పురందేశ్వరి చెప్పుకొచ్చారు. ధార్మిక కార్యక్రమాలకు ఎవరైనా భూమి ఇస్తే అది వక్ఫ్ ఆస్తులు అవుతాయని దగ్గుబాటి పురందేశ్వరి స్పష్టం చేశారు. ఇచ్చిన భూములను ఉద్దేశించిన కార్యక్రమానికి నిర్వహిస్తున్నారా లేదా అని పరిశీలించడానికి వక్ఫ్ బోర్డు వచ్చిందని తెలిపారు. వక్ఫ్ బోర్డు నిర్వహించే బాధ్యతల్లో ఇంకా సమర్ధవతంగా చేయడానికి మార్పులు చేశారని అన్నారు. ఎన్డీఏ కూటమి కేంద్రంలో ఎస్సీ కులాల అభ్యున్నతి కోసం చాలా కార్యక్రమాలు చేస్తూ వస్తున్నారని తెలిపారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద మహిళల పేరుతో ఇళ్లు కేటాయిస్తున్నారని చెప్పారు. చదువుల్లో ముందుకు వెళ్లేలా ఎస్సీ, ఎస్టీ కులాల వారికి స్కాలర్ షిప్‌లు అందిస్తున్నారని అన్నారు. స్టార్ట్ అప్ ఇండియా, స్టాండప్ ఇండియా కార్యక్రమాలను ప్రధానమంత్రి నరంద్ర మోదీ తీసుకు వచ్చారని తెలిపారు. యువతను పారిశ్రామిక వేత్తలకు తీర్చిదిద్ది, పది మందికి ఉపాధి కల్పించేలా చేశారని అన్నారు. డి.ఐ.సి.సి.ఐ (డిక్కీ) అనే పారిశ్రామిక సంస్థను దళితుల అభ్యున్నతి కోసం అమల్లోకి తీసుకు వచ్చారని చెప్పారు. బాబూ జగజ్జీవన్ రామ్ సేవలను ఆదర్శంగా తీసుకుని మోదీ అనేక పథకాలను అమల్లోకి తెచ్చారని దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. అసాధ్యాన్ని సుసాధ్యాన్ని చేసే నాయకత్వం బీజేపీకి ఉందని ప్రజలకు సగర్వంగా చెబుతున్నానని దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు.వక్ఫ్ భూమిగా పరిగణిస్తే.. ఇక దానిని ఎవరూ ప్రశ్నించడానికి లేదు.. వక్ఫ్ ఆస్తిగా తీసుకోవడమేనని స్పష్టం చేశారు. దేశ వ్యాప్తంగా తొమ్మిదన్నర లక్షల ఎకరాల భూమి వక్ఫ్ కింద ఉందని దగ్గుబాటి పురందేశ్వరి గుర్తుచేశారు.

## తొలిసారి హిందూ గ్రామ నిర్మాణానికి శంకుస్థాపన

న్యూఢల్లీ : బాగేశ్వర్ ధామ్ పీఠ్ అధిపతి పండిట్ ధీరేంద్ర శాస్త్రి హిందూ గ్రామ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దేశంలోని మొట్టమొదటి హిందూ గ్రామ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. రెండేళ్ల తర్వాత దేశంలోనే తొలి హిందూ గ్రామాన్ని ఆయన ప్రారంభిస్తారు. ఈ గ్రామం ప్రత్యేకత ఏమిటంటే ఇక్కడ హిందువులు మాత్రమే నివసిస్తారు. ప్రత్యేకత ఏమిటంటే ఈ గ్రామంలో నివసించే ప్రజల జీవనశైలి ఆధునిక పద్ధతులపై కాకుండా వేద సంస్కృతిపై ఆధారపడి ఉంటుంది. ఈ గ్రామంలో సుమారు వెయ్యి కుటుంబాలకు గృహ వసతి కల్పించబడుతుంది. ఈ గ్రామ నిర్మాణంతో పండిట్ ధీరేంద్ర శాస్త్రి హిందూ దేశాన్ని ఊహించుకుంటున్నారు. ఈ గ్రామం బాబా బాగేశ్వర్ ధామ్ కాంప్లెక్స్‌లో అభివృద్ధి చేయబడుతోంది. హిందూ, సనాతన ధర్మ అనుచరులు ఉన్న ఈ గ్రామానికి బాగేశ్వర్ ధామ్ జనసేవా సమితి భూమిని సమకూరుస్తుందని పండిట్ ధీరేంద్ర శాస్త్రి తెలిపారు. దీన్ని మళ్ళీ అమ్మడం లేదా కొనడం సాధ్యం కాదు. ఈ భూమిలో భవనాలు నిర్మిస్తామని అక్కడ నివసించడానికి కొన్ని ప్రాథమిక కండిషన్స్ ఉంటాయని బాబా చెప్పారు. ఇందులో అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే హిందూ గ్రామాలలోకి హిందువులు కాని వారికి ఈ గ్రామంలో ప్రవేశం లేదని ఆయన చెప్పారు. ఈ గ్రామంలో ఇళ్ళు ఒప్పందం ఆధారంగా అందించబడతాయని పండిట్ శాస్త్రి వివరిస్తున్నారు. హిందూ గ్రామం పునాది రాయి వేసిన పండిట్ ధీరేంద్ర శాస్త్రి మాట్లాడుతూ హిందూ దేశం..కల హిందూ గ్రామం నుంచే ప్రారంభమవుతుందని అన్నారు. ఈ సందర్భంగా భారతదేశం చివరికి హిందూ దేశంగా ఎలా మారుతుందో ఆయన వివరించారు. హిందూ కుటుంబాలు, హిందూ సమాజం, హిందూ గ్రామాలను సృష్టించిన తర్వాత, హిందూ తహసీళ్ళు, హిందూ జిల్లాలు, హిందూ రాష్ట్రాలు ఏర్పడతాయని శాస్త్రి అన్నారు. దీని తరువాత మన దేశం హిందూ దేశం అన్న భావన కలుగుతుంది అప్పుడు హిందూ దేశం కల నెరవేరుతుందని అన్నారు.

## బీజేపీ అధ్యక్ష పదవి నుంచి తప్పుకుంటున్న ప్రకటించిన అన్నామలై

### తమిళనాడులో చాలామంది సమర్థులున్నారని వ్యాఖ్య

చెన్నై : తమిళనాడు బీజేపీ అధ్యక్ష పదవి నుంచి తప్పుకుంటునట్టు అన్నామలై ప్రకటన చేశారు. మరోసారి తాను అధ్యక్ష పదవి రేసులో ఉండబోనని ప్రకటించారు. అందరితో చర్చించి కొత్త అధ్యక్షుడిని ఎన్నుకుంటారని అన్నారు. తమిళనాడు బీజేపీలో చాలామంది సమర్థులపై నేతలు ఉన్నారని అన్నారు. గత కొంతకాలంగా అన్నామలైని బీజేపీ అధ్యక్ష పదవి నుంచి హైకమాండ్ తొలగిస్తుందని ప్రచారం జరుగుతోంది. 2026 అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ పిద్ధమవుతోంది. అన్నాడీఎంకేతో పొత్తు కోసమేయ అన్నామలైని పార్టీ అధ్యక్ష పదవి నుంచి మారుస్తునట్టు ప్రచారం జరుగుతోంది. రెండు పార్టీల మధ్య పొత్తుకు అన్నామలై ఆటంకంగా మారారన్న వార్తలు వచ్చాయి. దీంతో తాను అధ్యక్ష పదవి నుంచి తప్పుకునేందుకు రెడీగా ఉన్నట్టు అన్నామలై పార్టీ హైకమాండ్‌కు సమాచారం ఇచ్చారు. ఢిల్లీలో అమిత్‌షాతో అన్నాడీఎంకే నేత పళనిస్వామి భేటీ తరువాత తమిళనాడులో రాజకీయ పరిణామాలు వేగంగా మారిపోయాయి. బీజేపీకి అన్నాడీఎంకే దగ్గరవుతున్న సంకేతాలు స్పష్టంగా వచ్చాయి. అయితే పళనిస్వామి, అన్నామలై ఇద్దరు కూడా గౌండర్ సామాజిక వర్గానికి చెందిన వాళ్లే దీంతో సామాజిక సమీకరణాలను దృష్టిలో పెట్టుకొని అన్నామలై స్థానంలో కొత్త నేతను నియమించాలన్న ఆలోచన బీజేపీ హైకమాండ్‌కు వచ్చింది. ఇద్దరు కూడా కొంగు నాడు ప్రాంతంలో పట్టున్న నేతలే.. కాకపోతే పళనిస్వామి ఎన్డీఏ కూటమి సీఎం అభ్యర్థిగా త్వరలో ప్రకటించే అవకాశాలున్నాయి. అన్నామలై తీరుతోనే 2023లో ఎన్డీఏ కూటమికి అన్నాడీఎంకే దూరమయ్యింది. దివంగత మాజీ సీఎం జయలలితపై అన్నామలై అనుచిత వ్యాఖ్యలు చేశారని అప్పట్లో భారీ ఆందోళన చేపట్టారు అన్నాడీఎంకే కార్యకర్తలు. అందుకే తమిళనాడు బీజేపీ అధ్యక్ష పదవి నుంచి అన్నామలైని తొలగిస్తున్నారన్న వార్తలు వస్తున్నాయి.

## రోజాను అరెస్ట్ చేయాలంటే వారెంట్ ఉండాలి

### దమ్ము కాదని అంటూ రవినాయుడు సెటైర్లు

విజయవాడ : రోజాను అరెస్ట్ చేయాలంటే వారంట్ ఉండాలి కానీ..దమ్ము కాదని శాప్ ఛైర్మన్ రవినాయుడు మాజీ మంత్రి రోజాపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రవినాయుడు మాట్లాడుతూ.. రోజాను అరెస్ట్ చేయడానికి దమ్ము అవసరం లేదు.. వారెంట్ ఉంటే చాలు అని తెలిపారు. రోజా అవినీతిపై పూర్తి స్థాయి విచారణ జరుగుతోంది.. రోజా జైలుకు వెళ్ళడం గ్యారంటీ-.. నిరుపేదల క్రీడాకారులకు చెందిన 119కోట్లను రోజా దోచేశారు.. రోజా నోటి దూల వల్లే వైసిపికి 11సీట్లు వచ్చాయి.. చంద్రబాబును ఏకవచనంతో మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదు.. చెన్నైలో తిరిగే రోజాకు ఏపీలో జరిగే అభివృద్ధి, సంక్షేమం గురించి ఏం తెలుస్తుందని అన్నారు. తిరుపతిలో వైసిపి నేతలు పగటివేషగాళ్ళలాగా తయారయ్యారు. విద్యుత్ ఛార్జీలను పెంచలేదన్న విషయం భూమన అభినయరెడ్డికి తెలియకపోవడం విడ్డూరం. విద్యుత్ ఛార్జీలపై బహిరంగ చర్చకు అభినయరెడ్డి సిద్దమా..? భూమన అభినయరెడ్డికి కనీస పరిజ్ఞానం కూడా లేదు.. టిడిఆర్ బాండ్ల కుంభకోణంలో అసలు పాత్రధారి భూమన అభినయరెడ్డి అని విమర్శించారు.

## రామరాజ్యం సుభిక్షంగా సాగింది

### ధర్మాచారణలో రాముడే ముందున్నారు

ఒంటిమిట్ట : శ్రీరామచంద్రుడిలోని ఆదర్శ గుణగణాలు నేటికి చెప్పుకుంటు న్నామంటే రామాయణం గొప్పతనం అది. వాల్మీకి తాను చూసిన రాముడి చరిత్రను కళ్లకు కట్టినట్లుగా రామాయణం ద్వారా మనకు తెలియ చేశారు. రాముడు ధర్మాన్ని ఆచరించాడు కనుక రామాయణం అయ్యింది. రాముడు లాంటి రాజు, భర్త,సీతలాంటి బార్య అంటే ఇలా ఉండాలని కోరుకోవడం రామాయణ ఘనత మాత్రమేనని శ్రీ త్రిదండి చినజీయర్ స్వామి అభిప్రాయపడ్డారు. రామాయణంలో రాముడి గుణగణాలు ఆదినుంచి చివరదాకా మనకు కనిపిస్తూనే ఉంటాయి. వనవాసానికి వెళ్లిన అన్న రామచంద్రుడిని వెతుక్కుంటూ భరతుడు వచ్చినప్పుడు ఆ అన్నకు, తమ్ముడికి నడుమ జరిగిన కుశల ప్రశ్నలలోనే శ్రీరాముడి ఆదర్శ గుణగణాలన్నీ కనిపిస్తాయి. ఒక వ్యక్తి బిడ్డగా తల్లిదండ్రులకు, శిష్యుడిగా గురువుకు, పాలకుడిగా ప్రజలకు లేదా ఉద్యోగస్థుడిగా ఉన్నతాధికారులకు ఎలా సేవలు చేయాలి, తన కర్తవ్యాలను ఎలా నిర్వర్తించాలి అనే విషయాలన్నీ ఈ సంభాషణలో కనిపిస్తాయని స్వామివారు అన్నారు. బిడ్డ తండ్రికి చక్కగా సేవలు చేయాలి. ఆ బిడ్డే రాజైతే అధిక శాస్త్రపరిజ్ఞానం కలిగిన వారు చెప్పిన కర్తవ్యబోధలను ఆచరిస్తుండాలి. శాస్త్రవిధి తెలిసిన పురోహితుడితో ఎప్పుడెప్పుడు ఎక్కడెక్కడ యజ్ఞయాగాలు, హోమాలు చేయాలో అక్కడ వాటన్నిటినీ చేయిస్తుండాలి. దేవతలను, తల్లిదండ్రులను, గురువులను, వృద్ధులను, పండితులను, వైద్యులను గౌరవిస్తుండాలి. కేవలం తానొక్కడే ఆలోచించడం కానీ, లేదా తన ఆలోచనను బహిరంగంగా చిన్నాపెద్దా అందరిముందు ఉంచటం కానీ చేయకూడదు. ఎందుకంటే కేవలం ఒక్కడే ఆలోచించి నిర్ణయం తీసుకొన్నా ఆ నిర్ణయం సరిగా ఉండకపోవచ్చు. కనిపించిన వారందరితోనూ తన మనసులోని మాటను చెప్పి అందరితోనూ ఆలోచన చేసినా ఆ విషయాలు అందరికీ తెలిసిపోయి రహస్యం అని లేకుండా పోయే ప్రమాదం వస్తుంది. అందుకే ప్రతి వ్యక్తీ తెలివైన ఆంతరంగికులు కొద్దిమందితో మాత్రమే మంత్రాలోచన చేసి నిర్ణయాలు తీసుకొంటుండాలి. సకాలంలో చేసిన ప్రయత్నం కొద్దిపాటి శ్రమతోనే ఫలిస్తుంది. అందుకే నిర్ణయాలు చురుగ్గా తీసుకొం టుండాలి. ఉపాయం చేతకానీ, ఊహ చేతకానీ మంత్రులు చేసే ఆలోచనలు శత్రువులదాకా వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. తనకెంతటి అభిమానులైనా సరే మూర్ఖులను విడిచిపెట్టడమే మేలు. సమర్థులైన సేవకులను ఉత్తమమైన పనులకోసం, సామాన్యమైన సామర్థ్యం ఉన్నవారిని సామాన్యమైన పనులకోసం, అతితక్కువ సామర్థ్యం ఉన్నవారిని చిన్నచిన్న పనులకోసం ఉపయోగిస్తుండాలి. పాలకుడన్నవాడు సైన్యానికి తగినంత ఆహారాన్ని, ఎంత ఇవ్వాలో అంత జీతాన్ని ఎప్పటికప్పుడు ఇస్తుండాలి. జీతంకానీ, ఆహారంకానీ తగిన సమయంలో అందకపోతే సేవకులు పాలకుడి మీద కోపించి ఎదురుతిరుగుతారు. ఇక దాంతో ఎన్నెన్నో అనర్థాలు ముంచుకొస్తాయి. పాలకుడనేవాడు శత్రువుల విషయంలో తెలివిగా ప్రవర్తిస్తుండాలి. స్వదేశీయుడు, సమర్థుడు, కచ్చితంగా నిజం చెప్పేవాడు, సమయస్ఫూర్తి కలిగినవాడు అయిన పండితుడిని మాత్రమే దూతగా పెట్టుకోవాలి. శత్రువుల కదలికల విషయంలో ఎంతో మెలకువగా ఉండాలి. వ్యవసాయదారులు, గోసంరక్షణతో జీవితాన్ని గడిపేవారికి ఎప్పటికప్పుడు తగిన వసతులను కల్పిస్తూ రక్షణ ఇవ్వాలి. పాలకుడనేవాడు ధర్మమార్గంలో వెళుతూ ధర్మంగా ప్రజలను రక్షించాలి. అప్పుడే ప్రజలంతా ప్రభువుకు అనుకూలంగా ఉంటారు. ఇలాంటి పనులన్నీ భరతుడు చేస్తున్నాడా? లేదా? అని రాముడు కుశలప్రశ్నల నడుమ అడిగాడు. అంటే అలా ధర్మబద్ధంగా నడుచుకొనే పాలకుడు ప్రజల మెప్పు పొందితీరుతాడని అవగతమవుతుంది. ఇన్ని ధర్మవిశేషాలు, ఆదర్శ గుణాలు ఉన్నాయి కనుకనే రామచంద్రుడిని ఈనాటికీ అంతా ఆదర్శ ధర్మమూర్తి అని అంటున్నారు.

## పీఠాపురం నియోజకవర్గంలో వేడెక్కిన వాతావరణం

### ఒకనొక సమయంలో నాగబాబును అడ్డగించిన టీడీపీ కార్యకర్తలు

అమరావతి : పిఠాపురం నియోజకవర్గంలో ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు పర్యటనలో టీడీపీ, జనసేన కార్యకర్తలు పోటాపోటీ బల ప్రదర్శనతో వాతావరణం వేడెక్కింది. ఎమ్మెల్సీ నాగబాబు పర్యటనను టీడీపీ కార్యకర్తలు అడుగడుగునా అడ్డుకుంటున్నారు. కుమారపురంలో సీసీ రోడ్లు ప్రారంభోత్సవ కార్యక్రమానికి నాగబాబు వెళ్లగా.. టీడీపీ కార్యకర్తలు జైవర్మ, జై టీడీపీ అంటూ నినాదాలు చేశారు. దానికి ప్రతిగా జై జనసేన, జై పవన్ కళ్యాణ్ అంటూ జనసేన కార్యకర్తలు ప్రతి నినాదాలు చేశారు. అంతేకాకుండా ఒకరునొకరు నెట్టుకున్న పరిస్థితి. అయితే నాగబాబు చేస్తున్న ప్రారంభోత్సవాలకు టీడీపీ ఇన్‌ఛార్జ్ వర్మకు ఆహ్వానం లేకపోవడంతో ఈ రగడ చెలరేగినట్లు తెలుస్తోంది. గడిచిన రెండు రోజులుగా కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో జనసేన, టీడీపీ పార్టీలు పోటాపోటీగా నినాదాలు చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్సీగా నాగబాబు పదవీ బాధ్యతలు చేపట్టాక శుక్రవారం తొలిసారి పిఠాపురం నియోజకవర్గంలో ఎమ్మెల్సీ హోదాలో పర్యటించారు. అందులో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ క్రమంలో కార్యక్రమానికి హాజరైన టీడీపీ కార్యకర్తలు జై వర్మ అంటూ నినాదాలు చేశారు. దీంతో అక్కడే ఉన్న జనసేన కార్యకర్తలందరూ జై పవన్ అంటూ నినాదాలు చేశారు. ఇరుపార్టీలు తమ నేత గురించి పొగుడుతూ నినాదాలు చేయడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. అయితే రెండో రోజు పర్యటనలో భాగంగా ఈరోజు పిఠాపురంలో సీసీ రోడ్ల శంకుస్థాపనకు భారీ బందోబస్తుతో నాగాబాబు రాగా.. అదే సమయంలో అక్కడే ఉన్న జనసేన కార్యకర్తలు, తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు ఇరువురు కూడా నినాదాలు చేశారు. జై వర్మ అంటూ టీడీపీ కార్యకర్తలు నినాదాలు చేయగా.. జై పవన్ అంటూ జనసేన కార్యకర్తలు పోటాపోటీగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో జనసేన కార్యకర్తలు కొందరు టీడీపీ శ్రేణుల దగ్గరగా వచ్చి నినాదాలు చేయడంతో ఇరు వర్గాల మధ్య తోపులాట చోటు చేసుకుంది. ఎమ్మెల్సీగా నాగబాబు పిఠాపురంలో వచ్చిన సందర్భంలో టీడీపీ ఇన్‌చార్జ్ వర్మను ఆహ్వానించలేదని టీడీపీ శ్రేణులు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. అంతేకాకుండా ఇటీవల జరిగిన జనసేన ప్లీనరీ సమావేశంలో నాగబాబు చేసిన వ్యాఖ్యలు కొంత కలకలం సృష్టించాయి. పిఠాపురంలో పవన్ గెలుపుకు తానే కారణమని ఎవరైనా అనుకుంటే వారి ఖర్మ అంటూ నాగబాబు చేసిన వ్యాఖ్యలు అప్పట్లో పెను దుమారాన్ని రేపాయి. మరీ దీనిపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఎలా స్పందిస్తారో వేచిచూడాలి.

## కుటుంబంతో కలసి పోయిన బాబు

### వారింట్లో వారికే స్వయంగా టీ సరఫరా

అమరావతి : ఓసామాన్యుడి ఇంటికవి వెళ్లి వారిని పరామర్శించిన సిఎం చంద్రబాబు... వారింట్లో వారికే చాయ్ అందించారు. తానే స్వయంగా ప్లేట్లో పెట్టుకుఇన కుటుంబ సభ్యులకు స్వయంగా అందించారు. ఈ సంఘటనతో వారంతా ఆశ్చర్యానికి గురయ్యారు. పేదలకు సేవ చేస్తూ.. వారికి అన్నివేళలా అండుబాటు-లో ఉంటానని సీఎం చంద్రబాబు మరోసారి చాటిచెప్పారు. ఎన్టీఆర్ జిల్లా ముప్పాళ్లలో చంద్రబాబు శనివారం పర్యటించారు. అక్కడ నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొని నివాళి అర్పించారు. పీ-4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటు-ంబాలతో సీఎం మాట్లాడారు. ఓ సామాన్యుడి ఇంటికి వెళ్లిన సీఎం.. కుటు-ంబసభ్యులను ఆప్యాయంగా పలకరించారు. అందరికీ స్వయంగా కాఫీలు అందించారు. వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. చిన్నారులతో సరదాగా మాట్లాడారు. సీఎం చంద్రబాబు చొరవకు ఆ కుటు-ంబసభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

## ఇండోపసిఫిక్ ప్రాంతాల్లో బీ-2 బాంబర్‌ను మోహరించిన అమెరికా

న్యూఢిల్లీ : గుట్టుచప్పుడు కాకుండా అమెరికా మాత్రం తన సైనిక కదలికల్ని మరింత పటిష్టం చేసుకుంటోంది. హిందూ మహాసముద్రం, ఇండోపసిఫిక్ ప్రాంతాల్లో.. బీ2 బాంబర్‌ను మోహరించింది. అతిపెద్ద సంఖ్యలో బీ2 బాంబర్లను హిందూ మహాసముద్రంలో మోహరించేందుకు పెంటగాన్ ఆదేశాలు జారీ చేసింది. దీంతో డీగో గార్సియా దీవిలో ఉన్న మిలిటరీ బేస్‌కు ఆరు బీ2 బాంబర్ విమానాలను మోహరించారు. ప్లానెట్ ల్యాబ్స్ శాటిలైట్ చిత్రాల ఆధారంగా వాటిని కన్ఫర్మ్ చేశారు. ఇంకా అక్కడ ఉన్న షెల్టర్లు, హ్యాంగర్లలో ఏమైనా బాంబర్లు ఉండి ఉంటాయని అంచనా వేస్తున్నారు. అమెరికా వద్ద మొత్తం 20 బీ2 స్టీల్త్ బాంబర్ల ఉన్నాయి. అత్యంత అత్యాధునిక మిలిటరీ విమానాల్లో ఆరింటిని ప్రస్తుతం హిందూ మహాసముద్రంలో మోహరించారు. అంటే తమ వద్ద ఉన్న ఫ్లీట్‌లో 30 శాతం అక్కడే ఉన్నట్లు స్పష్టం అవుతోంది. దీంట్లో చాలా వ్యూహాత్మక ఎత్తుగడలు ఉన్నట్లు భావిస్తున్నారు. బీ2 బాంబర్లతో పాటు యుద్ధ విమానాలను మోసుకెళ్లే నౌకలను ఇండోపసిఫిక్ ప్రాంతంలో మోహరిస్తున్నారు. రెండు యుద్ధ నౌకలను హిందూ మహాసముద్రంలోకి, ఒకటి దక్షిణ చైనా సీ వద్దకు తీసుకెళ్తున్నారు. యూఎస్ఎస్ కార్ల్ విన్‌సన్.. మిడిల్ ఈస్ట్‌కు వెళ్తోంది, ఇక యూఎస్ఎస్ హ్యారీ ఎస్ ట్రూమన్.. ఆరేబియా సముద్రం నుంచి ఆపరేట్ చేస్తుంది. ఇక మూడవ ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ యూఎస్ఎస్ నిమిట్జ్..దక్షిణ చైనా సముద్రం దిశగా వెళ్లేందుకు పెంటగాన్ ప్లాన్ చేసింది. అకస్మాత్తుగా యుద్ధ నౌకలను ఎందుకు మోహరిస్తుందన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే హిందూ మహాసముద్ర ప్రాంతంలో రక్షణ వ్యవస్థ బలోపేతం చేసే ఉద్దేశంతో ఈ చర్య చేపట్టినట్లు పెంటగాన్ తెలిపింది. యమెన్‌లోని హౌతీ మిలిటెంట్లను టార్గెట్ చేసే ఉద్దేశంతో బీ2 బాంబర్లను అమెరికా మోహరించినట్లు అనుమానిస్తున్నారు. అయితే ఒక్కొక్క బాంబర్ విమానం సుమారు 40 వేల పౌండ్ల సామర్థ్యం ఉండే పేలోడ్‌ను మోసుకెళ్లగలవు. అయితే యెమెన్ మిలిటెంట్లను తుది ముట్టించేందుకు ఆ బాంబర్లు చాలా ఎక్కువవుతాయని రక్షణ శాఖ నిపుణులు అంచనా వేస్తున్నారు.

## ఆగి ఉన్న ట్రక్కును ఢీకొట్టిన వ్యాన్

### ఐదుగురు మృతి.. పలువురికి గాయాలు

బెంగళూరు : కర్ణాటక రాష్ట్రం కలబురగి జిల్లాలో ఆగి ఉన్న ట్రక్కును ఓ వ్యాను బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోగా.. అనేకమంది గాయాలపాలయ్యారు. కలబురగి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం తెల్లవారుజామున 3:30 గంటల ప్రాంతంలో జిల్లాలోని నెలోగి క్రాస్ సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఐదుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. సుమారు 10 మంది గాయపడ్డారు. ప్రమాద సమాచారం అందుకున్న కలబురగి పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం కలబురగి ఆసుపత్రికి తరలించారు. మృతులను బాగల్‌కోట్ జిల్లా వాసులుగా గుర్తించారు. ఈ ఘటనపై నెలోగి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైనట్లు కలబురగి పోలీసులు తెలిపారు.

## జగ్జీవన్‌రామ్ సేవలు ఎప్పటికీ అజరామరం

### ఆయన జీవితం అందరికీ ఆదర్శనం : చంద్రబాబునాయుడు

అమరావతి : సమసమాజ స్థాపన కోసం భారత మాజీ ఉప ప్రధానమంత్రి జగ్జీవన్‌రామ్ ఎంతో కృషిచేశారని, ఆయన సేవలను ఎప్పటికీ మరువలేమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. శనివారం ఎన్టీఆర్ జిల్లాలోని ముప్పాళ్లలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ముప్పాళ్లలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పీ4లో 'మార్గదర్శి-బంగారు కుటుంబం' కింద ఎంపికైన వారిని సత్కరించి ప్రశంసాపత్రాలు అందజేశారు. ప్రజావేదికలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఏపీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. అందరి ఆలోచనా విధానంలో మార్పు రావాలని సీఎం చంద్రబాబు సూచించారు. సమాజంలో అందరికీ అవకాశాలు కల్పించాలని సీఎం చంద్రబాబు అన్నారు. మానవ జీవన ప్రమాణాలు మెరుగుపడాలని చెప్పారు. పీ4లో భాగంగా 'మార్గదర్శి-బంగారు కుటుంబం' కింద.. ఏపీలో 20 లక్షల కుటుంబాలను ఎంపిక చేశామని ప్రకటించారు. 2047 నాటికి ప్రపంచంలోనే భారత్ అగ్రగామిగా నిలుస్తుందని తెలిపారు. దేశంలో రెండోతరం సంస్కరణలకు శ్రీకారం చుట్టామని అన్నారు. ఏపీ ఆర్థిక వ్యవస్థ ఇబ్బందికర పరిస్థితుల్లో ఉందని చెప్పారు. నాయకుడు దూరదృష్టితో ఆలోచిస్తేనే సమాజం బాగుపడుతుందన్నారు. ఏపీలో సంపద సృష్టించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. సంపద సృష్టించి పేదలకు పంచుతామని అన్నారు. అందరి భవిష్యత్ బాగు కోసమే తమ ఆలోచన అని తెలిపారు. పిల్లలను బాగా చదివిస్తేనే ప్రపంచాన్ని ఏలుతారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అందరి భవిష్యత్ బాగు కోసమే తమ ఆలోచన అని సీఎం చంద్రబాబు తెలిపారు. దేశంలో ఉన్న ఏ వ్యక్తీ పేదరికంలో ఉండకూడదని అన్నారు. దేశంలోనే ఎక్కువ పెన్షన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. దీపం-2 కింద ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. 30 ఏళ్ల క్రితమే మహిళల కోసం డ్రాక్రా సంఘాలు తీసుకొచ్చానని గుర్తుచేశారు. ఆర్థికంగా పైకి ఎదిగిన వారు.. ఆర్థికంగా వెనుకబడిన వారికి సహాయపడాలని పిలుపునిచ్చారు. అందరికీ సమాన అవకాశాల కోసమే పీ4 విధానమని స్పష్టంచేశారు. గతంలో పీ3 విధానం వల్ల రోడ్లను బాగుచేసుకున్నామని తెలిపారు. గత జగన్ ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసి పోయిందని ఆరోపించారు. తమది మానవతా దృక్పథంతో పనిచేసే ప్రభుత్వమని ఉద్ఘాటించారు. అట్టడుగున ఉన్నవారికి చేయూత అందించాలని సీఎం చంద్రబాబు చెప్పారు.




# వెకేషన్‌లో ఎంజాయ్ చేస్తున్న ఫొటోలు షేర్ చేసిన నేషనల్ క్రష్

అందాల ముద్దుగుమ్మ రష్మిక గురించి ఎంత చెప్పినా తక్కువే. ఛలో సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ తర్వాత వరస సినిమాలతో ఫుల్ బిజీ అయిపోయింది. గీతా గోవిందం సినిమాతో మంచి క్రేజ్ సంపాదించుకొని, వరసగా స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్ కొట్టేసింది. ముఖ్యంగా పుష్ప సినిమాతో పాన్ ఇండియా లెవల్?లో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. దీంతో ఈ అమ్మడుకు విపరీతంగా ఫ్యాన్ ఫాలోయింగ్ పెరిగిపోయింది. పుష్ప, పుష్ప 2, యానిమల్, ఛావా ఇలా ఈ అమ్మడు చేసిన సినిమాలన్నీ బ్లాక్ బస్టర్ హిట్స్ అవ్వడంతో లక్కీ హీరోయిన్ మారిపోయింది. కానీ రీసెంట్?గా విడుదలైన సికిందర్ మూవీ ఫ్లాప్ కావడంతో ఈ ముద్దుగుమ్మ కెరీర్?కు కాస్త బ్రేక్ పడినట్లు తెలుస్తోంది. ఇక కాస్త ఫ్రీ టైమ్ దొరకడంతో ఈ ముద్దుగుమ్మ వెకేషన్ కు వెళ్లి ఏంజాయ్ చేస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఇందులో రష్మిక చాలా క్యూట్ గా కనిపిస్తుంది. ఇక నేడు ఈ బ్యూటీ పుట్టిన రోజు కావడంతో పలువురు సెలబ్రిటీలు ఈ ముద్దుగుమ్మకు బర్త్ డే విషెస్ తెలుపుతున్నారు.



# ఎన్టీఆర్ అంటే నాకు ఎంతో ఇష్టం : హృతిక్‌రోషన్

యంగ్ రెబల్ స్టార్ ఎన్టీఆర్ ఇటీవలే దేవర సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న సంగతి తెలిసిందే. డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వం వహించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టింది. ఇందులో తారక్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కథానాయికగా నటించింది. ఈ సినిమా తర్వాత తారక్ ప్రస్తుతం వార్ 2 చిత్రంలో నటిస్తున్నారు. డైరెక్టర్ అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో ఎన్టీఆర్ తోపాటు బీటౌన్ హీరో హృతిక్ రోషన్ సైతం ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. కొన్ని నెలలుగా ఈ మూవీ షూటింగ్ వేగంగా జరుగుతుంది. ఇందులో తారక్ రా ఏజెంట్ పాత్రలో కనిపించనున్నారని టాక్. ఈ మూవీ అప్డేట్స్ కోసం తారక్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో ఎన్టీఆర్ గురించి బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్ ఆసక్తికర కామెంట్స్ చేశారు. తాజాగా ఓ ఈవెంట్‌లో పాల్గొన్న హృతిక్ రోషన్ వార్ 2 సినిమా గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఈ మూవీ ఆగస్ట్ 14న రిలీజ్ కాబోతుందని మరోసారి స్పష్టం చేశారు. అలాగే తారక్ గురించి మాట్లాడుతూ.. "నాకు ఇష్టమైన సహనటుడు ఎన్టీఆర్. అతడు గొప్ప నటుడు. మంచి టీమ్ మేట్. మా సినిమా అద్భుతంగా వచ్చింది. ఒకపాట మినహా వార్ 2 సినిమా షూటింగ్ పూర్తయ్యింది. ఆగస్ట్ 14న ఈ సినిమా థియేటర్లలో విడుదల కానుంది. ఈ మూవీ కోసం ఎంతో ఆసక్తిగా వెయిట్ చేస్తున్న" అని అన్నారు. దీంతో అక్కడున్నవారంత ఫుల్ ఖుషీ అయ్యారు. గతంలో స్పై థ్రిల్లర్ యాక్షన్ డ్రామాగా వచ్చిన వార్ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అయ్యింది. ఇందులో హృతిక్ రోషన్, టైగర్ ష్రాఫ్ హీరోలుగా నటించారు. ఇప్పుడు ఈ సినిమాకు సీక్వెల్ తెరకెక్కిస్తున్నారు. అదే వార్ 2. ఇందులో హృతిక్, ఎన్టీఆర్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీ పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.




# వాల్తేరు వీరయ్యతో పుష్పరాజ్

## ఎడిట్ వీడియో మెగా ఫ్యామిలీకి కిక్

ఒకప్పుడు మెగా ఫ్యామిలీలో అల్లు ఫ్యామిలీ ఇమిడి ఉండేది. కాని ఇప్పుడు రెండు ఫ్యామిలీలు వేరు వేరు అని, అల్లు అర్జున్ మెగా హీరోగా కాకుండా అల్లు హీరోగానే చెప్పుకుంటున్నాడని ప్రచారాలు జరుగుతున్నాయి. గత కొద్ది రోజులుగా అల్లు వర్సెస్ మెగా రచ్చ గురించి నెట్టింట జోరుగా చర్చ నడుస్తూ ఉంది. ఏ చిన్న ఛాన్స్ దొరికిన సోషల్ మీడియాలో వీరిద్దరి మధ్య విబేధాలు వచ్చాయని దానికి సాక్షం ఫలానా అంటూ ఏవో ఫొటోలు, వీడియోలు చూపిస్తూ ఉంటారు. అయితే తాజాగా నెట్టింట చక్కర్లు కొడుతున్న వీడియో అటు కొణిదెల, ఇటు అల్లు ఫ్యాన్స్‌కి మాంచి కిక్ ఇస్తుంది. మెగాస్టార్ రీఎంట్రీ తర్వాత బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచిన చిత్రం 'వాల్తేరు వీరయ్య'. బాబీ కొల్లి దర్శకత్వం వహించిన ఈ చిత్రం 2023 సంక్రాంతికి వచ్చింది. ప్రపంచ వ్యాప్తంగా రూ.200 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేయడంతో పాటు ఫ్యాన్స్‌ని ఎంతగానో అలరించింది. మరోవైపు అల్లు అర్జున్ పుష్ప, పుష్ప2 చిత్రాలతో తన క్రేజ్‌ని మరింత పెంచుకున్నాడు. బన్నీ క్రేజ్ ఇప్పుడు గ్లోబల్ స్థాయికి చేరింది. అయితే ఓ నెటిజన్ ఇప్పుడు వాల్తేరు వీరయ్య, పుష్ప రాజ్ పాత్రలను కలిపి క్రాస్ ఓవర్ వీడియో మాదిరిగా ఎడిట్ చేసాడు. ఈ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతుంది. 'వాల్తేరు వీరయ్య', 'పుష్ప 2' సినిమాలలోని కొన్ని ఇంట్రెస్టింగ్ సీన్స్ తో ఈ వీడియో రూపొందించారు. 'పుష్ప 2' ఇంట్రడక్షన్ సన్నివేశంలో జపాన్ హార్బర్ లో అల్లు అర్జున్ ను వేలాడదీస్తారు. అక్కడికి వచ్చిన చిరంజీవి "వాల్తేరు వీరయ్యని నేనే.. మీరు వెతుకుతున్న గ్యాంగ్ లీడర్ ని నేనే.. మీ కథలోకి నేను రాలేదు. నా కథలోకే మీరందరూ వచ్చారు. నేను ఇక్కడికి అడుగెట్టిందే వీడి కోసం" అని డైలాగ్ చెబుతారు. సీఎం అవ్వడానికి 100 కోట్ల దాకా ఖర్చు అవుతుందని బన్నీతో రావు రమేష్ చెప్పే సన్నివేశంలోకి చిరు వచ్చినట్టుగా క్రియేట్ చేశారు. ఫోటో తీయమని అల్లు అర్జున్ అంటే.. ఒక్క నిమిషం ఉండమని చిరంజీవి కళ్లద్దాలు పెట్టుకోవడం బాగా సింక్ అయింది. ఇక పుష్ప-2 ఇంటర్వెల్ సీన్ లో షెకావత్ కి పుష్పరాజ్ సారీ చెప్పడానికి రెడీ అవుతుండగా.. మధ్యలోకి వచ్చిన వీరయ్య తెలుగులో నాకు నచ్చని పదం అంటూ డైలాగ్ చెబుతాడు. ఇలా సరదాగా వాల్తేరు వీరయ్య, పుష్ప రాజ్ పాత్రలతో ఎడిట్ చేసిన వీడియో ఫ్యాన్స్‌ని ఎంతగానో అలరిస్తుంది.



# పృథ్వీరాజ్ సుకుమార్‌కు షాక్

## నోటీసులు జారీచేసిన ఆదాయపు పన్ను శాఖ

ఎల్ 2 ఎంపురాన్ సినిమా పై వివాదం నడుస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే సీనియర్ హీరో మోహన్ లాల్ ఈ కాంట్రావర్సీపై క్షమాపణలు చెప్పారు. అలాగే నటుడు పృథ్వీరాజ్ సుకుమార్ తల్లి మల్లికా సుకుమారన్ సైతం ఈ విషయంపై రియాక్ట్ అయ్యారు. తాజాగా పృథ్వీరాజ్ కు ఆదాయపు పన్ను శాఖ నోటీసు జారీ చేసింది. మూడు చిత్రాలలో నటుడి పారితోషికం గురించి సమాచారం కోరుతూ ఆదాయపు పన్ను శాఖ నోటీసులు పంపించినట్లు తెలుస్తోంది. కడువ, జనగణమన, గోల్డ్ చిత్రాల పారితోషికానికి సంబంధించిన సమాచారం అందించాలని ఆ నోటీసులు పేర్కొంది. ఈ చిత్రాలకు నటుడు ఎటువంటి పారితోషికం తీసుకోలేదు. అయితే సహ నిర్మాతగా దాదాపు 40 కోట్లు సంపాదించాడని సమాచారం. ఈ పేరుతో వచ్చిన డబ్బుపై ఆదాయపు పన్ను శాఖ స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఇది సహజమైన ప్రక్రియ అని ఆదాయపు పన్ను శాఖ వివరించింది. గత నెల 29న పృథ్వీరాజ్ కు ఇమెయిల్ ద్వారా నోటీసు అందింది. ఈ నెల 29వ తేదీలోపు నోటీసుకు వివరణ ఇవ్వాలని వారికి తెలిపింది. ఇదిలా ఉండగా, ప్రముఖ పారిశ్రామికవేత్త గోకులం గోపాలన్ చెన్నై కార్యాలయం, నీలంకర నివాసంపై ఈడీ నిన్న దాడులు నిర్వహించింది.అలాగే కేరళ, తమిళనాడులోని ఐదు ప్రదేశాలలో ఈ తనిఖీలు జరిగాయి. 14 గంటలపాటు ఈ తనిఖీలు జరిగాయని.. అర్ధరాత్రి పూర్తైనట్లు తెలుస్తోంది. నిన్న కోజికోడ్‌లో ఉన్న గోపాలన్‌ను సాయంత్రం చెన్నైకి పిలిపించి, అర్ధరాత్రి వరకు ప్రశ్నించారు. విచారణ అనంతరం పత్రాలు, రూ.1.5 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన పత్రాలను వివరంగా పరిశీలించి, మళ్ళీ ప్రశ్నించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.





# కూలీ వర్సెస్ వార్-2

## ఆ రెండు బిగ్ సినిమాలకు మధ్య తీవ్ర పోటీ

## ఆగస్టులో రజనీ, ఎన్టీఆర్ సినిమాలు రిలీజ్

తలైవా రజనీకాంత్ ప్రస్తుతం లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో 'కూలీ' అనే చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. సన్‌పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధిమారన్ ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మిస్తుండగా.. తలైవ కెరీర్‌లో ఇది 171వ సినిమా ఇది. సౌత్ ఇండియన్ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ ఈ చిత్రానికి సంగీతం అందించనున్నారు. అగ్ర నటులు నాగార్జున, ఉపేంద్ర, సత్యరాజ్, చౌబిన్ సాహీర్, శృతి హాసన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తమిళ చిత్రసీమలో ఉన్న టాప్ దర్శకుల్లో ఒకరైన లోకేష్ కనగరాజ్‌తో రజనీకాంత్ జోడీ కడుతుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ విడుదల తేదీని ప్రకటించారు. ఈ సినిమాను ఇండిపెండెన్స్ కానుకగా ఆగష్టు 14న విడుదల చేయబోతున్నట్లు ప్రకటించారు మేకర్స్. అయితే ఇదే రోజున బాలీవుడ్ నుంచి మరో అగ్ర సినిమా రాబోతుంది. హృతిక్ రోషన్, ఎన్టీఆర్ హీరోలుగా నటిస్తున్న చిత్రం వార్ 2. ఈ సినిమాకు అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తుండగా.. ఆదిత్య చోప్రా నిర్మిస్తున్నాడు. అయితే ఈ మూవీ కూడా ఆగష్టు 14నే విడుదల కాబోతుంది. రెండు పాన్ ఇండియా సినిమాలు అలాగే భారీ అంచనాలు కూడా ఈ రెండు సినిమాలకు ఉండడంతో బాక్సాఫీస్ వద్ద క్లాష్ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. కూలీ గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతుండగా.. వార్ 2 దేశభక్తి నేపథ్యంలో రాబోతుంది.



# సింహానికి పాస్‌పోర్టు ఇచ్చిన రాజమౌళి

గత కొన్నిరోజులుగా షూటింగ్‌తో బిజీగా ఉన్న సూపర్ స్టార్ మహేశ్ బాబు తాజాగా ఫ్యామిలీతో కలిసి వెకేషన్‌కి వెళ్లాడు. రాజమౌళి మహేశ్ పాస్‌పోర్ట్‌ని తిరిగిఇవ్వడంతో హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో దర్శనమిచ్చాడు ప్రిన్స్. ఆర్‌ఆర్‌ఆర్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత దిగ్గజ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి, మహేశ్ బాబు కాంబోలో ఒక సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. 29 అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌ను దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కె.ఎల్. నారాయణ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. మహేశ్ రాజమౌళి కాంబోలో ఫస్ట్ మూవీ కావడంతో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇక ఈ చిత్రంలో ప్రియంకా చోప్రా కథానాయికగా నటిస్తుండగా.. మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్ పాత్రలో నటించబోతున్నట్లు సమాచారం. అయితే ఈ సినిమా మొదలుపెట్టినప్పుడు రాజమౌళి మహేశ్ పాస్‌పోర్ట్‌ని లాక్కొని ఎటు వెళ్లకుండా చేసినట్లు ఒక వీడియో విడుదల చేసిన విషయం తెలిసిందే. దీంతో ఈ వీడియో కూడా అప్పుడు పాపులర్‌గా మారింది. అయితే ఆ వీడియోకు తాజాగా కౌంటర్ ఇచ్చాడు మహేశ్ బాబు. నా పాస్‌పోర్ట్ నాకు వచ్చినట్లు ఒక వీడియోను విడుదల చేశాడు. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com

# స్పోర్ట్స్

# పంత్, బౌలర్ దిగ్వేష్ సింగ్‌కు బీసీసీఐ షాక్

ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 12 పరుగుల తేడాతో లక్నో సూపర్ జెయింట్స్ విజయం సాధించింది. శుక్రవారం రాత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి ఎకానా క్రికెట్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో చివరి వరకు ఉత్కంఠగా సాగింది. ముంబై ఇండియన్స్ పై నెగ్గిన తర్వాత లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషబ్ పంత్ తో పాటు యువ స్పిన్నర్ దిగ్వేష్ సింగ్ కు బీసీసీఐ జరిమానా విధించింది. ఈ ప్లేయర్లు ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు వేర్వేరు కారణాలతో జరిమానా విధించింది. ఐపీఎల్ 2025లో భాగంగా ఏప్రిల్ 4న జరిగిన 16వ మ్యాచ్‌లో లక్నో జట్టు స్లో ఓవర్ రేటు కారణంగా కెప్టెన్ పంత్ కు రూ. 12 లక్షల జరిమానా విధించారు. ఇది ఐపీఎల్ ప్రవర్తనా నియమావళి లోని ఆర్టికల్ 2.22 ప్రకారం ఈ సీజన్‌లో లక్నో టీమ్ చేసిన తొలి తప్పిదం. నిబంధనల ప్రకారం జట్లు తమ నిర్ణీత ఓవర్లను నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాల్సి ఉంటుంది. ముంబైతో మ్యాచ్ లో ఫీల్డ్ సెట్టింగ్ కు అధిక టైమ్ తీసుకోవడం, బౌలింగ్ మార్పులతో టైం పట్టడంతో.. నిర్ణీత టైం లోగా ఓవర్ల కోటాను లక్నో టీమ్ పూర్తి చేయలేదు. దాంతో జట్టు కెప్టెన్‌గా పంత్ దీనికి బాధ్యత వహించాల్సి ఉంటుంది. స్లో ఓవర్ రేటు కారణంగా జరిమానా విధించారు. "శుక్రవారం రాత్రి లక్నోలోని భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి ఎకానా క్రికెట్ స్టేడియంలో ముంబై ఇండియన్స్‌తో జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో లక్నో జట్టు స్లో ఓవర్ రేట్‌తో బౌలింగ్ చేసింది. ఆ కారణంగా లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషబ్ పంత్ కు జరిమానా విధించినట్లు"



ఐపీఎల్ నిర్వాహకులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సీజన్‌లో అద్భుతమైన ప్రదర్శనలతో ఆకట్టుకుంటున్న బౌలర్లలో 23 ఏళ్ల ఫాస్ట్ బౌలర్ దిగ్వేష్ సింగ్ ఒకడు. అతడి మ్యాచ్ ఫీజులో ఏకంగా 50 శాతం జరిమానా విధించారు. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.5 ప్రకారం లెవల్ 1 తప్పిదం కారణంగా మ్యాచ్ ఫీజులో సగం కోత విధించినట్లు ప్రకటన విడుదల చేశారు. వికెట్ తీసిన తర్వాత అనుచిత భాషను ఉపయోగించడం, అనుచితంగా ప్రవర్తించడం లాంటివి చేయడం ఈ సీజన్‌లో అతని రెండవ తప్పిందం. ఏప్రిల్ 1న పంజాబ్ కింగ్స్‌తో జరిగిన %యా+% మ్యాచ్‌లో ఇప్పటికే ఒక డీమెరిట్ పాయింట్ దిగ్వేష్ సింగ్ కోల్పోయాడు. యువ బౌలర్ దిగ్వేష్ మొత్తం 3 డీమెరిట్ పాయింట్లతో ఉన్నాడు. ఐపీఎల్ డిసిప్లినరీ ప్రోటోకాల్ ప్రకారం, లెవల్ 1 ఉల్లంఘనలు మ్యాచ్ రిఫరీ అధికార పరిధిలోకి వస్తాయి. వారు తీసుకున్నదే తుది నిర్ణయం ,ఆటగాళ్ళు, జట్టు అందుకు కట్టుబడి ఉండాల్సి ఉంటుంది. లక్నో టీమ్ జిగ్వేష్ ను మెగా వేలంలో రూ.30 లక్షలకు తీసుకుంది. ఇదివరకే పంజాబ్ తో మ్యాచ్ లో నోట్ బుక్ సెలబ్రేషన్ తో రూ.1.87 లక్షలు జరిమానాకు గురయ్యాడు. ముంబైతో మ్యాచ్ లోనూ మరోసారి అతిగా సెలబ్రేట్ చేసుకుని ఈసారి రూ.3.75 లక్షల జరిమానాకు గురయ్యాడు. ఓవరాల్ గా నాలుగు మ్యాచ్ లకే రూ.5.62 లక్షలు జరిమానా కట్టాడు.మ్యాచ్ తరువాత ఆటగాళ్లు తమకు నచ్చిన రీతిలో సెలబ్రేట్ చేసుకోవచ్చు. కానీ మ్యాచ్ మధ్యలో వికెట్లు తీసిన సందర్భాలలో, ఏదైనా ఇతరత్రా సందర్భంలో అవతలి జట్టు ఆటగాళ్లతో దురుసుగా ప్రవర్తిస్తూ ఐపీఎల్ నియమావళి ఉల్లంఘించినట్లు గుర్తిస్తే మాత్రం జరిమానాతో పాటు మెరిట్ పాయింట్లు కోల్పోతారు. ఇవి మరింత పెరిగితే మ్యాచ్‌ల నుంచి నిషేధం పడిన సందర్భాలు ఉన్నాయి. పలువురు ఆటగాళ్లతో పాటు కెప్టెన్లు కొన్ని మ్యాచ్‌లలో నిషేధం ఎదుర్కొన్నార. ముంబై ఇండియన్స్ తో జరిగిన మ్యాచ్‌లో ఓపెనర్లు మిచెల్ మార్ష్, ఐడెన్ మార్క్రమ్ హాఫ్ సెంచరీలతో రాణించారు. ఆపై బౌలింగ్ లోనూ సమష్టిగా రాణించడంతో పటిష్ట ముంబైని కట్టడి చేయగలిగారు.




# తిలక్‌ను వెనక్కి పిలిచినదెవరు?

లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో తిలక్ వర్మ తన పేలవమైన బ్యాటింగ్ కారణంగా 19వ ఓవర్‌లోనే రిటైర్డ్ అవుట్‌గా వెనుదిరగాల్సి వచ్చింది. ఒక్కో పరుగు చేయడానికి కూడా అతను చాలా ఇబ్బంది పడ్డాడు. బౌండరీలు బాది మ్యాచ్ గెలిపించే అతని ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. దీంతో ముంబై ఇండియన్స్ యాజమాన్యం ఈ నిర్ణయం తీసుకుంది. అతని స్థానంలో మిచెల్ సాంట్నర్ బ్యాటింగ్‌కు దిగాడు. కానీ దాని వల్ల కూడా ఫలితం లేకపోయింది. చివరికి ముంబై ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. మ్యాచ్ అనంతరం పలువురు క్రికెట్ నిపుణులు ఇది సరైన నిర్ణయం కాదని అభిప్రాయపడ్డారు. అయితే, కెప్టెన్ హార్దిక్ పాండ్యా చెప్పాడా లేక హెడ్ కోచ్ మహేల జయవర్ధనే ఆదేశించాడా, తిలక్‌ను రిటైర్డ్ అవుట్ చేసింది ఎవరు అనే ప్రశ్న ఇప్పుడు అందరి మదిలో మెదులుతోంది. లక్నో సూపర్ జెయింట్స్‌తో ఓటమి తర్వాత ముంబై ఇండియన్స్ హెడ్ కోచ్ స్వయంగా తిలక్ వర్మను రిటైర్డ్ అవుట్ చేసి వెనక్కి పిలవాలనే నిర్ణయం తనదేనని వెల్లడించాడు. ఇది ఒక వ్యూహంలో భాగంగానే చేశానని ఆయన తెలిపాడు. మ్యాచ్ పరిస్థితిని బట్టి ఫుట్‌బాల్‌లో మాదిరిగా తిలక్ వర్మను వెనక్కి పిలిచానని ఆయన చెప్పాడు. ఫుట్‌బాల్ మ్యాచ్‌లో మేనేజర్ చివరి నిమిషంలో తన సబ్‌స్టిట్యూట్ ఆటగాడిని మైదానంలోకి దించుతాడు. అదేవిధంగా క్రికెట్‌లో కూడా ఒక కొత్త ప్రయోగం చేయాలని ప్రయత్నించానని, అది చాలా ఆసక్తికరంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డాడు. వాస్తవానికి, ముంబై చివరి 2 ఓవర్లలో 29 పరుగులు చేయాల్సి ఉంది. అయితే నిలకడగా పరుగులు చేయడానికి ఇబ్బంది పడుతున్న తిలక్ వర్మ ఈ ఓవర్‌లో కూడా బౌండరీ కొట్టలేకపోవడంతో ఐదో బంతి తర్వాత అతన్ని రిటైర్డ్ అవుట్ చేయాలని నిర్ణయించారు. అతను 23 బంతుల్లో కేవలం 25 పరుగులు మాత్రమే చేసి మైదానం వీడాల్సి వచ్చింది. ఈ విధంగా అతను ఐపీఎల్ చరిత్రలో రిటైర్డ్ అవుట్ అయిన రెండవ బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. అతని కంటే ముందు 2022లో రవిచంద్రన్ అశ్విన్ రాజస్థాన్ తరపున ఆడుతూ లక్నోతో జరిగిన మ్యాచ్‌లోనే రిటైర్డ్ అవుట్ అయ్యాడు. తిలక్‌ను రిటైర్డ్ అవుట్ చేసినప్పుడు మొదట హార్దిక్ పాండ్యాపైనే ప్రశ్నలు తలెత్తాయి. సాధారణంగా క్రికెట్‌లో ఇలాంటి పెద్ద నిర్ణయాలు కెప్టెనే తీసుకుంటాడు. తిలక్‌ను బయటకు పంపిన సమయం, అతని స్థానంలో సాంట్నర్‌ను పంపడంపై నిపుణులు సందేహాలు వ్యక్తం చేశారు. అంతకుముందు గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా కూడా నెమ్మదిగా ఆడాడని వారు గుర్తు చేశారు. అతను 17 బంతుల్లో కేవలం 11 పరుగులు మాత్రమే చేయగలిగాడు. అప్పుడు అలాంటి నిర్ణయం తీసుకోలేదని వారు ప్రశ్నించారు. ఒకవేళ తిలక్‌ను బయటకు పంపాలనుకుంటే 2-3 ఓవర్ల ముందే ఈ చర్య తీసుకోవాల్సిందని వారు అభిప్రాయపడ్డారు.

# కేఎల్ రాహుల్ ఖాతాలో అరుదైన ఘనత

ఢిల్లీ తరపున ఓపెనింగ్ బ్యాటర్‌లో కేఎల్ రాహుల్ బరిలోకి దిగి ప్రత్యేక జాబితాలో చోటు సంపాదించాడు. కేఎల్ రాహుల్ ఇప్పుడు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల ప్రత్యేక క్లబ్‌లోకి ప్రవేశించాడు.ఐపీఎల్ చరిత్రలో ఓపెనింగ్ బ్యాటర్‌గా 100 మ్యాచ్‌లు ఆడిన 13వ బ్యాటర్‌గా కేఎల్ రాహుల్ నిలిచాడు. కేఎల్ రాహుల్ కంటే ముందు ఓపెనింగ్ బ్యాటర్లుగా 100 మ్యాచ్‌లు ఆడిన బ్యాటర్లు 12 మంది మాత్రమే ఉన్నారు. కానీ ఇప్పుడు కేఎల్ రాహుల్ సీఎస్కేపై ఓపెనింగ్ బ్యాటర్‌గా ఆడటం ద్వారా ప్రత్యేక జాబితాలో తన స్థానాన్ని సంపాదించుకున్నాడు. అయితే ఐపీఎల్‌లో ఓపెనింగ్ బ్యాటర్‌గా అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాడిగా శిఖర్ ధావన్ నిలిచాడు. శిఖర్ ధావన్ తన కెరీర్‌లో 202 మ్యాచ్‌లు ఆడాడు. దీని తర్వాత రెండో నంబర్‌లో డేవిడ్ వార్నర్ ఉన్నాడు. డేవిడ్ వార్నర్ 163 మ్యాచ్‌లు ఆడగా.. అజింక్య రహానే 127 మ్యాచ్‌లతో మూడో స్థానంలో ఉన్నాడు. గౌతమ్ గంభీర్ 123 మ్యాచ్‌లతో నాలుగో స్థానంలో ఉన్నాడు. క్రిస్ గేల్ 123 మ్యాచ్ లతో జాబితాలో ఐదో స్థానంలో ఉన్నాడు.ఐపీఎల్ 2025లో కేఎల్ రాహుల్ సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో తొలి మ్యాచ్ ఆడాడు. కానీ ఈ మ్యాచ్‌లో కేఎల్ రాహుల్ 4వ స్థానంలో బ్యాటింగ్ చేస్తూ కనిపించాడు. కేఎల్ రాహుల్ 5 బంతుల్లో 15 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో కేఎల్ రాహుల్ జీషన్ అన్సారీ చేతిలో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఢిల్లీకి ముందు కేఎల్ రాహుల్ లక్నో సూపర్ జెయింట్స్ తరపున ఆడేవాడు. కేఎల్ రాహుల్ 2022 నుంచి 2024 వరకు లక్నోకు కెప్టెన్‌గా కూడా వ్యవహరించాడు. అయితే ఈ సీజన్ లో కేఎల్ రాహుల్ ఢిల్లీ తరపున ఆటగాడిగా పాల్గొంటున్నాడు.



# చెన్నై హ్యాట్రిక్ ఓటమి..

**25 పరుగుల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్ విజయం**



ఐపిఎల్ 2025 లో భాగంగా చిదంబరం స్టేడియంలో జరిగిన 17వ మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టును ఢిల్లీ క్యాపిటల్స్ 25 పరుగుల తేడాతో ఓడించింది. మొదట బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 183 పరుగులు చేసింది. అనంతరం 184 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన చెన్నై సూపర్ కింగ్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 158 పరుగులకే ఆలౌట్ అయింది. ఢిల్లీ క్యాపిటల్స్ భారీ స్కోర్ చేయడంలో కే.ఎల్. రాహుల్ కీలక పాత్ర పోషించాడు. ఓపెనర్ జేక్ ఫ్రేసర్ డకౌట్ అయినప్పటికీ, రాహుల్ 51 బంతుల్లో 77 పరుగులు (6 ఫోర్లు, 3 సెక్సులు) చేసి స్కోర్ వేగం పెంచాడు. రాహుల్‌కు అభిషేక్ పొరేల్ 20 బంతుల్లో 33 పరుగులు జోడించాడు. అక్షర్ పటేల్ (21), సమీర్ రిజ్వి (15), ట్రిస్టాన్ స్టబ్స్ (24) పరుగులతో జట్టు టోటల్ స్కోర్‌ను ఇంకొంత ముందుకు తీసుకెళ్లారు. ఢిల్లీ క్యాపిటల్ బ్యాట్స్‌మెన్‌ను కట్టడి చేయడంలో చెన్నై బౌలర్లలో ఖలీల్ అహ్మెద్ (2/25) మినహా ఎవ్వరూ పెద్దగా రాణించలేదు. ముఖేష్ చౌదరి ఒక్క వికెట్ కూడా తీయకుండా 50 పరుగులు సమర్పించుకున్నాడు. రవీంద్ర జడేజా, నూర్ అహ్మెద్, మతీష పతిరానా చెరో వికెట్ తీశారు. 184 పరుగుల విజయ లక్ష్యంతో క్రీజులోకి వచ్చిన చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ఆరంభంలోనే చతికిలబడింది. 2 ఓవర్లు కూడా పూర్తి అవకుండానే ముఖేష్ కుమార్ బౌలింగ్‌లో రచిన్ రవీంద్ర 3 పరుగులకే ఔట్ అయ్యాడు. ఆ తరువాతి ఓవర్‌లో 3 బంతులకే మిచెల్ స్టార్క్ బౌలింగ్‌లో రుతురాజ్ గైక్వాడ్ కూడా 5 పరుగుల స్వల్ప వ్యక్తిగత స్కోర్ వద్దే వికెట్ కోల్పోయాడు. అలా 20 పరుగులకే చెన్నై జట్టు 2 కీలకమైన వికెట్స్ కోల్పోయింది. విప్రాజ్ నిగమ్ బౌలింగ్‌లో 5.3 ఓవర్ల వద్ద ఓపెనర్ డెవోన్ కాన్వే (14 బంతుల్లో 13 పరుగులు) కూడా ఔట్ అయ్యాడు. కాన్వే హిట్ ఇచ్చిన బంతిని అక్షర్ పటేల్ ఎక్స్‌ట్రా కవర్‌లో సింపుల్ క్యాచ్ పట్టాడు. జట్టు స్కోర్ 41 ఉండగానే చెన్నై జట్టు 3 వికెట్లు లాస్ అయింది. శివం దూబే (18), రవీంద్ర జడేజా (2) పరుగులకే ఔట్ అయినప్పటికీ విజయ్ శంకర్ 54 బంతుల్లో 69 పరుగులు చేసి నాటౌట్‌గా తుది వరకు పోరాడాడు. 74 పరుగులకే 5 వికెట్లు కోల్పోయిన తరువాత మహేంద్ర సింగ్ ధోనీ క్రీజులోకి వచ్చాడు. అప్పటికి చెన్నై గెలవడానికి 56 బంతుల్లో 110 పరుగులు చేయాల్సి ఉంది. 26 బంతుల్లో 30 పరుగులు చేసిన ధోనీ కూడా నాటౌట్‌గానే మిగిలాడు. నిర్ణీత 20 ఓవర్లలో 158 పరుగులే చేయడంతో చెన్నై జట్టు ఢిల్లీ చేతిలో 25 పరుగుల తేడాతో ఓడిపోయింది. విజయ్ శంకర్ పోరాటం వృథా అయింది. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లలో విప్రాజ్ నిగమ్ (2/27) తో రాణించాడు. మిచెల్ స్టార్క్, ముకేష్ కుమార్, కుల్దీప్ యాదవ్ చెరో వికెట్ దక్కించుకున్నారు. ఇప్పటివరకు 4 మ్యాచ్‌లు ఆడిన చెన్నై సూపర్ కింగ్స్ 3 మ్యాచ్‌లు ఓడిపోయి ఐపిఎల్ 2015 పాయింట్స్ పట్టికలో 8వ స్థానంలో ఉంది. ఆడిన 3 మ్యాచ్‌ల్లో అన్నీ గెలిచిన ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు 6 పాయింట్స్‌తో నెంబర్. 1 ర్యాంక్‌లో ఉంది. ఈ మ్యాచ్‌కు ధోనీ తల్లిదండ్రులు పాన్ సింగ్, దేవికా దేవి, భార్య సాక్షి, కూతురు జివా అటెండ్ అయ్యారు. దీంతో ధోనీ రిటైర్ అవుతున్నారా అనే ఊహాగానాలు కూడా వినిపించాయి. ఈ పరిస్థితుల్లో విజయ్ శంకర్, శివమ్ దూబే ఆచితూచి ఆడే ప్రయత్నం చేశారు. కానీ దూబే(18)ను విప్రజ్ నిగమ్ క్యాచ్ ఔట్ చేసి సీఎస్‌కేను కోలుకోలేని దెబ్బతీసాడు. రవీంద్ర జడేజా(2)ను కుల్దీప్ యాదవ్ ఔట్ చేయడంతో సీఎస్‌కే 74 పరుగులకే 5 వికెట్లు కోల్పోయింది. తక్కువ స్కోర్లకే టాప్-5 బ్యాటర్లు పెవిలియన్ చేరడం ఈ మ్యాచ్‌కు టర్నింగ్ పాయింట్‌గా నిలిచింది.ఆ తర్వాత ధోనీతో కలిసి విజయ్ శంకర్ నిదానంగా ఆడుతూ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. ఈ క్రమంలోనే విజయ్ శంకర్ 43 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఓవర్లు అయిపోతున్నా.. ఈ ఇద్దరూ భారీ షాట్లు ఆడకుండా జిడ్డు బ్యాటింగ్‌తో సీఎస్‌కే అభిమానులను విసిగించారు.

# పవర్ ప్లేలో కీలక వికెట్లు కోల్పోయాం

చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్ వైఫల్యం తమ ఓటమిని శాసించిందని చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ అన్నాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో శనివారం జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా విఫలమైన చెన్నై సూపర్ కింగ్స్ 25 పరుగుల తేడాతో చిత్తయ్యింది. ఈ మ్యాచ్ అనంతరం తమ ఓటమిపై స్పందించిన రుతురాజ్ గైక్వాడ్.. పవర్ ప్లేలోనే కీలక వికెట్లు కోల్పోవడం తమ విజయవకాశాలను దెబ్బతీసిందన్నాడు. బౌలింగ్‌లోనూ 15-20 పరుగులు అదనంగా ఇచ్చినట్లు అంగీకరించాడు. ఢిల్లీ బౌలర్లు అసాధారణ ప్రదర్శనతో తమ పతనాన్ని శాసించారని కొనియాడాడు. పరిస్థితులకు తగ్గట్లు బౌలింగ్ చేసి తమను దెబ్బ తీసారని తెలిపాడు. పవర్ ప్లేలో అతి జాగ్రత్తగా బ్యాటింగ్, బౌలింగ్ చేస్తుండటంతోనే హ్యాట్రిక్ పరాజయాలను ఎదుర్కొన్నామని అభిప్రాయపడ్డాడు. 'గత మూడు మ్యాచ్‌ల్లో మాకు ఏది కలిసి రాలేదు. మెరుగయ్యేందుకు మేం ప్రయత్నిస్తున్నా.. మాకు ఆశించిన ఫలితం దక్కడం లేదు. పవర్ ప్లేలోనే మేం కీలక వికెట్లు కోల్పోయాం. ఇదే మా పతనాన్ని శాసించింది. ఇది మేం ఆందోళన చెందాల్సిన విషయమే. బౌలింగ్‌లో కూడా మేం విఫలమవుతున్నాం. 15-20 పరుగులు అదనంగా ఇస్తున్నాం. లేదంటే పవర్ ప్లేలోనే ఎక్కువ వికెట్లు కోల్పోతున్నాం. మా బలహీనతలను అధిగమించేందుకు ప్రయత్నిస్తున్నాం. కానీ ఫలితం దక్కడం లేదు. పవర్ ప్లేలో మేం అతి




జాగ్రత్తగా బ్యాటింగ్ చేయడంతో పాటు బౌలింగ్ చేస్తుండటం మాకు నష్టం కలిగిస్తోంది.సమష్టిగా రాణించాల్సిన అవసరం ఉంది. పవర్ ప్లేలోనే కీలక వికెట్లు కోల్పోతుండటంతో గెలవాలనే ఇంటెంట్ చూపించలేకపోతున్నాం. ఈ మ్యాచ్‌లోనూ మేం విజయానికి చాలా దూరంగా నిలిచాం. ఒక్క బ్యాటర్ మాత్రమే క్రీజులో నిలిచిపోయాడు. ఢిల్లీ క్యాపిటల్స్ అద్భుతంగా బౌలింగ్ చేసింది. పిచ్ కండిషన్స్‌ను అద్భుతంగా ఉపయోగించుకుంది. శివమ్ దూబే బ్యాటింగ్ చేస్తున్నప్పుడు మూమెంటమ్ లభిస్తుందని ఆశించాం. కానీ అలా జరగలేదు.'అని రుతురాజ్ గైక్వాడ్ చెప్పుకొచ్చాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 183 పరుగులు చేసింది. కేఎల్ రాహుల్(51 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్స్‌లతో 77) హాఫ్ సెంచరీతో రాణించగా.. అభిషేక్ పోరెల్(20 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 33), ట్రిస్టన్ స్టబ్స్(11 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 22 నాటౌట్) దూకుడుగా ఆడారు. చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్లలో ఖలీల్ అహ్మద్(2/25) రెండు వికెట్లు తీయగా.. రవీంద్ర జడేజా, నూర్ అహ్మద్, మతీష పతీరణ తలో వికెట్ పడగొట్టారు.

# డగౌట్ నుండి ముంబై టీమ్‌కు రోహిత్ సూచనలు

డగౌట్ లో ఉండి, ఎప్పటికప్పుడు మ్యాచ్ ను అంచనా వేస్తూ, ముంబై టీమ్ కు రోహిత్ సూచనఈ సీజన్ లో పూరన్ భీకర ఫామ్ లో ఉన్నాడు. ఇప్పటివరకు 75, 70, 44 పరుగులతో ఆరెంజ్ క్యాప్ ను కూడా తన సొంతం చేసుకున్నాడు. ఇక ముంబైతోనూ సూపర్ టచ్ లో కన్పించిన పూరన్ ను స్లో బౌన్సర్ తో హార్దిక్ బోల్తా కొట్టించాడు. అతనికి అలా బౌలింగ్ చేయాలని రోహితే సూచించినట్లు కామెంటేటర్ సబా కరీం తెలిపాడు. పూరన్ వికెట్ పడిన తర్వాత ఉద్వేగంతో రోహిత్ ప్రవర్తించిన విధానంపై కరీం మాట్లాడాడు. ఇక ఉత్కంఠ భరితంగా జరిగిన ఈ మ్యాచ్ లో ముంబై 12 పరుగులతో ఓడిపోయింది. ఇక మ్యాచ్ లో రోహిత్ ఇన్వాల్వ్ మెంట్ పై నెటిజన్లు ప్రశంసిస్తూ పోస్టులు పెడుతున్నారు. గాయాలతో ఇబ్బంది పడుతున్న స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా, రోహిత్ త్వరలోనే జట్టులోకి వస్తారని హార్దిక్ ఆశాభావం వ్యక్తం చేశాడు. ఇక ఈ టోర్నీలో మూడు మ్యాచ్ లు ఆడిన రోహిత్ 21 పరుగులే చేశాడు. తొలి మ్యాచ్ లో చెన్నై సూపర్ కింగ్స్ పై డకౌట్, ఆ తర్వాత గుజరాత్ టైటాన్స్ పై 8 రన్స్, ఆర్సీబీపై 13 పరుగులు చేశాడు. మొత్తం 3 మ్యాచ్ ల్లో 21 పరుగులతో విఫలమయ్యాడు. గత జనవరిలో ఆస్ట్రేలియాపై ఐదో టెస్టులో గాయపడిన జస్ ప్రీత్ బుమ్రా ఇంకా కోలుకోలేదు.